PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 337 | విజయవాడ, బుధవారం 10 జులై 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 10 July 2024 | Rs

ఎన్‌టిటిపిఎస్‌లో ప్రమాదం

- బాయిలర్‌కు మరమ్మతులు చేస్తుండగా ఘటన
- ఇద్దరికి తీవ్ర గాయాలు

లోపలి పేజీలో..

టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్



ముంబయి: భారత పురుషుల జట్టు ప్రధాన కోచ్‌గా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ నియమితులయ్యాడు. బిసిసిఐ సెక్రటరీ జై షా మంగళవారం అధికారక ప్రకటన వెల్లడించాడు. ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ స్థానాన్ని గంభీర్‌ను భర్తీ చేస్తున్నట్టు షా తెలిపాడు. రెండేళ్లు గంభీర్ ఆ పదవిలో కొనసాగనున్నాడు. వీరేంద్ర సెహ్వాగ్ జోడీగా గంభీర్ టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. అంతేకాదు రెండు ఐసిసి ట్రోఫీ(2007 టి20 ప్రపంచ కప్, 2011 వన్డే ప్రపంచకప్)లు గెలిచిన జట్టులో గంభీర్ సభ్యుడు. అలాగే ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు కెప్టెన్‌గా ఉండి రెండుసార్లు జట్టును చాంపియన్‌గా నిలిపాడు. 2024 సీజన్-17 ఐపిఎల్‌లో కోల్‌కతాకు మెంటార్‌గా వ్యవహరించి ఐపిఎల్ ట్రోఫీ చేజిక్కించుకోవడంలో కీలకపాత్ర పోషించాడు.

విద్యుత్ సంస్కరణలు 3.0


- త్వరలో విధివిధానాలు
- తవ్వేకొద్దీ బయటపడుతున్న వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు
- శ్వేతపత్రం విడుదల సందర్భంగా సిఎం చంద్రబాబు
- స్మార్ట్ మీటర్లు, 'ట్రూ అప్'పై దాటవేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మూడో దశ విద్యుత్ సంస్కరణలను అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విద్యుత్ రంగ శ్వేతపత్రాన్ని సచివాలయంలో మంగళవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ దశ విద్యుత్ సంస్కరణలకు సంబంధించి విధివిధానాలను త్వరలో రూపొందిస్తామని తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న 1995-2004లో తొలిదశ, 2014-19లో రెండో దశ విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చానని చెప్పారు. ఆ సంస్కరణల ఫలాలను ప్రజలు ఇప్పుడు అనుభవిస్తున్నారని తెలిపారు. వైసిపి హయాంలో విద్యుత్ రంగం ధ్వంసమైందని అన్నారు. ఆదాయాన్ని చంపేసి, అప్పులు చేశారని విమర్శించారు. తవ్వేకొద్దీ వైసిపి చేసిన తప్పిదాలు భయంకరంగా బయటపడుతున్నాయన్నారు. రూ.32,166 కోట్ల భారాలు మోపి ప్రజల నడ్డి విరిచారని చెప్పారు.

గాడిలో పెడతాం...

అస్తవ్యస్తంగా మారిన వ్యవస్థను గాడిలో పెడతామని చెప్పారు. ఈ దిశలో ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందించాలని, తనకు ఒక్క ఫిర్యాదు రావడానికి వీల్లేదని అధికారులను ఆదేశించారు. సోలార్ ప్యానెల్ ద్వారా ఇళ్లకు, వ్యవసాయానికి విద్యుత్‌ను వినియోగించుకుని కూడా ప్రభుత్వానికి విక్రయించవచ్చని చెప్పారు. అయితే ఎపిఇఆర్‌సి వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.17,137 కోట్ల ట్రూఅప్ భారాల నుంచి వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తారా అనే ప్రశ్నలకు ఆయన సూటిగా సమాధానం చెప్పలేదు. వ్యవసాయ పంపుసెట్ల స్మార్ట్‌మీటర్ల బిగింపుపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆ రీతిలోనే స్పందించారు.



విద్యుత్ రంగంపై శ్వేతపత్రంలోని అంశాలను వివరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

కష్టాల్లో 1.53 కోట్ల కుటుంబాలు

గత ప్రభుత్వం అమలు చేసిన విధానాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 1.53 కోట్ల కుటుంబాలు కష్టాలను ఎదుర్కొన్నాయని చెప్పారు. విద్యుత్ కోసమని గత ప్రభుత్వం రూ.49,596 కోట్లు అప్పులను తెచ్చిందని, చివరకు రూ.47,741 కోట్ల నష్టాలు తేలాయరని వివరించారు. టారీఫ్ పేరుతో రూ.16,599కోట్లు, ఇంధన సర్దుబాటు పేరుతో రూ.5,886కోట్లు, ట్రూఅప్ పేరుతో రూ.3,977కోట్లు, విద్యుత్ సుంకం పేరుతో రూ.5,604 కోట్ల భారాన్ని గత ప్రభుత్వం ప్రజలపై వేసిందని వివరించారు. .ఈ భారం పేదలపైనే ఎక్కువ పడిందని చెప్పారు. గృహ విద్యుత్ వినియోగదారులపై యూనిట్ సరాసరి రూ.3.87ల నుంచి రూ.5.63లకు పెరిగిందన్నారు.

డిస్కంలకు రావాల్సిన బకాయిలు

వివరాలు	రూ.కోట్లలో
ప్రభుత్వ సబ్సిడీ బకాయిలు	12681
ప్రభుత్వ శాఖ బకాయిలు	15,157
డిస్కంలు ఎపిఈఆర్‌సికి సమర్పించిన ట్రూఅప్	17,137
ఎఫ్ఆర్‌పి బాండ్లు	1,109
పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ రుణ సేవ	2,000
విద్యుత్ డ్యూటీ అడ్వాన్స్	3,100
ఫెర్రో అల్లాస్ సబ్సిడీ, ఎనర్జీ అసిస్టెంట్స్	907

భారీగా బకాయిలు

బకాయిల రూపంలో మొత్తం 52 వేల కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థలకు రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు కూడా విద్యుత్ సంస్థలకు రాలేదని చెప్పారు. రూ.17,137కోట్లు ట్రూఅప్ ప్రజల నుంచి రికవరీ చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ సబ్సిడీ బకాయిలు రూ.12,681కోట్లు, ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సినవి రూ.15,157 కోట్లు ఉన్నట్లు తెలిపారు. ఎఫ్ఆర్‌పి బాండ్ల రూపంలో రూ.1,109కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణ సేవ రూ.2వేల కోట్లు విద్యుత్ సంస్థలకు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. విద్యుత్ డ్యూటీ అడ్వాన్స్, ఫెర్రో అల్లాయిస్ సబ్సిడీ, ఇంధన సహాయకులకు పారితోషికాలు రూపంలో రూ.907కోట్లు ప్రభుత్వనుంచి విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సి ఉందని చెప్పారు. తెలంగాణ నుంచి రూ.7,300కోట్లు బకాయిలు ఉన్నాయని, దీనిపై రెండు ప్రభుత్వాలు కమిటీలు వేశాయని తెలిపారు

స్వల్ప కాలిక కొనుగోళ్ళతో తీవ్ర నష్టం

గత ప్రభుత్వం అనుసరించిన స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్ల విధానం కారణంగా డిస్కమ్‌లకు తీవ్ర నష్టం వచ్చినట్లు చంద్రబాబు చెప్పారు. తమ ప్రభుత్వ హయంలో 2019-20 ఆర్థిక సంవత్సరంలో కిలోవాట్ పర్ అవర్ (కెడబ్ల్యుహెచ్) విద్యుత్‌కు 4.02 రూపాయలు చెల్లించగా, గత ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో అదే విద్యుత్‌కు 7.61రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. ఇది 89శాతం ఎక్కువని, ఫలితంగా విద్యుత్ సంస్థలపై మోయలేని భారం పడిందని వివరించారు. 201920 ఆర్థిక సంవత్సరంలో తాము 3,373 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనగా, 2023-24లో 11,655 మిలియన్ యూనిట్లను కొన్నారని తెలిపారు. విటిపిఎస్ ప్రాజెక్టును 55 నెలలు ఆలస్యం చేయడం వల్ల రూ.2,029కోట్లు, కృష్ణపట్నం ప్రాజెక్టు ఆలస్యంతో రూ.2,035కోట్లు అదనంగా ఖర్చు అవుతోందని వివరించారు. పోలవరం హైడ్రాలిక్ కాంట్రాక్టర్‌ను మార్చడం వల్ల రూ.4,737కోట్ల భారం పెరిగిందని వివరించారు. రాజధానిలో ట్రాన్స్‌కో పనుల కాంట్రాక్టు రద్దు చేయడంతో అదనంగా రూ.281కోట్లు ఖర్చు పెరిగిందని తెలిపారు. సోలార్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకీ) నుంచి ఏడాదికి తీసుకునే 7వేల మెగా వాట్ల విద్యుత్ వల్ల రూ.3,850కోట్లు నష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జెన్‌కో ఎండి కెవిఎన్ చక్రధర్ బాబు పాల్గొన్నారు.

మాకొద్దీ క్రిమినల్ చట్టాలు

గొంతెత్తిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జులై ఒకటి నుంచి భారతీయ న్యాయ సంహిత పేరుతో అమలులోకి వచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాలు అత్యంత ప్రమాదకరంగా పరిణమించను న్నాయని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాల వేదిక (సిటియు), స్వతంత్ర ఫెడరేషన్లు డిమాండ్ చేశాయి. పాత చట్టాలు తిరిగి అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతూ పది కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశాయి. సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్ఎంఎస్, ఎఐయుటియుసి, ఎఐసిసిటియు, యుటియుసి, ఎల్‌పిఎఫ్, టియుసిసి, ఎస్ఇడబ్ల్యుఎ నేతలు సంయుక్తంగా ప్రకటనపై సంతకం చేశారు. ఏవైనా మార్పులు ప్రతిపాదిస్తే, వాటిని ఆమోదించడానికి, అమలు చేయడానికి ముందే పబ్లిక్ డొమైన్‌లో చర్చించాలని ఆయా సంఘాలు కోరాయి. సరైన సంప్రదింపులు లేకుండా, పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన సూచనలను పట్టించుకోకుండా, బిల్లు ముసాయిదాను బహిరంగంగా అందుబాటులో ఉంచకుండా ఈ చట్టాలను ప్రజలపై బలవంతంగా రుద్దారని విమర్శించాయి. బ్రిటిష్ కాలం నాటి చట్టాల స్థానంలో వీటిని తీసుకొచ్చామని చెప్పి సమర్థించుకోవడం దారుణమని, ఎందుకంటే ఇందులో గత చట్టాల్లోని అన్ని నిబంధనలు ఉన్నాయని తెలిపాయి. వాటిలో కొన్నిటిని మరింత కఠినతరం చేశారని విమర్శించాయి. ఉదాహరణకు దేశద్రోహ చట్టం కింద శిక్షించేందుకు ఉద్దేశించిన ఐపిసిలోని సెక్షన్ 124 (ఒక సాధారణ బ్రిటిష్ రాజ్ చట్టం)ను సుప్రీం కోర్టు కొట్టేసినా, ఈ కొత్త చట్టంలో అలాగే ఉంచారు. మూడేళ్ల జైలు శిక్ష విధించే నిబంధనను ఏడేళ్లకు పెంచారని, అలాగే ప్రజలు, నాయకులు సమావేశాలు నిర్వహించుకుంటే ఎవరినైనా ఉగ్రవాదులుగా ప్రకటించవచ్చని, అన్ని కార్మిక సంఘాల కార్యకలాపాలను ఈ నిబంధన కిందకు తీసుకొస్తారని పేర్కొన్నాయి. వివిధ విభాగాలకు చెందిన అనేక నిబంధనలను మార్చారని, ఇది తీవ్ర గందరగోళానికి దారి తీస్తుందని తెలిపాయి. ఇది న్యాయ స్థానాల్లో కేసుల పెండింగ్‌కు దారితీస్తుందని, ఇప్పటికే దిగువ కోర్టుల్లో 6.4 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విచారించడమే కష్టంగా ఉన్న నేపథ్యంలో ఈ చట్టాల వల్ల పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని వివరించాయి. ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసే అన్ని అధికారాలు ఎస్‌హెచ్ఒలకు ఉన్నాయని, అంటే కేసు నమోదు చేయడం కూడా వారి విచక్షణాధికారంగా మారుతుందని విమర్శించాయి. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం ప్రతి పౌరునికి ఉండే హక్కు అని, కానీ ఇప్పుడు అది ఎస్‌హెచ్ఒ విచక్షణకు వదిలేస్తున్నారని పేర్కొన్నాయి. పోలీసు కస్టడీ వ్యవధిని 15 రోజుల నుంచి 90 రోజులకు పెంచారని, మిగతా 2లో

అల్ట్రాటెక్ ఘటనపై న్యాయ విచారణ

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్
- యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి
- ఫ్యాక్టరీలోకి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

3

16న మంత్రివర్గ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 16న ఉదయం 11 గంటలకు జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో జరగనున్న సమావేశంలో పలు కీలక అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రివర్గ సమావేశం నేపథ్యంలో అన్ని శాఖల హెచ్‌ఒడిలు ఆయా శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలను ఈ నెల 11న సాయంత్రం 4 గంటల్లోగా అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇద్దరు ఐఎఎస్‌లు బదిలీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇద్దరు ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు జిఓ ఆర్‌టి నెంబరు 1206ను మంగళవారం విడుదల చేసింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనరు సిఎం సైకాంత్‌వర్మ (2015)ను ఎపి టౌన్‌షిప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డిగా నియమించింది. ఇప్పటి వరకు అక్కడ పనిచేస్తున్న సిహెచ్ శ్రీధర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. కమిషనరు బాధ్యతలను విశాఖ జిల్లా కలెక్టర్‌కు అప్పగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష స్పెషల్ ఆఫీసరుగా పనిచేస్తున్న 2017 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి బి సుబ్బారావును బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టరుగా నియమించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

టిడిపికి తోక పార్టీలా కాంగ్రెస్

- వైసిపి అధికార ప్రతినిధి కె రవిచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో షర్మిల నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ.. టిడిపికి తోక పార్టీలా మారిపోయిందని వైసిపి అధికార ప్రతినిధి కనుమూరి రవిచంద్రారెడ్డి విమర్శించారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్ రాష్ట్రంలో ఏనాడో భూస్థాపితమైందని, తిరిగి కోలుకోవడం అనేది కలగా మిగిలిపోనుందని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డిల మధ్య లోపాయికారి ఒప్పందాలు అందరికీ తెలుసని విమర్శించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి కడపలో కాంగ్రెస్‌ను గెలిపిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా వుందని అన్నారు. జగన్‌పై కోపంతోనే షర్మిల కాంగ్రెస్ పార్టీని నడుపుతున్నారన్నారు.

శిరోముండనం కేసులో జైలు శిక్ష నిలుపుదల ఉత్తర్వులు పొడిగింపు

ప్రజాశక్తి-అమరావతి

దళిత యువకులకు శిరోముండనం చేశారనే కేసులో వైసిపి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఇతర దోషులకు కింది కోర్టు రికార్డులను నివేదించాలని హైకోర్టు మంగళవారం ఆదేశించింది. బాధితులకు గుండు గీయించడంతోపాటు మీసాలు, కనుబొమ్మలు తీయించిన కేసులో త్రిమూర్తులు సహా 9 మందికి ఏడాదిన్నర కాలం జైలు శిక్ష విధిస్తూ విశాఖపట్నం ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టు గతంలో తీర్పు చెప్పింది. ఈ తీర్పుపై అప్పీల్‌కు వీలుగా దానిని సస్పెండ్ చేసింది. ఆ ఉత్తర్వులను ఈ నెల 29 వరకు పొడిగిస్తూ జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. జైలుశిక్షతో పాటు రూ.42 వేలు జరిమానా కూడా ట్రయల్ కోర్టు విధించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ దోషులు దాఖలు చేసిన అప్పీళ్లను విచారించిన న్యాయమూర్తి, ట్రయల్ కోర్టు రికార్డులను నివేదించాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు. విచారణను జులై 29కి వాయిదా వేశారు. కింది కోర్టు విధించిన జైలుశిక్ష అమలును అప్పటి వరకు నిలుపుదల ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు.

18,19 తేదీల్లో సామూహిక రాయబారాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2023 ఖరీఫ్ సీజన్‌లో కరువుతో పంటలు దెబ్బతిన్న రైతులతో పాటు డిసెంబరులో మిచౌంగ్ తుపానుతో పంటలు దెబ్బతిన్న రైతుల ఖాతాల్లో పంటల బీమా పరిహారం వేయాలని ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి కౌలు రైతు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఇందుకు సంబంధించి ఈ నెల 18, 19 తేదీల్లో రైతులు, కౌలు రైతులతో గ్రామ సచివాలయాల్లో సామూహిక రాయబారాలు, వినతిపత్రాలు అందించాలని వారు కోరారు. ఈ మేరకు ఆయా సంఘాల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రభాకర్‌రెడ్డి, వి వెంకటేశ్వర్లు, ఎం హరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు.

పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

- ఎపి రైతు, కౌలు, వ్యవసాయ కార్మిక సంఘాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ తక్షణమే అమలు చేయాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎపి రైతు, కౌలు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత 8 మండలాల్లో ఆయా సంఘాలు బృందాలుగా పర్యటించాయి. ప్రజల నుంచి వచ్చిన వినతులను ప్రభుత్వం, ప్రజలకు వివరించేందుకు 15 అంశాలతో నేతలు మీడియాకు వివరించారు. ఈ మేరకు విజయవాడలోని ఎంబివికెలో మంగళవారం ఎపి రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోయిన గిరిజనుల పునరావాసానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పునరావాసం తరువాతనే ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాలని అన్నారు. కాంటూరు లెక్కలన్నీ కాకి లెక్కలేనని, తక్షణమే వాటిని రద్దు చేసి నిర్వాసితులందరికీ ఒకేసారి పరిహారం అందించాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు, ఇళ్లు కోల్పోతున్న వారికి ఇళ్లు ఖాళీ చేయించే నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఒక యూనిట్‌గా గుర్తించి రూ.10 లక్షలు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరారు. 2013 చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు 4 రెట్లు అదనంగా పరిహారం ఇవ్వాలని, ఇళ్లు, పశువులు, చెట్లకు సంబంధించి పరిహారం ఇవ్వాలని, రవాణాకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. గిరిజనులకు



15 అంశాలతో డిమాండ్స్ ప్రతాన్ని విడుదల చేస్తున్న నాయకులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు, వి కృష్ణయ్య, కె ప్రభాకర్ రెడ్డి

భూమికి భూమి అనే విధానాన్ని అమలు చేయాలని, వ్యవసాయానికి అనువైన భూములు ఇవ్వాలని, సురక్షిత ప్రాంతాల్లోనే పునరావాస కాలనీలు నిర్మించాలని, గిరిజనులకు భూమికి భూమి అనే విధానాన్ని అమలు చేయాలని, వ్యవసాయానికి అనువైన భూములు ఇవ్వాలన్నారు. పునరావాస కాలనీల్లో ఇళ్లను నాణ్యంగా నిర్మించాలని, రోడ్లు, తాగునీరు, మురుగు కాలువలు, విద్యుత్తు సరఫరా, పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు. పోలవరం నిర్వాసితుల్లో చదువుకున్న యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్నారు.

ముంపు గ్రామాల పేరుతో నిలిపేసిన డ్వాక్రా రుణాలను పునరుద్ధరించాలని, పొదుపు, డ్వాక్రా మహిళలకు బ్యాంకుల్లో లింకేజీ లోన్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భూములకు నష్టపరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించేంత వరకు రైతులకు ప్రభుత్వమే పంటల బీమా ప్రీమియం చెల్లించాలని, బ్యాంకుల ద్వారా పంట రుణాలు, వరదలతో పంటలు దెబ్బతిన్నప్పుడు పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. గోదావరి వరదలను అంచనా వేసి ముందస్తు చర్యలు చేపట్టాలని, వరదల సమయంలో ప్రజలకు అవసరమైన బియ్యం, పప్పులు, నూనెలు వంటి ఆహార సరుకులు 3 నెలలకు సరిపడా ఎత్తయిన ప్రాంతాల్లో నిల్వ ఉంచాలని, అన్ని కుటుంబాలకు సరిపడా టెంట్లు, బరకాలు సమకూర్చాలని నాయకులు కోరారు. వరదల కారణంగా పనుల్లేని రోజుల్లో ప్రతి కుటుంబానికీ 200 రోజులు ఉపాధి పనిదినాలు ఉండేలా, రోజుకు రూ.300 వచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో జిఓ నెంబరు 3ను అమలు చేయాలని, ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మళ్లీ విద్యుత్ భారాలు తప్పవా?

- రికవరి జాబితాలో 'ట్రూ అప్'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ప్రజలపై విద్యుత్ భారాలు తప్పేలా లేవు. తాము అధికారంలోకి వస్తే ప్రజలపై విద్యుత్ భారాలు మోపబోమని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఉపసంహరించుకుంటామని తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ప్రజలకు హామీనిచ్చింది. అయితే మంగళవారం సచివాలయంలో జరిగిన విద్యుత్ శ్వేతపత్రం కార్యక్రమంలో భారాలు మోపే దిశగానే ముఖ్యమంత్రి చంద్రబాబు తీరు ఉన్నట్లు పలువురు విద్యుత్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఇఆర్‌సి)కి 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన రూ.17,137 కోట్లు ట్రూఅప్‌ను ప్రతిపాదించాయి. ప్రస్తుతం ఇది పెండింగ్‌లో ఉంది. శ్వేతపత్రంలో ఈ మొత్తాన్ని కూడా రీకవరి కావాల్సిఉందని ప్రభుత్వం పేర్కొంది. దీంతో ఈ భారం ప్రజలపై పడనుందనే ఆందోళన నెలకొంది. ఇప్పటికే ట్రూ అప్, ఇంధన సర్దుబాటు చార్జీలు ప్రజలకు భారంగా మారిన సంగతి తెలిసిందే. పెండింగ్‌లో ఉన్న రూ.17,137 కోట్లు కూడా మోపితే ఈ భారం మరింత తీవ్రం కానుంది. టారీఫ్ పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తానని తాను చెప్పలేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం కూడా గమనార్హం. ట్రూఅప్ భారాన్ని మాఫీ చేసేందుకు ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని కూడా ఆయన చెప్పారు. వాస్తవాలు ప్రజల ముందు ఉంచుతున్నానని, వాటిని ఏ విధంగా సవరించాలో ఒక ప్రణాళిక రూపొందించి మరలా చెబుతామని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్‌మీటర్లను బిగింపు కూడా చంద్రబాబు ప్రతిపక్షంలో వ్యతిరేకించారు. ఆ పార్టీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హైకోర్టులో కేసు కూడా వేశారు. ఇప్పుడు మాత్రం స్మార్ట్‌మీటర్లు ధర ఎంత ఉంది? ఒప్పందంలో ఏమి ఉందో టెండర్ల వివరాలు చూడాలని అంటున్నారు. ఏర్పాటు చేసిన మీటర్లను వేస్ట్ చేయకుండా ప్రభుత్వ ఖర్చుతో సోలార్ ప్యానెల్స్ బిగిస్తామని చెప్పారు. అంతే తప్ప స్మార్ట్ మీటర్లు బిగించబోమని మాత్రం చెప్పలేదు. సెకీ ఒప్పందంపై కూడా ఆవేశంతో నోటికొచ్చినట్లు మాట్లాడలేనని, ప్రణాళికబద్ధంగా వెళ్తానని అంటున్నారు. సెకి ఒప్పందాన్ని నాటి పిఎసి ఛైర్మన్, ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ముఖ్యమంత్రి ఇప్పుడిలా మాట్లాడటం గమనార్హం.

ఆర్థికశాఖ శ్వేతపత్రంపై అయోమయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆర్థిక శాఖ లోని పరిస్థితులపై నివేదికలు సిద్ధం చేయడంలో ఆ శాఖ అధికారుల్లో అయోమయం నెలకొంది. ఎక్కువ మంది కొత్త అధికారులు కావడం దీనికి కారణం. ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎస్ రావత్ స్థానంలో ముఖ్య కార్యదర్శిగా పియూష్‌కుమార్ నియమితులయ్యారు. అలాగే మరో రెండు స్థానాల్లో జానకి, వినయ్‌చంద్‌లు కొత్తగా కార్యదర్శులుగా కొద్ది రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించారు. ఇక గత ఏడేళ్లుగా ఆ శాఖలో కార్యదర్శిగా ఉన్న కెవివి సత్యనారాయణ నుంచి కీలక బాధ్యతలను ఇతర కార్యదర్శులకు అప్పగించారు. ప్రధానంగా బడ్జెట్, వ్యయ విభాగాలను పరిశీలించే ఆయన ప్రస్తుతం విధులేమీ లేకుండా కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో ఆర్థిక బాధ్యతలు అంతా కొత్తవారిపైనే పడింది. ఈ నేపథ్యంలో శ్వేతపత్రం తయారీపై ఎటూ పాలుపోని పరిస్థితిలో ఆ ముగ్గురు అధికారులు ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా ఈ ఐదేళ్లలో తీసుకున్న రుణాలు ఎంత, ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ పరిస్థితి, తీసుకున్న రుణాలను ఎక్కడ ఖర్చు చేశారు అన్నది బహిరంగంగా చెప్పలేని పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే రావత్ సెలవులో ఉండడం, సత్యనారాయణ కీలక బాధ్యతల నుంచి దూరంగా ఉండడంతో వాస్తవాలు వెల్లడించాల్సిన బాధ్యత మిగిలిన ముగ్గురు అధికారులపైనే ఉన్నట్లు చెబుతున్నారు. వాస్తవాలు, జరిగిన అవకతవకలపై సమగ్ర వివరాలు ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి పేషీ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ల నుంచి వత్తిడి పెరుగుతుండడంతో ముగ్గురు అధికారులు పాత ఫైళ్ల బూజు దులుపుతున్నారని ఆ శాఖ ఉద్యోగులు చెబుతున్నారు.

బెట్టింగ్‌లో కాలేజీ ఫీజు డబ్బులు

- బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాలేజీలో కట్టాల్సిన ఫీజు డబ్బులను బెట్టింగ్‌లో పోగొట్టుకున్న బీటెక్ విద్యార్థి మనస్తాపంతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణంలోని రవీంద్రనగర్‌కు చెందిన కొండూరు శ్రీనివాస్ కుమారుడు నితిన్ (21) పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లో ఓ ప్రయివేటు హాస్టల్‌లో ఉంటూ శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నారు. ఇటీవల కళాశాల ఫీజు చెల్లించాలని తల్లిదండ్రులు లక్షా 30 వేల రూపాయలను నితిన్‌కు పంపించారు. అయితే, నితిన్ ఫీజు చెల్లించకుండా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడి డబ్బులు పోగొట్టుకున్నారు. అనంతరం అటు కళాశాలకు వెళ్లకుండా, పోగొట్టుకున్న డబ్బుల గురించి తల్లిదండ్రులు చెప్పకుండా తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలో మంగళవారం నితిన్ ఘట్కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని యంనంపేట్ సమీపంలో ఖాజీపేట్ నుంచి సనతనగర్ వైపు వస్తున్న గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆయన వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ఐపిఎస్ అధికారి సుబ్బరాయుడు

- మూడేళ్లు డిప్యూటేషన్ ఇచ్చిన కేంద్రం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



తెలంగాణ కేడర్‌కు చెందిన 2013 బ్యాచ్ ఐపిఎస్ అధికారి ఎల్ సుబ్బరాయుడును డిప్యూటేషన్‌పై ఆంధ్రప్రదేశ్‌కు పంపిస్తూ కేంద్ర హోం శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యక్తిగత కారణాల రీత్యా మూడేళ్లపాటు సుబ్బరాయుడు ఆంధ్రప్రదేశ్‌లో పని చేసేందుకు కేంద్రం అవకాశం కల్పించింది. సుబ్బరాయుడిని వెంటనే రిలీవ్ చేయాలని కేంద్ర హోంశాఖ అండర్ సెక్రటరీ సంజీవ్ కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. అయితే, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి చాలా దగ్గర సంబంధాలున్న నేపథ్యంలోనే సుబ్బరాయుడిని చంద్రబాబు ఎపికి తీసుకొచ్చారని ఉన్నత వర్గాల్లో చర్చ జరుగుతోంది. సుబ్బరాయుడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

టిడిపి ఆఫీసుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వండి

- హైకోర్టులో దేవినేని అవినాష్, రఘురామ్

ప్రజాశక్తి-అమరావతి

టిడిపి ఆఫీసుపై 2021లో దాడి జరిగిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ వైసిపి ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, నాయకులు దేవినేని అవినాష్ వేర్వేరుగా హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు. అవినాష్ పిటిషన్ తరపున సీనియర్ అడ్వకేట్ ఎల్ రవిచందర్ మంగళవారం వాదించారు. జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ ఎదుట వాదనలు జరిగాయి. ఇదే తరహా వ్యాజ్యాలు బుధవారం విచారణకు రానున్నాయని, అన్నింటినీ కలిపి విచారణ చేయాలని ప్రభుత్వం తరపున న్యాయవాది కృష్ణారెడ్డి కోరారు. ఆనాటి అధికార వైసిపి ప్రోత్సాహంతోనే దాడి జరిగిందని, దాడి ఘటన మొత్తం 6 సిసి కెమెరాల్లో రికార్డు అయ్యిందని అన్నారు. దీనిపై రవిచందర్ స్పందిస్తూ, పిటిషనరు ప్రోత్సాహంతోనే దాడి జరిగినట్లుగా ఆధారాలు లేవన్నారు. ఫిర్యాదుదారుడికి చిన్నపాటి గాయమే అయ్యిందన్నారు. ఇతరులకు పోలీసులు సిఆర్‌పిసి సెక్షన్ 41(ఏ) నోటీసులు ఇచ్చారని, పిటిషనర్‌కు ఇవ్వలేదని అన్నారు. రఘురామ్ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ కేసున కూడా బుధవారం విచారిస్తామని చెప్పింది.

సిఎం ఇంటిపై దాడి కేసులో జోగి రమేష్ పిటిషన్

సిఎం నారా చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేశారంటూ తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మాజీ మంత్రి జోగి రమేష్ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా హైకోర్టు విచారణ జరిపింది. ఈ కేసులోనూ పోలీసులు వివరాలు నివేదించాలని జస్టిస్ కృపాసాగర్ ఆదేశించారు. విచారణ బుధవారానికి వాయిదా వేశారు.

ప్రైయివేటు 'వర్సిటీ'ల్లో కన్వీనర్ సీట్ల భర్తీ

- ఎపిహెచ్‌ఇఆర్‌ఎంసికి ఎస్‌ఎఫ్‌ఐ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రైవేట్, బ్రౌన్ ఫీల్డ్ విశ్వవిద్యాలయాల్లో ఫీజులు ఖరారు చేసి, కన్వీనర్ కోటా సీట్లు భర్తీ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు ఎపి ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ కార్యదర్శి సూర్యచంద్రరావుకు ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఈ నెల 7న ఇంజినీరింగ్ కోర్సులకు ఫీజులు ఖరారు చేసిందని తెలిపారు. ప్రైవేట్, బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీలకు ఫీజులను నిర్ధారించలేదని పేర్కొన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీల చట్టం ప్రకారం రాష్ట్రంలోని 35 శాతం సీట్లను కౌన్సెలింగ్ విధానంలో భర్తీ చేయాలన్నారు. బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీల్లోని కూడా 70 శాతం కన్వీనర్ కోటా సీట్లు భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విద్య ప్రవేశాలకు ఇప్పటికే వెబ్ ఆప్షన్లు జరుగుతున్నాయని, దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వివరించారు. ఫీజులను ఖరారు చేసి, కన్వీనర్ కోటా సీట్లు కౌన్సెలింగ్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని కోరారు.



పోలవరం వద్ద గోదావరి ఉధృతి

పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

ప్రజాశక్తి - పోలవరం

కొన్ని రోజులుగా ఎగువ ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి నీటిమట్టం పెరుగుతూ వస్తుంది. పోలవరం ప్రాజెక్టులోకి వస్తున్న గోదావరి జలాలను ఎప్పటికప్పుడు 48 గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 26.580 మీటర్లు, స్పిల్‌వే దిగువన 16.610 మీటర్లు, కాపర్ డ్యాంకి ఎగువన 26.650 మీటర్లు, కాపర్ డ్యాంకి దిగువన 15.490 మీటర్లు నీటిమట్టం నమోదైనట్లు ఇఇలు పి.వెంకటరమణ, మల్లిఖార్జునరావు తెలిపారు.

6.018 వేల క్యూసెక్కుల జలాలు విడుదల

పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి 6.018 క్యూసెక్కుల గోదావరి వరద జలాలను పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు విడుదల చేసినట్లు పట్టిసీమ ఎత్తిపోతల పథకం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పెద్దిరాజు మంగళవారం తెలిపారు. పట్టిసీమలో గోదావరి నీటిమట్టం 14.802 మీటర్లకు చేరుకుందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 17 పంపులు 17 మోటార్లతో నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెలలో ఇప్పటి వరకూ 2.4060 టిఎంసిల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.

'అల్ట్రాటెక్' ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణం

- సమగ్ర దర్యాప్తునకు సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఈ నెల 7న జరిగిన పారిశ్రామిక ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యంగా కారణంగా కనిపిస్తోందని సిఐటియు పేర్కొంది. ఈ దుర్ఘటనపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం విజయవాడలోని ఎంబివికెలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. అల్ట్రాటెక్ సిమెంటు ఫ్యాక్టరీలో జరిగిన ఈ దుర్ఘటనలో ఆవుల వెంకటేష్ అనే కార్మికుడు మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఫ్యాక్టరీలోని కిలన్ విభాగంలో పైప్ లీక్ అవుతుందని కార్మికులు చాలా కాలంగా చెబుతున్నా యజమాన్యం పట్టించుకోలేదని, ఆ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా అమానవీయ రీతిలో యాజమాన్యం వ్యవహరించిందని విమర్శించారు. ఫ్యాక్టరీలోకి గ్రామస్తులను రానివ్వకుండా గేట్లకు తాళాలు వేసి యజమాన్యం బాధ్యతారాహిత్యంగా పరారైందన్నారు. ఇప్పటి వరకు యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలను, తనిఖీలను సకాలంలో చేసే విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడనాడటం వల్లే ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.

కంపెనీ యాజమాన్యం తొత్తుగా కార్మికులపై లాఠీచార్జ్ చేయించిన నందిగామ డిఎస్‌పిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీలు ఎక్కువగా వున్న జగ్గయ్యపేటలో బర్న్స్ వార్డు వుండేలా 100 పడకల ఆస్పత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ ఫండ్‌ను ఫ్యాక్టరీ పరిసర గ్రామాల్లోనే ఖర్చు చేయాలన్నారు. స్థానికులకే ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన ఆవుల వెంకటేష్ కుటుంబానికి రూ.కోటి, గాయపడ్డవారికి రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

స్టీల్‌ప్లాంట్‌ను రక్షించే చర్యలు చేపట్టాలి

- పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించే చర్యలు చేపట్టాలని ఈ నెల 10, 11న విశాఖ స్టీల్‌ప్లాంట్ పర్యటనకు వస్తున్న కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1244వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్ సింటర్ ప్లాంట్ కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. మోడీ అనుయాయులకు స్టీల్‌ప్లాంట్‌ను కట్టబెట్టేందుకు కుట్రలు సాగిస్తోందని తెలిపారు. నష్టాల బారిన నెట్టేందుకు ఉత్పత్తికి కావలసిన రా మెటీరియల్స్ కొనుగోలు చేయకుండా, ఉత్పత్తిని కనిష్ట సాయికి తగ్గించేస్తోందన్నారు. బ్యాంకు రుణాలు ఇవ్వకుండా, వర్కింగ్ క్యాపిటల్ లేకుండా చేసి ఉత్పత్తి విభాగాలను మూసివేసి నష్టాల్లోకి నెడుతోందన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పలుసార్లు ప్రధానిని, కేంద్ర మంత్రులను కలిసినా ఏనాడూ విశాఖ ఉక్కు పరిరక్షణ విషయమై మాట్లాడలేదన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్లాంట్‌ను పరిరక్షించాలన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు మూర్తి, నమ్మి సింహాద్రి, వెంకటేశ్వరరావు, గుమ్మడి నరేంద్ర, శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

నేడు విశాఖకు కేంద్ర ఉక్కు మంత్రి


- 11న అధికారులతో సమీక్ష సమావేశం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి.కుమారస్వామి బుధవారం విశాఖకు రానున్నారు. ఈ నెల 11న స్టీల్‌ప్లాంట్‌లో పర్యటించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. కేంద్ర ఉక్కు శాఖా మంత్రి ఏదైనా తీపి కబురు ఈ ప్రాంత ప్రజలకు, కార్మికులకు తెలియజేస్తారా ? కేంద్రం తీసుకున్న ప్రయివేటీకరణ నిర్ణయంపై పునరాలోచన ఏమైనా ఉంటుందా ? స్టీల్ కార్మికులు కోరుతున్న విధంగా సెయిల్‌లో విలీనం చేసేందుకు ఏదైనా ప్రకటన చేస్తారా ? అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు స్టీల్ మంత్రి ఢిల్లీ నుంచి బయల్దేరి విశాఖ ఎయిర్ పోర్టుకు 6.30 గంటలకు చేరుకుంటారు. సాయంత్రం 7.15 గంటలకు ఆర్‌ఐఎన్‌ఎల్ గెస్ట్ హౌస్‌కు చేరుకుని అక్కడ రాత్రి బస చేయనున్నారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ స్టీల్‌ప్లాంట్‌లో పర్యటించి అధికారులతో సమావేశమవుతారు. 12.45 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకుని హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు.

తూర్పు కనుమల్లో కొత్త కప్ప జాతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)



తూర్పు కనుమ ప్రాంతాల్లో జంతు శాస్త్రవేత్తలు జరుపుతున్న పరిశోధనలలో గోధుమ వర్ణ చెవి పొదకప్ప కొత్త జాతిని కనుగొన్నారు. దశాబ్దాల క్రితం శ్రీలంకలో మనుగడ సాగించే " స్యూడో ఫిలీటస్ " అనే జాతికి చెందిన కప్ప ఇప్పుడు భారతదేశంలోని తూర్పు కనుమల్లో కనిపించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. పూర్వం భారతదేశం, శ్రీలంక దేశాలు కలిసి ఉన్నాయి అనడానికి ఇది ఒక నిదర్శనం అని జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ధ్రితి బెనర్జీ తెలిపారు.

ఆగస్టు 16 నుంచి 19 వరకు రాష్ట్ర బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఆగస్టు 16 నుంచి 19 వరకు విజయనగరం జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఎ.నాయుడు, కార్యదర్శి నున్నా సురేష్ తెలిపారు. మంగళవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టులో జరిగే రాష్ట్ర పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని ఉత్తరప్రదేశ్‌లో జరిగే బ్యాడ్మింటన్ పోటీలకు పంపిస్తామని చెప్పారు.జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 18 నుంచి 11, 13 ఏళ్ల వారికి, 19న 14, 15 ఏళ్ల వారికి, 20న యూత్, 21న వెటరన్స్‌కి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో విజేతలు రాష్ట్ర పోటీలో పాల్గొననున్నారని తెలిపారు.

మాకొద్దీ క్రిమినల్ చట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలిపే నిరసనకారులు, ఘెరావ్ చేసే కార్మికులపై కేసు నమోదు చేయడానికి పోలీసులకు అధికారం ఉందని, ఇది పాలక యంత్రాంగం, దాని మార్గదర్శకుల ఆదేశాలకు అనుగుణంగా అణచివేతను ప్రదర్శించే పోలీస్ రాజ్‌ను తలపిస్తుందని పేర్కొన్నాయి. న్యాయ స్థానాలను వర్ణించడానికి 'కోర్ట్ ఆఫ్ జస్టిస్' అనే నిర్వచనమనే నిబంధనలలో ఉన్న పదం కూడా, ఇప్పుడు కేవలం 'కోర్టు'గా మాత్రమే ఉంటుందని ఎద్దేవా చేశాయి.రవాణా రంగ కార్మికుల నుంచి వచ్చి ప్రతిఘటనతో హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన తీవ్రమైన నిబంధనలపై వెనక్కి తగ్గిన ప్రభుత్వం, ఆ సెక్షన్లు అమల్జేయబోమని చెప్పిందని, కానీ ప్రభుత్వం వాటిని రద్దు చేయలేదని పేర్కొన్నాయి. ఈ చట్టాలను ఉచ్చరించడానికి హిందీ భాషను ప్రయోగించారని, అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 348, అధికార భాషల చట్టం ప్రకారం పార్లమెంటు, శాసన సభల అన్ని అంశాలు ఇంగ్లీష్‌లో ఉండాలనే ఆదేశాలున్నాయని తెలిపాయి. నోట్ల రద్దు మాదిరిగానే, ఈ చట్టాలు కూడా చాలా ప్రమాదకరమైనవని పేర్కొన్నాయి.

రూ.5.40లక్షల కోట్లతో రుణ ప్రణాళిక

- బ్యాంకులు వ్యవసాయానికి ఊతమివ్వాలి
- కౌలురైతులకు రుణాలు
- ఐదు అంశాలపై సబ్‌కమిటీ
- ఎస్ఎల్‌బిసి సమావేశంలో సిఎం



బ్యాంకర్ల రాష్ట్రస్థాయి సమావేశంలో సిఎం చంద్రబాబుకు పూలమొక్క అందిస్తున్న యూనియన్ బ్యాంకు ఇడి సంజయ్‌రుద్ర

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 5.40 లక్షల కోట్ల రూపాయలతో రుణ ప్రణాళికను రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం (స్టేట్ లెవల్ బాంకర్స్ కమిటీ -ఎస్ఎల్‌బిసి) ఆమోదించింది. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన ఎస్ఎల్‌బిసి సమావేశంలో ఈ మేరకు రూపొందించిన రుణ ప్రణాళికను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయానికి బ్యాంకులు ఊతమివ్వాలని అన్నారు. అదే విధంగా కౌలు రైతులకు సులభంగా అందాలని చెప్పారు. బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని, వాటిని నెరవేర్చేందుకు తాము అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ చర్యలకు బ్యాంకులు చేయూత నివ్వాలని కోరారు. వ్యవసాయ రంగంలో సాగు ఖర్చులను తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కౌలు రైతులకు రుణాల విషయంలో ఉన్న ఆంక్షలను తొలగించాలన్నారు. సంపద సృష్టించే రంగాలకు ప్రోత్సాహం ఇచ్చే అంశంపై బ్యాంకులు ఫోకస్ పెట్టాలన్నారు. డిజిటల్ లావాదేవీల్లో రాష్ట్ర ప్రభుత్వం మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఉందని, రానున్న రోజుల్లో నెంబర్ 1గా నిలిచే ప్రణాళికలు అమలు చేయాలన్నారు. డిజిటల్ చెల్లింపులను బ్యాంకులు కూడా ప్రోత్సహించాలన్నారు. ఫలితంగా అవినీతి తగ్గుతుందని, ప్రొడక్టవిటీ పెరుగుతుందని చంద్రబాబు అన్నారు. ఐదు ప్రాధాన్యత అంశాలకు సంబంధించి ప్రభుత్వ అధికారులు, బ్యాంకర్లతో కలిసి ఒక సబ్‌కమిటీని వేయనున్నట్లు చెప్పారు. పేదరిక నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యల విషయంపైన సబ్ కమిటీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. యువత స్కిల్ పెంచడంపై తమ ప్రభుత్వం దృష్టిపెట్టిందని స్కిల్ డెవలప్‌మెంట్‌కు తీసుకోవాల్సిన చర్యలపై సబ్ కమిటీ స్టడీ చేయాలని సిఎం సూచించారు. సంపద సృష్టించే జిఎస్‌డిని పెంచే రంగాలకు బ్యాంకుల ప్రోత్సాహం అవసరమన్న దానిపైన ఎలా ముందుకు వెళ్లాలనే విషయంలో సబ్ కమిటీ చర్చించాలన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ హార్టికల్చర్, ఆక్వా కల్చర్‌కు బ్యాంకులు రుణాలిచ్చి ప్రోత్సహించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో హార్టికల్చర్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, తిరిగి హార్టికల్చర్‌ను నిలబెడితే రైతులకు మేలు జరుగుతుందన్నారు. పాడి పరిశ్రమ వృద్ధి చెందేలా ఆవులు, గేదెలు కొనుగోలుకు బ్యాంకులు ఆంక్షలు లేకుండా రుణాలివ్వాలని సూచించారు. కౌలు రైతులకు రుణాలు అందడం కష్టంగా మారిందన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 93శాతం స్ట్రైక్ రేటుతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని, ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న ఆశలను తీర్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. బ్యాంకులు రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ట్రస్టెడ్‌పార్ట్‌నర్స్ కావాలన్నదే సిఎం చంద్రబాబు అభిమతమన్నారు. సిఎం చంద్రబాబు ఎకానమినీ డబుల్ చేయాలనే ఆలోచనలతో పనిచేస్తున్నారన్నారు.

రుణ లక్ష్యాలు ఇవే:

ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి రుణ ప్రణాళికశ్రీఱ రూ.5. 40లక్షల కోట్లతో రూపొందించారు. దానిలో ప్రాధాన్యతా రంగాలకు రూ.3,75,000 కోట్లు, ఇతర రంగాలకు రూ.1,65,000 కోట్లు కేటాయించారు. వ్యవసాయరంగానికి రూ.2,64,000 కోట్లు రుణాలివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కేటాయింపులు గతం కంటే 14శాతం అధికం.. డైరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, వ్యవసాయ యాంత్రీకరణకు, వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాలకు రూ.32,000 కోట్లతో రుణ ప్రణాళిక రూపొందించారు. 23-24 ఆర్థిక సంవత్సరానికి ప్రాదాన్యతా రంగానికి రూ.3,23,000 కోట్లు రుణాలివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3,75,000కోట్లు రుణ ప్రణాళికగా లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. గతంతో పోల్చితే ఇది 16శాతం అధికం, వ్యయసాయరంగానికి గత సంవత్సరం రూ.2,31,000కోట్లు రుణ లక్ష్యంగా పెట్టుకోగా అందులో 90శాతం ఊ.2,08,136 కోట్లు రుణాలు మంజూరయ్యాయి. ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడే ఎమ్ఎస్ఎమ్ఇ రంగానికి 23-24లో రూ.69,000కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా, ఈ ఏడాది ఏకంగా రూ.87,000కోట్లు లక్ష్యంగా నిర్ణయించారు. గృహ నిర్మాణాలకు రూ.11,500 కోట్లు, సాంప్రదాయేతర ఇంధన సెక్టారుకు రూ,8,000కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్‌రుద్ర, ఎస్-ఎల్‌బిసి కన్వీనరు సివిఎన్ భాస్కరరావు, బ్యాంకర్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యుద్ధానికి పరిష్కారం రణరంగంలో దొరకదు

- ద్వైపాక్షిక సదస్సులో మోడీ

మాస్కో : యుద్ధానికి పరిష్కారం రణరంగంలో వెతకలేమని, చర్చల ద్వారానే శాంతిని కనుగొనాలని ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రారంభోపన్యాసంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు హితవు పలికారు. అంతర్జాతీయ సుస్థిరతకు భారత్ కట్టుబడి వుందని ప్రధాని పేర్కొన్నారు. శాంతికి సానుకూలంగా భారత్ స్పందిస్తుందని, పుతిన్‌తో చర్చల అనంతరం ఈ విషయంలో ఆశాభావంతో వున్నామని చెప్పారు. యుద్ధంతో ఏ సమస్యలనూ పరిష్కరించ లేమన్నారు. మాస్కోలో రెండో రోజు పర్యటనలో 22వ వార్షిక ద్వైపాక్షిక సదస్సు సందర్భంగా పుతిన్‌తో మోడీ మంగళవారం కీలక సమావేశం జరిపారు. ఆకర్షణీయమైన వేతనాలకు ఆశపడి ఉక్రెయిన్‌తో రష్యా జరుపుతున్న యుద్ధం కోసం రష్యా మిలటరీలో చేరిన భారతీయుల్లో స్వదేశానికి రావాలనుకునేవారిని పంపాలని మోడీ పుతిన్‌ను కోరారు. ఈ అభ్యర్ధనను పుతిన్ ఆమోదించారు. ఈ మేరకు అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. భారతీయులు ఎక్కడెక్కడ పనిచేస్తున్నారో, ఏయే బాధ్యతల్లో వున్నారో తెలుసుకుని వారిని రిలీవ్ చేయడానికి కొద్ది వారాలు పట్టవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. సమావేశం అనంతరం రష్యాలోని భారతీయులను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. సర్వకాల సర్వావస్థల యందు రష్యా, భారత్‌కు మిత్రదేశమని వ్యాఖ్యానించారు. రెండు దేశాల మధ్య గల సహకారాన్ని ప్రశంసించారు. దీనివల్ల గత కొన్నేళ్ళుగా భారతీయులకు ఆహారం, ఇంధనం, ఎరువుల కొరత లేకుండా పోయాయన్నారు. రాబోయే కాలంలో ఈ బంధం మరింత బలపడుతుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. వాణిజ్యం, భద్రత, వ్యవసాయం, సాంకేతికత రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరిన్ని రంగాలకు విస్తరించేందుకు చర్చలు జరిపినట్లు మోడీ తెలిపారు. ప్రజల మధ్య పరస్పర మార్పిడులు జరగాలని, అనుసంధానత పెరిగేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. పుతిన్‌తో సమావేశం అనంతరం మోడీ మాట్లాడుతూ, ప్రపంచ దేశాల దృష్టంతా ఈ సమావేశంపైనే ఉందన్నారు. ఉక్రెయిన్ గురించి తాము చరించామన్నారు. ఈ సదస్సుకు ముందుగా పౌర అణు ఇంధన రంగంలో ద్వైపాక్షిక సహకారానికి సంబందించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను మోడీ సందర్శించారు. ఇరు దేశాల మధ్య ప్రత్యేకమైన వ్యూహాత్మక భాగస్వామ్యం వుందని పుతిన్, మోడీతో వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌లో యుద్ధానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు మోడీ చేస్తున్న కృషిని పుతిన్ అభినందించారు. రష్యాలో రెండు భారతీయ కాన్సులేట్లను ప్రారంభిస్తున్నట్లు మోడీ ప్రకటించారు. ఈ సదస్సు పట్ల అమెరికా తీవ్ర ఆందోళన చెందుతుండగా, ఉక్రెయిన్ తీవ్రంగా విమర్శించింది.



మోడీకి రష్యన్ అత్యున్నత పౌర పురస్కారం

మాస్కోలోని రష్యా అధ్యక్ష భవనమైన క్రెమ్లిన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రష్యన్ అత్యున్నత పౌర పురస్కారాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ మంగళవారం అందజేశారు. రెండేళ్ల విరమాం తరువాత జరిగిన ఇండో రష్యన్ సదస్సుకు హాజరైన మోడీని 'ఆర్డర్ ఆఫ్ సెయింటర్ ఆండ్రూ అపోస్టే ది ఫస్ట్' అనే ఈ పురస్కారంతో సత్కరించారు.

తిరుపతిలో విషాదం

- వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి
- మానసిక వికలాంగుల కేంద్రంలో ఘటన

ప్రజాశక్తి - తిరుపతి సిటీ


రుయాలో బాధితులను పరామర్శిస్తున్న కలెక్టర్

తిరుపతిలో విషాదం చోటు చేసుకుంది. వాంతులు విరేచనాలతో మానసిక వికలాంగుల కేంద్రంలో ఇద్దరు మరణించారు. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. మరో తొమ్మిది మంది చికిత్స పొందుతున్నారు. వికలాంగుల కేంద్రం నిర్వాహకుల కథనం మేరకు...తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురం పంచాయతీలో 'పాస్' మానసిక వికలాంగుల కేంద్రాన్ని గత 26 సంవత్సరాలుగా మురళీకృష్ణ నిర్వహిస్తున్నారు. 72 మంది మానసిక వికలాంగులు ఆశ్రయం పొందుతున్నారు. గత శుక్రవారం రాత్రి పిల్లలందరికి బోండాలు వడ్డించారు. శనివారం సాయంత్రం ఇద్దరికి వాంతులు కావడంతో స్థానికంగా వైద్యం అందించారు. మరుసటి రోజు మరో ఇద్దరికి వాంతులు కావడంతో రుయా ఆసుపత్రికి తరలించారు.

ప్రథమ చికిత్స అనంతరం వారిని తిరిగి పంపించారు. సోమవారం ఉదయం మరో ఇద్దరికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గణపతి (35) మృతి చెందారు. మంగళవారం ఉదయం మరో 15 మందికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని రుయా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి శేషాచలం (16) మృతి చెందారు. మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. తిరుపతి రూరల్ తహశీల్దారు సంఘటన స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితులను ఆరా తీశారు. అధికారుల ముందే వాంతులు చేసుకున్న ఏ.ఈశ్వర్‌రెడ్డి, ఎ.తేజు, అనిత, ఎస్.హుమన్ హుస్సేన్, పండు, సాయికిట్టు, తేజా, మోగిలిలను రుయా ఆస్పత్రికి తరలించారు. నీటిని, ఆహారాన్ని పరీక్షల నిమిత్తం అధికారులు ల్యాబ్‌కు పంపారు.

అల్ట్రాటెక్ ఘటనపై న్యాయ విచారణ

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్
- యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి
- ఫ్యాక్టరీలోకి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు


అర్జునరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తదితరులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలో ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన సంఘటనపై వెంటనే న్యాయ విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగిన తీరును పరిశీలించడానికి వెళ్లిన సిపిఎం, సిఐటియు నేతలను పోలీసులు అడ్డుకున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, సిఐటియు జిలా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తదితర నేతలతో పోలీసులు వాగ్వాదానికి దిగారు. తమకు ఉన్నతాధికారులు ఆదేశాలు ఉన్నాయని, ఎవరినీ లోపలికి అనుమతించేది లేదని పోలీసులు తేల్చిచెప్పారు. తాము కేవలం ఘటన ప్రదేశాన్ని పరిశీలించేందుకు వచ్చామని, ఆందోళనలు, ధర్నాలకు రాలేదని చెప్పినా పోలీసులు వినలేదు. దీంతో శ్రీనివాసరావు అక్కడే మీడియాతో మాట్లాడారు. ఫ్యాక్టరీ యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరగకుండా ఫ్యాక్టరీలో ఎటువంటి నివారణ చర్యలు లేవని, కార్మికులు, ప్రజల ప్రాణాలను యాజమాన్యం గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే యాజమాన్యం పారిపోయిందని, దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులు ఫ్యాక్టరీని సందర్శించిన దాఖలా లేవని అన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శించిన సిపిఎం నేతలు

ప్రమాదంలో మతి చెందిన ఆవుల వెంకటేష్ కుటుంబాన్ని, తీవ్రంగా గాయపడిన గుగులోతు గోపి, బాణావత్ స్వామి, గుగులోతు బాలాజీ, బాణావత్ సైదా, పరిటాల అర్జున్‌రావు కుటుంబాలను నాయకులు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అల్ట్రాటెక్ నుండి వెలువడుతున్న దుమ్మూ ధూళితో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వివరించారు. ఫ్యాక్టరీలో ఆస్పత్రి ఉన్నా గ్రామస్తులకు వైద్యం అందించడం లేదని తెలిపారు. అలాగే ఎన్‌టిటిపిఎస్ ఘటనల్లో గాయపడి గొల్లపూడి ఆంధ్రా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారిని వి.శ్రీనివాసరావు, డి.వి.కృష్ణ పరామర్శించారు.

ముందస్తు బెయిల్ కోసం సజ్జల

- హైకోర్టులో క్రిమినల్ పిటిషన్
- నెంబర్ కేటాయింపు కావాల్సివుంది

ప్రజాశక్తి, అమరావతి



గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరులోని టిడిపి ఆఫీసుపై 2021లో జరిగిన దాడి కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసిపి నాయకులు, వైసిపి ప్రభుత్వంలో సలహాదారుడిగా చేసిన సజ్జల రామకష్ణారెడ్డి హైకోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగిందని 2021 అక్టోబర్ 19న గుంటూరు జిల్లా మంగళగిరి పోలీసులు ఎఫ్ఐఆర్ (క్రైం నెం 650/2021) నమోదు చేశారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో గాయపడి పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తికి స్వల్ప గాయాలే అయ్యాయని, ఈ విషయం బాధితుడికి చేసిన స్కాన్ రిపోర్టు స్పష్టం చేస్తోందని, అయినప్పటికీ పోలీసులు హత్యాయత్నం (307) వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం కుట్రలో భాగమని పేర్కొన్నారు. ఏడేళ్ల కంటే ఎక్కువ శిక్షపడే కేసుల్లో సీఆర్‌పీసీ సెక్షన్ 41ఎ నోటీసు జారీ చేయక్కర్లేదనే ఉద్దేశంతోనే పదేళ్లకుపైగా శిక్షలు పడేలా తీవ్ర నేరాభియోగాల కింద సెక్షన్లను చేర్చారన్నారు. కేవలం తనపై రాజకీయ కక్ష సాధింపు చర్యల కోసమే ఈ కుట్ర జరుగుతోందన్నారు. ఇప్పటికే కొంతమందిని నిందితులుగా పేర్కొంటూ కింది కోర్టులో హాజరుపర్చారని, వాళ్ల రిమాండ్ రిపోర్టులు చూస్తే తనను కుట్ర పూరితంగా కేసులో ఇరికించబోతున్నారని చెప్పారు. మూడేళ్ల తర్వాత పాత కేసును తిరగతోడి తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని, తుది విచారణ తర్వాత పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు తీవ్ర శిక్షార్హమైన నేరాభియోగాలకు సంబంధించిన ఐపీసీ 147,148, 323, 324, 326, 307, 427, 450, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం దారుణమన్నారు. ఈ మేరకు పోలీసులు ఈ నెల 3న మెమో దాఖలు చేశారన్నారు. దీని ప్రకారం ఇప్పటికే అరెస్టయిన నిందితులను జ్యుడిషియల్ రిమాండ్‌కు రిపోర్టు దాఖలు చేశారన్నారు. ఒకటి నుంచి 29 వరకు ఉన్న నిందితులకు 41ఎ నోటీసులు అందిన ప్రతిసారీ సంబంధిత కోర్టులో హాజరుకావాలని రిమాండ్ రిపోర్టులో ఉందన్నారు. వాస్తవానికి ఈ కేసుతో తనకు ఏ సంబంధమూ లేదన్నారు. తాను అమాయకుడినని, తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. కొందరు నిందతులు పోలీసుల ఎదుట ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా తనను నిందితుడిగా చూపారని చెప్పారు. వాస్తవానికి టీడీపీ ఆఫీసుపై దాడి ఘటన సమయంలో తాను వైసీపీ ప్రధాన కార్యదర్శి హోదాలో పోరుమామిళ్ల మండలంలో దళిత సాధికారిత అంశంపై నిర్వహించిన సమావేశంలో ఉన్నట్లు చెప్పారు. బద్వేల్ (ఎస్సీ) అసెంబ్లీ నియోకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో వైసీపీ దళిత సాధికారితపై సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. అయినప్పటికీ హత్యానేరం సెక్షన్ కింద కేసును మార్పు చేసి రాజకీయ కుట్ర, కక్షసాధింపులకు పాల్పడేందుకు తెర తీశారన్నారు. ఈ క్రమంలోనే నిందితుడిగా చేర్చేలా సాక్షులను తయారు చేస్తున్నారని చెప్పారు. సీఆర్‌పీసీ 161 స్టేట్‌మెంట్ నమోదు చేయడం చాలా జాప్యం అయిన విషయాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించాలని కోరారు. ఈ పరిణామాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో పోలీసుల దర్యాప్తునకు అందుబాటులో ఉంటానని, కేసు దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. ఈ పిటిషన్‌కు హైకోర్టు నెంబర్ కేటాయించాల్సివుంది.

ఇప్పటికే టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ వైసీపీ ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, ఆ పార్టీ నేత దేవినేని అవినాష్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యాలపై బుధవారం హైకోర్టు విచారణ చేయనుంది.

సంపాదకీయం

మంచి పరిణామం

నాలుగు రోజుల వ్యవధిలో వెలువడిన రెండు కీలకమైన ఎన్నికల ఫలితాలు నయా ఉదారవాద, నియోఫాసిస్టు శక్తులను ఓడించడం సాధ్యమేనని నిరూపించాయి. ఫ్రాన్స్‌లో ఎదురు లేదనుకున్న మెరీన్ లీపెన్ నేతృత్వంలోని ఫాసిస్టు నేషనల్ ర్యాలీ పార్టీ, దాని మిత్రులను ఓడించి అతిపెద్ద కూటమిగా లెఫ్ట్ కూటమి సంచలన విజయం సాధించడం, బ్రిటన్‌లో టోరీల పద్నాలుగేళ్ల ముదనష్టపు పాలనకు అక్కడి ప్రజలు చరమగీతం పాడడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఈ రెండు తీర్పులు ప్రపంచవ్యాప్తంగా జాత్యహంకార, నయా ఉదారవాద విధానాలపై పోరాడుతున్న శక్తులకు ప్రేరణనిచ్చేవే. ఫ్రాన్స్‌లో వామపక్ష, ప్రగతిశీల శక్తులతో కూడిన న్యూ పాపులర్ ఫ్రంట్ సాధించిన విజయం ఎంతైనా కొనియాడదగినది.

రెండున్నర శతాబ్దాల క్రితమే 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' నినాదాన్ని ప్రపంచానికి అందించిన ఫ్రెంచి విప్లవ స్ఫూర్తితో, నాటి హిట్లర్ ఫాసిజాన్ని తిప్పికొట్టిన అప్పటి పాపులర్ ఫ్రంట్ తరహాలో ఏర్పాటైన న్యూ పాపులర్ ఫ్రంట్ మూడు వారాల్లోనే సంచలనం సృష్టించింది. మొదటి రౌండ్‌లో మూడింట రెండొంతుల ఓట్లతో మొదటి స్థానంలో ఉన్న లీపెన్ పార్టీ (నేషనల్ ర్యాలీ) నేతృత్వంలోని ఫాసిస్టు కూటమిని రెండో రౌండ్ తరువాత మూడవ స్థానంలోకి నెట్టేసి, అగ్రస్థానాన్ని చేజిక్కించుకోవడం చిన్న విషయమేమీ కాదు. నెల రోజుల క్రితం జరిగిన యూరోపియన్ పార్లమెంట్ ఎన్నికల్లో నేషనల్ ర్యాలీ పార్టీ 31.5 శాతం ఓట్లతో అతి పెద్ద ప్రాంతీయ శక్తిగా అవతరించడంతో ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేసి, మధ్యంతర ఎన్నికలను ప్రకటించారు. జూన్ 30న 'సింగిల్ కానిస్టిట్యుయెన్సీ డైరక్ట్ ఎలక్షన్' పద్ధతిలో జరిగిన మొదటి రౌండ్ ఎన్నికల్లో 76 మంది అభ్యర్థులు గెలవగా, జులై 7న రెండో రౌండ్‌లో 501 స్థానాలకు పోలింగ్ జరిగింది. 577 స్థానాలున్న ఫ్రాన్స్ పార్లమెంటులో సాధారణ మెజార్టీకి అవసరమైన 289 స్థానాలు ఏ కూటమికీ లభించకపోవడంతో హంగ్ ఏర్పడింది. ఫ్రెంచ్ రాజ్యాంగం ప్రకారం ఏకైక అతిపెద్ద కూటమిగా ఉన్న న్యూ పాపులర్ ఫ్రంట్‌నే ప్రభుత్వ ఏర్పాటుకు అధ్యక్షుడు మొదట ఆహ్వానించాలి. సోషలిస్టులు, కమ్యూనిస్టులు, గ్రీన్‌పార్టీ, ఫ్రాన్స్ అన్‌బౌడ్ పార్టీలతో కూడిన న్యూపాపులర్ ఫ్రంట్ దేశానికి ఫాసిస్టుల నుంచి ఎదురవుతున్న ముప్పును గుర్తించి సరైన సమయంలో సరైన వ్యూహం, రాజకీయ ఎత్తుగడలతో లీపెన్ పార్టీని అధికారానికి ఆమడ దూరంలో ఉంచింది. అలా అని లీపెన్ పార్టీ ప్రమాదం తొలగిపోలేదు. పార్టీల వారీగా చూస్తే ఓట్లలోను సీట్లలోనూ అతిపెద్ద పార్టీగా నేషనల్ ర్యాలీ ఉన్నది.

మొదటి రౌండ్‌లో ఫలితాలను చూశాక ఫాసిస్టు పార్టీని ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి రానీయకుండా చూడాలన్న దృఢ సంకల్పంతో న్యూ పాపులర్ ఫ్రంట్ రాజకీయ ఎత్తుగడల్లో మార్పు చేసింది. ఫాసిస్టు వ్యతిరేక ఓట్లలో చీలికను నివారించాలన్న ఉద్దేశంతో తాను గెలిచే అవకాశాలు తక్కువగా ఉన్న 200 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఉపసంహరించుకుంది. ఇది మాక్రాన్ నేతృత్వంలోని రినైజాన్స్ కూటమికి కొంత లాభించినా, ఫాసిస్టు శక్తులను ఒంటరిపాటు చేయడానికి ఇది దోహదపడింది. ఈ వాస్తవాన్ని మాక్రాన్ పార్టీ గుర్తెరిగి వ్యవహరించాలి. అది అనుసరించిన నయా ఉదారవాద విధానాలే పచ్చి మితవాద శక్తులకు ఇంతగా ఊతమిచ్చాయి. 2019లో వచ్చిన ఎల్లో వెస్ట్ ఉద్యమం, రిటైర్మెంట్ వయసును 64 ఏళ్లకు పెంచడం, పెన్షన్లలో కోత, విపరీతంగా పెరిగిన ద్రవ్యోల్బణం, జీవన వ్యయం భారం కావడం, నిరుద్యోగం, చివరికి నిరుద్యోగ భృతిని తిరస్కరిస్తూ ఆదేశాలివ్వడం.వంటి చర్యలు మాక్రాన్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రగుల్కొంది. తొలి రౌండ్ ఫలితాల తరువాత నిరుద్యోగ భృతి తిరస్కరణ ఆదేశాలను పక్కనపెట్టక తప్పలేదు. వామపక్షాల నేతృత్వంలో సంకీర్ణం ఏర్పడాలన్న ఫ్రాన్స్ ప్రజల అభిమతాన్ని నెరవేరేలా చూడాల్సిన బాధ్యత అధ్యక్షునిపై ఉంది.

బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో లేబర్ పార్టీకి మూడింట రెండొంతుల మెజారిటీతో చేకూరిన విజయం ఆ పార్టీ గొప్పతనం అనే దాని కన్నా టోరీలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఈ తీర్పులో ఎక్కువగా ప్రతిబింబించింది. కీర్ స్టార్మర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 14 ఏళ్ల పాలనలో దూకుడుగా అనుసరించిన నయా ఉదారవాద విధానాలతో కన్జర్వేటివ్ పార్టీ (టోరీ) చరిత్రలోనే అతిఘోర ఓటమిని మూటగట్టుకుంది. 650 స్థానాలున్న సభలో 412 స్థానాలను సాధించినా, లేబర్ పార్టీకి వచ్చిన ఓట్లు 33.8 శాతమే. ఐదేళ్ల క్రితం కంటే పెరిగినవి రెండు శాతమే.స్కాట్లండ్‌లో స్కాటిష్ నేషనల్ పార్టీ ఘోరంగా దెబ్బతినడంతో లేబర్ పార్టీకి అది బాగా లాభించింది. లేబర్ పార్టీలో వామపక్ష భావాలున్న నేత జెరెమీ కార్బిన్ నాయకత్వంలో 2017లో సాధించిన 40 శాతం ఓట్లకు కూడా చేరువ కాలేదన్నది చేదు వాస్తవం. ఇజ్రాయిల్‌పై మెతక వైఖరిని వ్యతిరేకిస్తూ కార్బిన్‌తోపాటు లేబర్ పార్టీ నుంచి విడిపోయి స్వతంత్రంగా పోటీ చేసిన ఐదుగురు అభ్యుదయవాదులు, సామ్రాజ్యవాద వ్యతిరేకులు గెలుపొందడం సానుకూల అంశం. పచ్చి మితవాది, అల్ట్రా రైట్ వింగ్ నాయకుడు నిగెల్ ఫరాజ్ నేతృత్వంలోని యుకె రిఫార్మ్ పార్టీ నాలుగు స్థానాలే గెలుచుకున్నా, గత ఎన్నికల్లో 1.7 శాతంగా ఉన్న ఓట్లను ఈ ఎన్నికల్లో 14 శాతానికి పెంచుకోవడం ఆందోళనకరం.

బ్రెగ్జిట్, ఆరోగ్యం, విద్యా రంగాల్లో తీవ్ర వైఫల్యం, పార్టీగేట్, పోస్టాఫీస్ తదితర వరుస కుంభకోణాలతో రెండేళ్ల క్రితం నెలల వ్యవధిలోనే బ్రిటన్ ప్రధాని పీఠం నుంచి బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్ వైదొలగాల్సి వచ్చింది. ఆ తరువాత 20 నెలలపాటు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన భారత సంతతికి చెందిన రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ 121 స్థానాలకే పరిమితమైంది. బడా కార్పొరేట్ల మీద, సంపన్న వర్గాల మీద అదనపు పన్నులు వేస్తామని, శ్రామిక వర్గాలకు సంపద చేరేలా చేస్తామని, దేశాన్ని పునర్నిర్మిస్తామని ఇక్కడి లేబర్ పార్టీ, ఫ్రాన్స్‌లోని లెఫ్ట్ కూటమి ప్రకటించాయి. స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా నయా ఉదారవాద విధానాలను విడనాడి ప్రజానుకూల విధానాలను అవలంభించాలి. లేకుంటే శ్రమజీవుల నుంచి ప్రతిఘటన తప్పదు.

వారి పోరాటం ఓపిఎస్ కోసం

సమస్య

వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో నూతనంగా రిక్రూట్ అయిన 87 లక్షల మంది ఉద్యోగులు 2004 నుంచి ఓల్డ్ పెన్షన్ పథకం అమలు కోసం గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. వివిధ జాతీయ కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంస్థలు, సంఘాలు, అనేక స్వతంత్ర ఫెడరేషన్లు, 'జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్'గా ఏర్పడి పలు రూపాలలో పోరాట ఆందోళనా కార్యక్రమాలను, విస్తృత ప్రచారోద్యమాలను, సమ్మెలను, దేశవ్యాప్త ధర్నాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అనేక పర్యాయాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మెమోరాండమ్‌లు కూడా సమర్పించారు.

ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా ఈ పెన్షన్ విధానం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. అంతేగాక ఈ పెన్షన్ అంశం ఎన్నికల ఫలితాలలో నిర్ణయాత్మకమైన భూమికను పోషించింది. నేపథ్యంలో జులై 22 నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పెన్షన్ విధాన నిర్ణయం కీలకం కానున్నది.



జి. కిషోర్ కుమార్

బాధ్యత నుంచి తప్పుకుంటున్న ప్రభుత్వం

'పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ'కి సంబంధించిన ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం 2004 డిసెంబర్ 30న జారీ చేసింది. అనంతరం అనేక అభ్యంతరాలు, పోరాటాల నడుమ 2013లో ఆర్డినెన్స్‌ను బిల్లుగా ఆమోదింపచేసుకుంది. ఫలితంగా భారతదేశ పెన్షన్ మార్కెట్ లోకి వివిధ పెన్షన్ ఫండ్ మేనేజర్లు, పెన్షన్ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి మార్గం సుగమమైనది.

జనవరి 1, 2004 నుంచి సర్వీసులో చేరిన ఉద్యోగులకి డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ పథకం కాకుండా డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ పెన్షన్ పథకాన్ని అమలుచేస్తున్నారు. డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ పథకాన్ని మార్పు చేసి నూతన పెన్షన్ పథకాన్ని అమలు చేయడమంటే ప్రభుత్వం తన బాధ్యత నుండి పక్కకు తప్పుకోవడమే. ప్రభుత్వాలకు తద్వారా ప్రజలకు ఉపయోగపడే పెన్షన్ నిధులను ప్రవేటువారి చేతులలోకి చేర్చేందుకు ఈ పెన్షన్ సంస్కరణలు దారితీశాయి.



భారతదేశ ఈక్విటీ మార్కెట్‌లో ఉన్న లొసుగుల ఫలితంగా కలిగే నష్టానికి పెన్షన్ ఖాతాదారులు బాధ్యులను చేయడం, ఒక స్కీం నుండి మరొక స్కీంకు ఖాతాదారులు మారటం వలన జరిగే నష్టాన్ని నియంత్రించలేకపోవడం, పెట్టుబడి మార్కెట్‌కు చెందిన మౌలిక సదుపాయాలు, నియంత్రణా సంస్థల వైఫల్యాలు వంటి పెన్షన్ సంస్కరణల రూపాలు పెన్షన్ ఖాతాదారులను కష్టనష్టాలకు గురిచేస్తున్నాయి. పాత పెన్షన్ పథకంలో ఉన్న ఉద్యోగి మరణించినట్లయితే అతని కుటుంబానికి పూర్తి రక్షణ ఉంటుంది. పెన్షన్ కోసం ప్రైవేటు వారికి ఆశ్రయించటం వలన వృద్ధాప్యంలో ఆదాయ రక్షణ సమస్య మరింత జఠిలమౌతుందిగానీ పరిష్కారం కాదు. పెన్షన్ సంస్కరణల వలన, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వలన లాభపడేది ఫండ్ మేనేజర్లు, బ్రోకర్లు తప్ప పెన్షన్‌దారులు కాదు.

పెన్షన్ నిధులలో కమ్యూటేషన్ విలువ మీద పన్నులు, పెన్షన్ నిధులలో పెట్టుబడులు పెట్టే అనారోగ్య పోటీ పద్ధతులు, పెన్షన్ నిధులలో పెట్టుబడులపై రాయితీలు, పెన్షన్ ఫండ్ మేనేజర్ల విషయంలో నియంత్రణా సంస్థల బాధ్యతా రాహిత్యం, సంస్కరణలకు తగినట్టుగా అకౌంటింగ్ విధానాలు లేకపోవడం, వ్యక్తిగత పెన్షన్ ఖాతాదారుల రికార్డు కీపింగ్‌కు కావలసిన మౌలిక సదుపాయాల అభివృద్ధి లేమి, పెన్షన్ నిధులను ఇన్వెస్ట్‌మెంట్ చేసే విధివిధానాలపైన సమగ్రమైన అవగాహనా రాహిత్యం వంటి అనేక అంశాలతో కూడిన పెన్షన్ సంస్కరణలు ఉద్యోగ, కార్మిక వర్గ కష్టార్జితానికి ఉపయుక్తంగా లేవు.

ఖాతాదారులకు నష్టదాయకం

భారతదేశ ఈక్విటీ మార్కెట్‌లో ఉన్న లొసుగుల ఫలితంగా కలిగే నష్టానికి పెన్షన్ ఖాతాదారులు బాధ్యులను చేయడం, ఒక స్కీం నుండి మరొక స్కీంకు ఖాతాదారులు మారటం వలన జరిగే నష్టాన్ని నియంత్రించలేకపోవడం, పెట్టుబడి మార్కెట్‌కు చెందిన మౌలిక సదుపాయాలు, నియంత్రణా సంస్థల వైఫల్యాలు వంటి పెన్షన్ సంస్కరణల రూపాలు పెన్షన్ ఖాతాదారులను కష్టనష్టాలకు గురిచేస్తున్నాయి. పాత పెన్షన్ పథకంలో ఉన్న ఉద్యోగి మరణించినట్లయితే అతని కుటుంబానికి పూర్తి రక్షణ ఉంటుంది. పెన్షన్ కోసం ప్రైవేటు వారికి ఆశ్రయించటం వలన వృద్ధాప్యంలో ఆదాయ రక్షణ సమస్య మరింత జఠిలమౌతుందిగానీ పరిష్కారం కాదు. పెన్షన్ సంస్కరణల వలన, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వలన లాభపడేది ఫండ్ మేనేజర్లు, బ్రోకర్లు తప్ప పెన్షన్‌దారులు కాదు.

విదేశీ అనుభవాల నుంచి నేర్చుకోరా!

పెన్షన్ రంగంలో సంస్కరణలకి సంబంధించి అంతర్జాతీయ అనుభవాలను విశ్లేషించినట్లయితే అమలులో ఇవి విఫలమయ్యాయనేది అవగతమవుతుంది. పెన్షన్ సంస్కరణల పేరుతో చిలీలో జరిగిన అనుభవాల నేపథ్యంలో "ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్" తన నివేదికలో ఇతర దేశాలు జాగ్రత్త వహించాలని హెచ్చరించింది. ప్రైవేట్ పెన్షన్ ఫండ్ మేనేజర్ల వలన, వారి స్కీముల వలన నష్టపోయిన ఉద్యోగుల రక్షణకై అమెరికన్ ప్రభుత్వం 'పెన్షన్ బెనిఫిట్ గ్యారెంటీ కార్పొరేషన్'ను నెలకొల్పవలసి వచ్చింది. బ్రిటన్‌లో ప్రైవేట్ పెన్షన్ ఫండ్ మేనేజర్ల వల్ల వచ్చే నష్టాల నుండి ప్రజలను కాపాడడానికి ప్రభుత్వం 'పెన్షన్ ప్రొటెక్షన్ ఫండ్'ను ఏర్పాటు చేయవలసి వచ్చింది.

'ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్'కు సంబంధించిన పెన్షన్ నిష్ణాతులు పెన్షన్ రంగంపై ఇచ్చిన రిపోర్ట్ యునైటెడ్ కింగ్‌డమ్‌లో పెన్షన్ సంస్కరణల పేరుతో జరిగిన సంస్కరణలు పెన్షనర్లను దారిద్ర్యంలోకి నెట్టాయని, ఎక్కువమంది ప్రజలు పెన్షన్ పెట్టుబడుల విషయంలో బాధితులయ్యారని, అనేక మంది బ్రోకర్ల బారినపడి నష్టపోయారని, తిరిగి పెన్షన్ అంశం ప్రభుత్వం తన ఎజెండాలో చేర్చుకునే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. అనేక దేశాల పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ విఫలమైన ప్రక్రియగా నిరూపించబడింది. స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులపై రిటైరైన ఉద్యోగి పెన్షన్ ముడిపడి ఉండడం ఆమోదయోగ్యం కాదు.

కేంద్ర ప్రభుత్వం మార్చి 2023లో ఫైనాన్స్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించడం కాకుండా నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో మెరుగుదలకు సూచనలు చేయవలసినదిగా ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మే నెలలోనే ప్రభుత్వానికి తన నివేదికను అందించిందని, గత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ తరహాలో లాస్ట్ పే లో 40-50 శాతం వరకు పెన్షన్ వచ్చే విధంగా సూచనలు చేశారనే అంశాలు ఆందోళనకరంగా వున్నాయి. అందువల్ల ఉద్యోగులు కోరుతున్నట్టుగా ఓల్డ్ పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి.

/ వ్యాసకర్త ఎస్‌సిజెడ్ఐఇఎఫ్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఎల్ఐసి ఉద్యోగ సంఘం) జాయింట్ సెక్రటరీ, సెల్ : 9440905501 /

అభిప్రాయం

ప్రజలను దోచుకుంటున్న జియో, ఎయిర్‌టెల్

జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు సెల్ రీచార్జీలను భారీగా పెంచాయి. జియో 12 నుంచి 25 శాతానికి పెంచితే, ఎయిర్ టెల్ 11 నుంచి 21 శాతానికి పెంచింది. ఈ పెంపుదలతో జియో, ఎయిర్ టెల్ కంపెనీల లాభాలు రూ.20 వేల కోట్లకు పెరుగుతాయని మీడియా చెపుతున్నది.మరోవైపు, ఈ చార్జీల పెంపుదల ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటటంతో కుదేలైన తక్కువ ఆదాయం గల ప్రజలను, ముఖ్యంగా శ్రామిక వర్గాన్ని బాగా దెబ్బతీస్తుంటే ఈ చార్జీల పెరుగుదల పిడుగుపాటు అయింది. ఒక్కొక్క వినియోగదారుడి నుంచి వచ్చే సగటు ఆదాయం పెరుగుదల (యావరేజి రెవిన్యూ పర్ యూజర్) కోసం ఈ పెంపుదలను చేశామని టెలికం కంపెనీలు సమర్థించు కుంటున్నాయి. ఇది పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రకటన. ప్రయివేటు టెలికం కంపెనీలు ఇంత భారీగా చార్జీల ధరలు పెంచటానికి గల కారణం కనపడటం లేదు. జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు ఇప్పటికే అత్యధిక లాభాలు దండుకున్నాయనేది కాదనలేని సత్యం.

2023-24 ఆర్థిక సంవత్సరంలో జియో రూ.20,607 కోట్లు నికర లాభం సంపాదించింది. ఇదే ఆర్థిక సంవత్సరంలో ఎయిర్ టెల్ రూ.7467 కోట్లు నికరలాభం సంపాదించింది. అందుచేత, సామాన్య ప్రజలను పిండి వసూలు చేసే ఈ చార్జీల పెంపుదల బొత్తిగా అనవసరమైనది. టెలికం రంగంలో ట్రాయ్ నియంత్రణా సంస్థ ఉంది. లాభ దాహార్తితో పనిచేసే ప్రయివేట్ టెలికం కంపెనీలు ప్రజలను దోచుకోకుండా చూడటం కూడా ఈ ట్రాయ్ విధుల్లో ఒకటి. అయితే, ఆచరణలో ఈ ట్రాయ్ ప్రయివేట్ టెలికం కంపెనీల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నది. 2016లో జియో తన సేవలను ప్రారంభించినప్పుడు నియంత్రణాసంస్థ నిబంధనలన్నిటినీ జియో అతిక్రమించింది. అప్పుడు ట్రాయ్ మూగజీవిలా చూస్తూ ఉండిపోయింది. ఆ సమయంలో జె.ఎస్ దీపక్ అనే సీనియర్ అధికారి టెలికం డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగా ఉన్నారు. ఇతను జియో చేసిన తీవ్ర ఉల్లంఘనలపట్ల అభ్యంతరాలు లేవనెత్తుతూ, జియోపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ట్రాయ్‌కి లేఖ రాశారు. ట్రాయ్ ఎటువంటి చర్యను తీసుకోలేదు సరికదా, మోడీ ప్రభుత్వం టెలికం డిపార్ట్‌మెంట్ నుంచి జెఎస్ దీపక్‌ని రాత్రికి రాత్రే బయటకు నెట్టింది. ఇటువంటి పరిస్థితుల్లో, బిఎస్ఎన్ఎల్ మాత్రమే టెలికం రంగంలో నిజమైన నియంత్రణా సంస్థగా పనిచేసింది. బిఎస్ఎన్ఎల్ నుంచి ఉన్న తీవ్ర పోటీ కారణంగా తమ ఇష్టానుసారం టారిఫ్ చార్జీలను పెంచలేకపోయాయి. ఈ పరిస్థితి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. ఏమైనా, ఈరోజు దాకా బిఎస్ఎన్ఎల్ 4జి, 5జి సేవలను ప్రారంభించలేక పోయింది. దీని ఫలితంగా ప్రవేటు కంపెనీలతో సమాన స్థాయిలో పోటీ పడటానికి అవరోధం ఏర్పడింది.

బిఎస్ఎన్ఎల్ లో 4జి, 5జి సేవలు అందుబాటులో లేనందువల్ల బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు హైస్పీడ్ డేటా సేవలు పొందే అవకాశం కోల్పోతున్నారు. దీనితో తప్పనిసరై, వినియోగ దారులు పెద్ద సంఖ్యలో బిఎస్ఎన్ఎల్‌ను వదిలి, జియో, ఎయిర్‌టెల్ వైపు మరలుతున్నారు. ట్రాయ్ విడుదల చేసిన లెక్కల ప్రకారం, 2023-24 ఒక ఏడాదిలోనే బిఎస్ఎన్ఎల్ భారీ స్థాయిలో 1.8 కోట్ల మంది వినియోగదారులను పోగొట్టుకుంది. 2024 మార్చి ఒక్క నెలలోనే 23.54 లక్షల మంది వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వదిలి వెళ్లారు. అదే నెలలో రిలయన్స్ జియో 21.43 లక్షల మంది కొత్త వినియోగదారులను, ఎయిర్ టెల్ 17.5 లక్షలమంది కొత్త వినియోగదారులను పొందగలిగాయి. ఈ పరిణామాలన్నీ జియో, ఎయిర్ టెల్ భారీగా టారిఫ్ చార్జీలు పెంచడానికి ప్రోత్సహించాయి. బిఎస్ఎన్ఎల్ ఇప్పటిదాకా 4జి, 5జి సేవలను ఎందువలన ప్రారంభించలేక పోయింది? ఎందువలనంటే మోడీ ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌కు రెండు ప్రతిబంధకాలు కల్పించింది. ఒకటి: 2019లో బిఎస్ఎన్ఎల్‌కు అప్పుడున్న 3జి నెట్‌వర్క్ ను 4జి నెట్‌వర్క్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి అనుమతించలేదు. రెండు: తిరిగి 2020లో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌లతో విదేశీ అమ్మకందారుల నుంచి ప్రామాణికమైన 4జి పరికరాలను బిఎస్ఎన్ఎల్ కొనుగోలు చేయటాన్ని నిషేధించారు. భారతదేశ పరికరాల తయారీదారుల నుంచి మాత్రమే 4జి పరికరాలు బిఎస్ఎన్ఎల్ కొనవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.

2023 మే నెలలో, మాజీ సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఇక కొద్ది వారాలలో బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు ప్రారంభిస్తుందని, అదే ఏడాది నవంబరు లేక డిసెంబర్ నాటికల్లా ఈ సేవలనే 5జికి అప్‌గ్రేడ్ చేస్తామని గొప్పలు చెప్పారు. అయితే, బిఎస్ఎన్ఎల్ కనీసం 4జి సేవలను సైతం ఈనాటికి కూడా ప్రారంభించలేక పోయింది. ఈ కారణాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ (బిఎస్ఎన్ఎల్ఇయు), బిఎస్ఎన్ఎల్ తన కస్టమర్లకు 4జి సేవలు అందించడానికి వోడాఫోన్ ఐడియా నెట్‌వర్క్‌ను వాడుకోవడానికి అనుమతివ్వమని డిమాండ్ చేసింది. వోడాఫోన్ ఐడియాలో ప్రభుత్వమే అతిపెద్ద వాటాదారుగా ఉన్నప్పుడు, ఈ ప్రతిపాదనను తేలికగా అమలులో పెట్టవచ్చు. కానీ అలా జరగలేదు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఈ డిమాండ్‌ను అమలులో పెట్టమని దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించింది. జియో, ఎయిర్ టెల్ తమ చార్జీలను భారీగా పెంచిన సందర్భంలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, బిఎస్ఎన్ఎల్ తక్షణమే 4జి సేవలు ప్రారంభించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, దానిని త్వరగా 5జిగా అప్‌గ్రేడ్ చేయాలని సమాచార శాఖ మంత్రికి మరోసారి లేఖ రాసింది. 4జి, 5జి సేవలు ప్రారంభిస్తే సామాన్య ప్రజానీకానికి హైస్పీడ్ డాటా సేవలను, తక్కువ టారిఫ్ చార్జీలతో బిఎస్ఎన్ఎల్ అందించగలుగుతుంది.

- అభిమన్యు

గమనిక


నిన్నటి ఎడిట్ పేజీలో వచ్చిన 'అజ్ఞానమా...వర్ధిల్లు!' కవితను రాజగోపాల్ (విజయనగరం) రాశారు. పొరపాటున పేరు మారినందుకు చింతిస్తున్నాం. **- ఎడిటర్**

హత్రాస్ ఘోరానికి కారకులెవరు?

వ్యాఖ్య

ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జులై 2న ఓ ఘోరం చోటుచేసుకుంది. ఆ రోజున అక్కడ జరిగిన తొక్కిసలాటలో 121 మంది మరణించారు. హత్రాస్ ఇప్పటికే దేశమంతటికీ తెలిసిన ప్రాంతం. అంతకు ముందు ఇక్కడ ఒక దళిత బాలిక అత్యాచారానికి, హత్యకు గురైంది. మృతదేహాన్ని తల్లిదండ్రులకు కూడా చెప్పకుండా ప్రభుత్వం తగలబెట్టించింది. ఇకపోతే తాజా తొక్కిసలాటలో మరణించిన వారిలో అత్యధికులు దళితులే, పేదలే. ప్రభుత్వ పోలీసుగా పనిచేసిన స్వరాజ్‌పాల్ సింగ్ కొన్ని సంవత్సరాల తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి బాబా అవతారమెత్తాడు. భోలే బాబా పేరుతో చలామణి అయ్యాడు. ఆయన ప్రవచనాలు వినడానికి వచ్చిన దళితులు, పేదలే తొక్కిసలాటలో మరణించారు.

ఈ నకిలీ బాబాపై ఇంతకు ముందు అనేక కేసులు ఉన్నాయి. చనిపోయిన బాలికను తిరిగి బతికిస్తానని స్మశానం నుండి శవాన్ని తీసుకెళ్లినందుకు ఆయన జైలుకు వెళ్లాడు. మరో బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న కేసును కూడా ఎదుర్కొన్నాడు. ఇటువంటి నేరాలు అనేకం చేసినప్పటికీ బాబాగా చలామణి కావడం మన దేశంలోనే చెల్లుబాటవుతుంది. ఆశారామ్ బాబా, డేరా బాబా తదితర 14 మంది నకిలీ బాబాలు ఇప్పటికే జైళ్లలో ఉన్నారు. వీరు పేదరికం ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లో చలామణి అవుతున్నారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఈ నకిలీ బాబాల గొడవ ఎక్కువ.



పి.అజయకుమార్

హత్రాస్ జిల్లాలో భోలే బాబా మరింత ఎక్కువగా మూఢనమ్మకాలకు కారణమయ్యాడు. ఆయన ప్రవచనాలు వింటే సమస్త రోగాలు మాయమవుతాయని ప్రజలను నమ్మించారు. జులై 2న భోలే బాబా ప్రవచనం అయిన తర్వాత తిరిగి వెళ్లే సమయంలో ఆయన్ను చూడటానికి, ఆయన నడిచిన దారిలో మట్టిని (పాద ధూళి) సేకరించుకోవడానికి జనం ఎగబడ్డారు. ఆ మట్టిని రాసుకుంటే సమస్త రోగాలు నయమవుతాయని కూడా ప్రచారం జరిగింది. లక్షన్నర మందిని నియంత్రించేందుకు ఆయన సేవకులు లాఠీలను ప్రయోగించారు. ఆ దెబ్బల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా, అప్పటికే వర్షం వచ్చినందు వల్ల బురదలో గుంతల్లో జారి ఒకరి మీద ఒకరు పడి మరణించారు. భోలే బాబా దీనికి సంబంధించి ఎటువంటి బాధ్యత తీసుకోకుండా పరారయ్యాడు.

నిర్వాహకుల్లో కొంత మందిని అరెస్టు చేశారు. బాబా పేరు కనీసం ఎఫ్.ఐ.ఆర్ లో లేదు. ఎందుకు చేర్చలేదని ముఖ్యమంత్రి అడగలేదు. ఒక న్యాయ విచారణ కమిటీని వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ఎప్పటిలాగానే ప్రమాదం జరిగిన తర్వాత సంతాపం తెలియజేయడం, ఎంతో కొంత నష్టపరిహారం చెల్లించే తంతు కొనసాగుతోంది. పేదరికం నుండి బయటపడే మార్గం లేకనే ప్రజలు మూఢాచారాలను ఆశ్రయిస్తారు. నకిలీ బాబాలను నమ్ముతారు. ఈ భోలే బాబాకు పోలీసు ఉద్యోగం కంటే బాబాగా చలామణి కావడమే బాగా ఉపయోగపడింది. రూ. కోట్లు కోట్లు కూడబెట్టుకున్నాడు.



మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయాల్సిన, శాస్త్రీయతను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. అదే సమయంలో జీవించే హక్కును ప్రభుత్వాలు గ్యారంటీ చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి నకిలీ బాబాలను నమ్మవద్దని ఎటువంటి ప్రచారం చేయటంలేదు. శాస్త్రీయ దృక్పథం ఏర్పరుచుకోవాల్సిన బాధ్యతను రాజ్యాంగం ప్రజలపై పెట్టింది. పేదరికం, నిరక్షరాస్యతలు ఎక్కువుగా ఉన్న మన దేశంలో ప్రజలు వారంతట వారుగా శాస్త్రీయ దృక్పథం ఏర్పరుచుకోలేదు. ప్రభుత్వాలే ఆ పని చెయ్యాలి.

మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయాల్సిన, శాస్త్రీయతను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. అదే సమయంలో జీవించే హక్కును ప్రభుత్వాలు గ్యారంటీ చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి నకిలీ బాబాలను నమ్మవద్దని ఎటువంటి ప్రచారం చేయటంలేదు. శాస్త్రీయ దృక్పథం ఏర్పరుచుకోవాల్సిన బాధ్యతను రాజ్యాంగం ప్రజలపై పెట్టింది. పేదరికం, నిరక్షరాస్యతలు ఎక్కువుగా ఉన్న మన దేశంలో ప్రజలు వారంతట వారుగా శాస్త్రీయ దృక్పథం ఏర్పరుచుకోలేదు. ప్రభుత్వాలే ఆ పని చెయ్యాలి.

దేశంలో ఇప్పటికీ అత్యధికులు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నారు. హత్రాస్‌లో బాబా ఆశ్రయానికి వెళ్లే వారంతా కూడా పేదలే. వారికి సరైన ఇల్లు, టాయిలెట్ సౌకర్యాలు కూడా లేవు. ఏ పూట పని దొరికితే ఆ పూటే తిండి దొరుకుతుంది. పనిలోకి పోయే పురుషులు మద్యానికి బానిసలవుతున్నారు. మహిళలు వీరి వల్ల హింసను ఎదుర్కొంటున్నారు. ఒక పక్క పేదరికం, మరో పక్క కుటుంబ హింసల నుండి ప్రజలకు స్వాంతన దొరకడం లేదు. అందువల్ల మహిళలు, పిల్లలు ఎక్కువగా బాబా ప్రవచనాల నుండి స్వాంతన పొందే ప్రయత్నం చేస్తున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ఉన్నది బిజెపి ప్రభుత్వం. కేంద్రంలో కూడా బిజెపి సంకీర్ణ ప్రభుత్వమే ఉంది. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాలు ఉంటే డబల్ ఇంజిన్ ప్రభుత్వాలుగా ఎక్కువ శక్తితో పని చేసి ప్రజలకు మేలు చేస్తాయని ప్రధాని మోడీ 2024 ఎన్నికల సందర్భంగా ప్రచారం చేశారు. కానీ దేశంలో, ఉత్తరప్రదేశ్‌లో బిజెపి ప్రభుత్వాలు ఉన్నప్పటికీ ప్రజలకు మేలు జరగలేదని హత్రాస్ ఉదంతం తెలియజేస్తోంది. మొన్న పార్లమెంట్‌లో రాష్ట్రపతి ఉపన్యాసానికి ధన్యవాదాలు చెప్తూ దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుండి బయట పడేశామన్నారు మోడీ. కానీ అది వాస్తవం కాదని ఉత్తరప్రదేశ్‌తో సహా బిజెపి పాలిత రాష్ట్రాల పరిస్థితులు తెలియజేస్తున్నాయి.

బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇంకా పేదరికం ఎక్కువ స్థాయిలో ఎందుకు ఉందో, తమ డబల్ ఇంజిన్ ప్రభుత్వాలు పేదరికం నుండి ఇప్పటి వరకు ఎందుకు బయటపడవేయలేదో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చెప్పాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తాము కోట్లాది గృహాలు నిర్మిస్తున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నది. కాని హత్రాస్ ప్రాంతంలో పేదలకు ఇళ్ళు లేవు. తాగు నీటి సరఫరా లేదు. ఉత్తరాది రాష్ట్రాల నుండి దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లే రైళ్లలో వలస కార్మికులు ఎక్కువ మంది ఉపాధి కోసం వెళ్లడం బిజెపి రాష్ట్ర ప్రభుత్వాల అసమర్ధతను తెలియజేస్తోంది.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ యోగి హత్రాస్ మరణాలకు బాధ్యత తన మీద, తన ప్రభుత్వం మీద, భోలే బాబా మీద పెట్టుకోకుండా ఇతరుల మీదకు నెట్టారు. ఇటువంటి పరిస్థితుల్లో న్యాయ విచారణ వలన తేలేది కూడా పెద్దగా ఏమీ ఉండదు. రాజ్యాంగబద్ధంగా పాలన చేస్తామని వాగ్దానం చేసి అధికార పీఠమెక్కిన నాయకులు రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన చేస్తూ...ప్రజలకు పేదరికాన్ని, కార్పొరేట్ కంపెనీలకు-ధనవంతులకు సంపదలను కట్టబెడుతున్నారు.

మూఢనమ్మకాలకు, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నవారిని, అభ్యుదయవాదులను, కవులను మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో సనాతన సంస్థకు చెందిన హిందూ మతోన్మాదులు హత్య చేశారు. ఈ విషయమై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చాక ఆ రాష్ట్రాలలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా చట్టాలు చేశారు. తమను తాము దేవుని రూపాలుగా ప్రచారం చేసుకుంటూ, తమ దగ్గర అతీంద్రియ శక్తులు ఉన్నాయని చెప్పటం, వాటిని ప్రచారం చెయ్యటం ఈ చట్టాల ప్రకారం నేరం. ఇటువంటి చట్టాలను దేశ వ్యాప్తంగా చేయాలి.

మన రాష్ట్రంలో కూడా బాబాలకు కొదవ లేదు. ఉత్తరాది రాష్ట్రాల స్థాయిలో కాకపోయినా ఇక్కడ కూడా అటువంటి ఘటనలు బయటపడుతున్నాయి. అనేక జిల్లాల్లో బాబాల అత్యాచారాలు బయటకొచ్చాయి. ఇప్పటికీ మాంత్రికులను, తంత్రాలను ఆశ్రయించేవారు ఉన్నారు. ఇక్కడ కూడా ప్రభుత్వాలు బాధ్యత తీసుకొని మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయించాలి. మన రాష్ట్రంలో కూడా పుష్కరాల సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాటలో ప్రాణ నష్టం జరిగింది. ప్రభుత్వంలో ఉన్నవారు కూడా ఈ నమ్మకాలకు పాదుకొల్పుతున్నారు. ప్రభుత్వంలో ఉన్న వారే పీఠాధిపతులను ప్రోత్సహించడం, యజ్ఞాలు, యాగాలను జరపడం చూస్తున్నాం.

పేద ప్రజలను, కార్మికులను చైతన్యపర్చి వారి హక్కుల సాధనకు ఆందోళన చేసే విధంగా ప్రజలను తయారు చేయాల్సిన బాధ్యత కార్మిక సంఘాలపై, ప్రజా సంఘాలపై ఉంది. ప్రజల్లో శాస్త్రీయతను ప్రచారం చేయడానికి కూడా ఈ సంఘాలు బాధ్యత తీసుకోవాలి. నమ్మకాలు ఉండటానికి, ఏదో ఒక మతాన్ని ఆచరించడానికి-మూఢ నమ్మకాల వైపు మరలడానికి మధ్య ఉన్న తేడాను గుర్తించేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలి.

/ వ్యాసకర్త సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు /

12, 13 తేదీల్లో సిపిఎం రాష్ట్ర విస్తృత సమావేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈ నెల 12, 13 తేదీల్లో సిపిఎం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని సుందరయ్య స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశాలకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఎంఎ బేబి ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 300కు పైగా ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో 30 మంది మహిళా ప్రతినిధులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై సమీక్ష, ప్రస్తుత రాజకీయ పరిస్థితి, రాష్ట్రంలో సిపిఎం స్వతంత్ర ప్రజా పునాదిని పెంచుకోవడం వంటి అజెండాలతోపాటు రాష్ట్ర పార్టీ భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించనున్నట్లు తెలిపారు.

అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

ప్రజాశక్తి-బత్తలపల్లి (శ్రీసత్యసాయి జిల్లా)

అప్పుల బాధతో మంగళవారం శ్రీసత్యసాయి జిల్లాలో మహిళా రైతు, అనకాపల్లి జిల్లాలో రైతు బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరు గ్రామానికి చెందిన శివలక్ష్మి (33) పంటల సాగు నిమిత్తం సుమారు రూ.5 లక్షల వరకు అప్పులు చేశారు. ఏటా పెట్టుబడులు పెట్టడమేగానీ దిగుబడులు రాకపోవడంతో అప్పులు తీర్చడం కష్టమైంది. ఈ నేపథ్యంలో శివలక్ష్మి భర్త బత్తినన్న పొలానికి వెళ్లిన సమయంలో ఇంట్లో పురుగుల మందు తాగారు. అపస్మారకస్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమెకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు.

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామానికి చెందిన రైతు మరిసా అప్పలనాయుడు (45) తనకున్న ఎకరం పొలంలో వ్యవసాయం చేస్తున్నారు. పంటల సాగు, వ్యక్తిగత అవసరాల నిమిత్తం అప్పులు చేశారు. కొద్ది రోజులుగా అప్పులు తీర్చాలని రుణ దాతలు ఒత్తిడి చేయడంతో తట్టుకోలేక మనస్తాపంతో పురుగుల మందు తాగారు. కుటుంబీకులు ఆయనను వెంటనే అనకాపల్లిలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

2026 నాటికి 'భోగాపురం' పనులు పూర్తి

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి-భోగాపురం (విజయనగరం జిల్లా)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, 2026 డిసెంబరునాటికి పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో చేపడుతున్న విమానాశ్రయ నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. విమానాశ్రయం పూర్తయితే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. ఆర్థికంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత ప్రభుత్వం ఎయిర్‌పోర్టు పనులను మొదలు పెట్టడంలో తీవ్ర జాప్యం చేసిందని విమర్శించారు. ఎయిర్‌పోర్టు పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 6 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని, ముఖ్యంగా ఈ ప్రాంతం నుంచి వలసలకు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం ఎయిర్‌పోర్టు నుంచి ఏడాదికి సుమారు 28 లక్షల మంది ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఈ ఎయిర్‌పోర్టు పూర్తయితే ఏడాదికి సుమారు 50 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. దాదాపు 60 లక్షల మంది ప్రయాణించేందుకు సరిపడే విధంగా టెర్మినల్స్, 3.8 కిలో మీటర్ల రన్‌వేను నిర్మిస్తున్నామని చెప్పారు. వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా, పూర్తి అంతర్జాతీయ ప్రమాణాలతో, సకల సౌకర్యాలతో ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం జరుగుతుందని వివరించారు. దేశంలోనే నంబర్ వన్ విమానాశ్రయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం పోర్టు వరకు సముద్ర తీరానికి సమాంతరంగా జాతీయ రహదారిని నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. దీని కోసం ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కూడా మాట్లాడామని చెప్పారు. దీనివల్ల ఉత్తరాంధ్ర ప్రాంతంలో పండే మామిడి, ఇతర వ్యవసాయ, ఆక్వా ఉత్పత్తులు, గ్రానైట్, ఇతర ఖనిజాలను సైతం సులువుగా ఎగుమతి చేసుకోవడానికి మార్గం సుగమమవుతుందని అన్నారు. ఎయిర్‌పోర్టు పనుల పరిశీలనకు ఈ నెల 11న సిఎం చంద్రబాబునాయుడు వస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, పూసపాటి అదితి గజపతిరాజు పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్‌లో ప్రమాదం

- బాయిలర్‌కు మరమ్మతులు చేస్తుండగా ఘటన
- ఇద్దరికి తీవ్ర గాయాలు



ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ఘటన మరువకముందే ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్‌టిటిపిఎస్)లో సోమవారం అర్ధరాత్రి మరో ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. సేకరించిన వివరాల ప్రకారం... ఇబ్రహీంపట్నంలోని ఎన్‌టిటిపిఎస్ ఐదో దశ ప్లాంట్‌లో బాయిలర్ నుంచి బూడిద బయటకు రాకుండా ఇరుక్కుపోవడంతో కార్మికులు మరమ్మతులు చేపట్టారు. అయితే ఒక్కసారిగా డోర్లు ఓపెన్ అవటంతో మంటలతో బూడిద కార్మికులపై పడింది. దీంతో జెపిఎ ఉద్యోగి చక్రధర్, కాంట్రాక్ట్ కార్మికుడు వేముల అప్పారావు శరీర భాగాలు 40 శాతం కాలిపోయాయి. వీరిని గొల్లపూడిలోని ఆంధ్రా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులను రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, వైద్య బీమా సర్వీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని సిఐటియు నేతలు పరామర్శించారు.

యూట్యూబర్ ప్రవీణ్‌పై కేసు నమోదు చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళలు, పిల్లలపై లైంగిక వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ హనుమంత్ ప్రవీణ్‌పై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డి రమాదేవి, బి ప్రభావతి కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. యూట్యూబర్ కామెడీ పేరిట సోషల్ మీడియా దృశ్యాలపై అసభ్య వ్యాఖ్యలు చేయడం, వాటిని ప్రసారం చేయడం నేరమని పేర్కొన్నారు. యూట్యూబర్‌తో పాటు అతని సహచరులపై ఫోక్సో, లైంగిక వేధింపుల కేసులు నమోదు చేసి, 3 నెలల్లో విచారణ పూర్తి చేయాలన్నారు. పసిపిల్లలపై అత్యాచారాలు, హత్యలను ప్రేరేపించే దృశ్యాలను అరికట్టే విధంగా సైబర్‌క్రైమ్ విభాగాన్ని పటిష్టం చేయాలని హోంశాఖ మంత్రి అనిత, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి రోజువారీ పర్యవేక్షించాలని కోరారు.

రీసర్వే గ్రామాల్లో ఆగిన రిజిస్ట్రేషన్లు

- నిలిచిన భూ అమ్మకాలు, కొనుగోళ్లు
- మూడు నెలలుగా ఇదే పరిస్థితి

ప్రజాశక్తి - చిలమత్తూరు (శ్రీసత్యసాయి జిల్లా)



గత ప్రభుత్వంలో రీసర్వే పూర్తయి ఎల్‌పిఎం (ల్యాండ్ పార్శిల్ మ్యాప్) నంబర్‌తో 1బి అడంగల్ అప్‌డేట్ అయిన రెవెన్యూ గ్రామాల్లో రిజిస్ట్రేషన్‌లు పూర్తిగా నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయకపోవడంతో మూడు నెలలుగా భూ అమ్మకాలు, కొనుగోళ్లు నిలిచిపోయాయి. సార్వత్రిక ఎన్నికలకు మూడు నెలల క్రితం రీసర్వే పూర్తయిన గ్రామాలకు ఎల్‌పిఎం నంబర్‌లతో వెబ్‌ల్యాండ్ అప్‌డేట్ చేశారు. దీనికి అనుగుణంగా రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌ని డిజైన్ చేయలేదు. ఎన్నికల ప్రక్రియ మొదలవ్వడంతో ప్రభుత్వం ఇందుకు చర్యలు తీసుకోలేదు. తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను పూర్తిగా రద్దు చేసింది. దీంతో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూముల అమ్మకాలు, కొనుగోలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయాయి.

ఎల్ పిఎం నెంబర్‌లు కొనసాగుతాయా..? రద్దు చేస్తారా..?

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌లో భాగంగా అమలులోకి వచ్చిన ఎల్‌పిఎం నంబర్‌లు అలాగే ఉంటాయా? రీసర్వేనే రద్దు చేస్తారా.? అన్న అయోమయం రైతుల్లో నెలకొంది. వెబ్‌ల్యాండ్‌లో ఎల్‌పిఎం నంబర్‌ను తొలిగించి సర్వే నంబర్ నమోదు చేయాలి. లేకంటే ఎల్‌పిఎం నంబర్‌పై రిజిస్ట్రేషన్ అయ్యేలా రిజిస్ట్రేషన్ సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాలి. ఈ రెండింటిలో ప్రభుత్వం ఏ చర్యలూ చేపట్టకపోవడంతో క్రయ విక్రయదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలా కాకుండా రీసర్వే జరిగిన రెవెన్యూ పొలాలకు ఒకలా.. మిగిలిన వాటికి మరోలా రిజిస్ట్రేషన్ పక్రియను మార్చడం సాంకేతికంగా చాలా కష్టతరం. ప్రస్తుతం పాత విధానంలో ఉన్న సర్వే నంబర్‌లు రిజిస్ట్రేషన్ అవుతున్నా, రీసర్వే జరిగిన రెవెన్యూ పొలాలు మాత్రం రిజిస్ట్రేషన్ కావడం లేదు.

రిజిస్ట్రేషన్ కాని రెవెన్యూ గ్రామాలు

శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల పరిధిలోని దేమకేతేపల్లి, ఎర్రసింగేపల్లి, యగ్నిశెట్టిపల్లి, నరేముద్దేపల్లి, మర్రిమాకులపల్లి, సుబ్బరావుపేట రెవెన్యూ గ్రామాల్లో రిజిస్ట్రేషన్‌లు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ మండలంలో మాదిరిగానే దాదాపు రాష్ట్రంలో రీ సర్వే చేసిన అన్ని గ్రామాల్లోనూ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆటంకాలు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. ల్యాండ్ టైటిల్‌లింగ్ యాక్ట్‌ను ఎలాగో రద్దు చేశారు కాబట్టి పాత పద్ధతిలో వెబ్‌ల్యాండ్‌ను అప్‌డేట్ చేసి యథావిధిగా క్రయవిక్రయాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలోనే పరిష్కారం

శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు, లేపాక్షి, గోరంట్ల పరిధిలో రీసర్వే పూర్తయిన 14 రెవెన్యూ గ్రామాల్లో రిజిస్ట్రేషన్లు కావడం లేదు. సర్వే నంబర్‌కు బదులు ఎల్‌పిఎం నంబర్‌లు అప్‌డేట్ అయినప్పటి నుంచి ఈ సమస్య ఉంది. సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే సమస్య పరిష్కారమవుతుంది.

\- సబ్ రిజిస్టర్ వెంకట నారాయణ

శ్రీశైలానికి ఎమ్మెల్యే శ్రీధర్ పాదయాత్ర

ప్రజాశక్తి-పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితే ప్రకాశం జిల్లా దోర్నాల నుంచి శ్రీశైలం వరకు పాదయాత్రగా వచ్చి మొక్కు తీర్చుకుంటానని కడప జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్ మొక్కుకున్నారు. ఈ క్రమంలో తాను అనుకున్నది జరగడంతో మంగళవారం దోర్నాల వచ్చారు. ముందుగా అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి, శ్రీశైలానికి పాదయాత్ర ప్రారంభించారు.

రైతాంగాన్ని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం : హోం మంత్రి అనిత

ప్రజాశక్తి - అనకాపల్లి



పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌ను పరిశీలిస్తున్న మంత్రి అనిత

పోలవరాన్ని పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం దార్లపూడి సమీపంలోని పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌ను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి విశాఖ జిల్లాలో పర్యటించి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌ను పరిశీలిస్తారన్నారు. పోలవరం ప్రాజెక్టు త్వరలోనే పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం విశాఖ ఎయిర్ పోర్టు నుంచి సిఎం హెలీకాప్టర్‌లో దార్లపూడి చేరుకుంటారని, అనంతరం భోగాపురం ఎయిర్ పోర్టు పనులను పరిశీలిస్తారని తెలిపారు. తదుపరి విశాఖపట్నం చేరుకుని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలోనూ అనిత పాల్గొన్నారు.

హోదా సాధనకు అఖిలపక్షం ఏర్పాటు చేయాలి : కె రామకృష్ణ

ప్రజాశక్తి - కాకినాడ

ప్రత్యేక హోదాను సాధించేందుకు ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. కాకినాడలో నిర్వహిస్తున్న ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఇటీవల రాజమహేంద్రవరంలో బిజెపి నిర్వహించిన రాష్ట్ర సదస్సులో పురందేశ్వరి చెప్పడాన్ని ఎద్దేవా చేశారు. 2014లో రాష్ట్రం విడిపోయిన తర్వాత ఏర్పడ్డ డబుల్ ఇంజిన్ సర్కార్ అప్పుడు కూడా ఏమీ చేయలేకపోయిందని, ఇప్పుడు మళ్లీ ఏదో చేస్తామని ప్రగల్భాలు పలకడం రాష్ట్ర ప్రజలను మోసం చేయటమేనన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ప్రత్యేక హోదాతోనే సాధ్యమన్నారు. బీహార్ అసెంబ్లీలో ప్రత్యేక హోదా కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, ఆ దిశగా ఆంధ్రప్రదేశ్ కూడా తీర్మానం చేసి కేంద్రాన్ని కోరాలని సూచించారు. ఈ సమావేశంలో తాటిపాక మధు, కామిరెడ్డి బోడకొండ, టి ప్రసాద్ పాల్గొన్నారు.

20 ఏళ్ల కనిష్టానికి పెట్టుబడులు

- కార్పొరేట్ల వ్యయాల్లో మందగమనం
- బాండ్ల జారీలోనూ తగ్గుదల



న్యూఢిల్లీ : భారత్‌లో పెట్టుబడులు 20 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. అధిక ధరలతో ప్రజల్లో కొనుగోలు శక్తి హరించుకుపోవడంతో వస్తువులకు డిమాండ్ తగ్గింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో నూతన పెట్టుబడి ప్రణాళికలు రూ.44,300 కోట్లకు పరిమితమయ్యాయి. కార్పొరేట్ల వ్యయాలు 20 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయని ది హిందూ ఓ కథనంలో తెలిపింది.

భారత్‌లోని గత రెండు సాధారణ ఎన్నికలు జరిగిన సమయం 2014-15, 2019-20 మొదటి త్రైమాసికంలోని కొత్త పెట్టుబడుల ప్రణాళికలతో పోల్చితే కార్పొరేట్ల వ్యయాలు భారీగా తగ్గాయి. రూ. 2014-15 తొలి త్రైమాసికంలో కొత్త పెట్టుబడులు 2.9 లక్షల కోట్లుగా ఉండగా.. 2019-20లో ఇదే కాలానికి రూ. 2.1 లక్షల కోట్లకు తగ్గాయి. 2023-24 క్యూ1లో కొత్త పెట్టుబడులు రూ.7.9 లక్షల కోట్లుగా చోటు చేసుకున్నాయి.

2024-25 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో సాధారణంగా తక్కువ పెట్టుబడి ప్రకటనలు ఉన్నాయని.. ఇది చాలా తక్కువని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) డేటా ఆధారంగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక పరిశోధన విభాగం ఒక నోట్‌లో తెలిపింది. గతంలో ఎన్నికలు జరిగినప్పుడు ఈ ధోరణి ఎప్పుడూ లేదని పేర్కొంది. గత రెండేళ్లలో అధిక పెట్టుబడి ప్రకటనలు కూడా మందగమనానికి మరొక కారణమని పేర్కొంది.

2023-24 క్యూ1లో రూ.2.86 లక్షల కోట్ల కార్పొరేట్ల బాండ్లు జారీ చేయగా.. గడిచిన తొలి త్రైమాసికంలో రూ.1.73 లక్షల కోట్లకు తగ్గాయి. 2024 ఏప్రిల్ 1 నుంచి జూన్ 14 మధ్య బ్యాంక్‌ల రుణాల జారీ రూ.2.78 లక్షల కోట్లకు తగ్గింది. గతేడాది ఇదే కాలంలో రూ.3.78 లక్షల కోట్ల రుణాల జారీ నమోదయ్యింది. దేశంలో పెట్టుబడులు పడిపోవడం మందగమనానికి ప్రధాన సంకేతం. దీంతో నిరుద్యోగం మరింత ఎగిసే ప్రమాదం ఉంది.

మూడు గంటల్లో పరిష్కారం

- అన్నదాత అవస్థ చూసిన చలించిన మంత్రి గొట్టిపాటి



విద్యుత్ తీగలను సరిచేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-అద్దంకి

కడప జిల్లా ఖాజీపేట మండలం నాగసానిపల్లెలో అబ్బయ్య అనే రైతు సమస్యను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి వచ్చిన మూడు గంటల్లోనే పరిష్కారమైంది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో తన పొలంలో దుక్కు దున్నుకోవాలని రైతు భావించారు. అయితే ఆయన పొలంలోని విద్యుత్ తీగలు నేలను తాకుతుండడంతో పనులు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాలేదు. దీంతో చేసేదేమీ లేక కర్రల సాయంతో విద్యుత్ తీగలను రైతు కుటుంబసభ్యులు పట్టుకునేవారు. ఇందుకు సంబంధించిన ఫొటో మంత్రి దృష్టికి వచ్చింది. యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. దీంతో మూడు గంటల్లోనే సమస్య పరిష్కారమైంది. ఈ సందర్భంగా మంత్రికి రైతు కృతజ్ఞతలు తెలిపారు.

విధుల్లోకి తీసుకోవాలని రాక్ సిరామిక్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ



కాకినాడ కలెక్టరేట్ వద్ద కార్మికుల ధర్నా

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాకినాడ కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రాక్ సిరామిక్స్ కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని నినాదాలు చేశారు. అనంతరం రాక్ సిరామిక్స్ టైల్స్ పరిశ్రమలో అకారణంగా తొలగించిన 24 మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ షాన్ మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ మాట్లాడుతూ.. ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా 18 ఏళ్లుగా పని చేస్తున్న 24 మంది పర్మినెంట్ కార్మికులను పరిశ్రమ యాజమాన్యం అకారణంగా తొలగించిందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిన కార్మిక శాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పరిశ్రమ నష్టాల్లో ఉందని యాజమాన్యం చెబుతోందని, షేర్ మార్కెట్లో వాటాదారులకు మాత్రం లాభాలను పంచుతోందని మండిపడ్డారు. 85 రోజులుగా పరిశ్రమ గేటు ముందు ఆందోళన చేస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడం అన్యాయన్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం, రాక్ యాజమాన్యం కార్మికుల సమస్యను పరిష్కరించకపోతే కుటుంబాలతో సహా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, రాక్ సిరామిక్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

'ఉచిత ఇసుక' మోసపూరితం : టిజెఆర్ సుధాకర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు.. తెలుగుదేశం పార్టీ నేతలకు దోచిపెట్టేందుకే ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చారని వైసిపి మాజీ ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో టన్నుకు ఏ రేట్‌కు ఇసుక లభ్యమయ్యేదో అదే రేట్‌కు ఇప్పుడు ఇస్తూ ఉచిత ఇసుక అంటూ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ప్రతియేటా ఇసుక అమ్మకాల ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.750 కోట్లు జమయ్యేదని, ఇప్పుడు ఆ డబ్బు ఎక్కడికి పోతుందని ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లన్నింటిలో రేట్లతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఫ్లెక్సీల్లో టిడిపి ప్రభుత్వం చెబుతున్న ధర, తమ ప్రభుత్వం ఇచ్చిన ధర దాదాపు ఒకటిగానే వుందని అన్నారు. ఉచిత ఇసుక అంశంలో రాష్ట్ర ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారని విమర్శించారు.

పతంజలి 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేత

న్యూఢిల్లీ : ప్రముఖ కార్పొరేట్, యోగా గురు రామ్‌దేవ్ బాబాకు చెందిన పతంజలి గ్రూపు 14 రకాల ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేసినట్లు స్పష్టం చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే ఉత్పత్తుల ప్రకటనలపై ఆ సంస్థపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయమై పతాంజలి గ్రూపునపై ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా.. తమ సంస్థకు చెందిన తయారీ లైసెన్స్ రద్దు అయిన 14 రకాల ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేశామని పతంజలి ఆయుర్వేద బుధవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఆ ఉత్పత్తులను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా ఉన్న తమ ఫ్రాంచైజీ స్టోర్లను ఆదేశించినట్లు పేర్కొంది. అలాగే వాటికి సంబంధించిన ప్రకటనలను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది.

తగ్గిన ట్రక్ అద్దెలు :శ్రీరామ్ మొబిలిటీ రిపోర్ట్

హైదరాబాద్ : ప్రస్తుత ఏడాది జూన్‌లో దేశంలోని పలు కీలక రూట్లలో ట్రక్కు అద్దెలు తగ్గాయని, మరికొన్ని చోట్ల యథాతథంగా నమోదయ్యాయని శ్రీరామ్ మొబిలిటీ బులిటెన్‌లో పేర్కొంది. ముంబయి-కోల్‌కత్తా, బెంగళూరు-ముంబయి రూట్లలో ట్రక్కు అద్దెలు వరుసగా 2.6 శాతం, 1.6 శాతం చొప్పున తగ్గాయని తెలిపింది. మరోవైపు వాడేసిన వాణిజ్య ట్రక్ ధరల్లో పెరుగుదల చోటు చేసుకుందని తెలిపింది. ఏడాదికేడాదితో పోల్చితే 31-36 టన్నుల విభాగంలో 43 శాతం, 1.5-2 టన్నుల విభాగంలో 38 శాతం పెరుగుదల నమోదయ్యిందని వెల్లడించింది.

పేటియంలో మళ్లీ చైనా పెట్టుబడులు..!

న్యూఢిల్లీ : ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటియం పేమెంట్స్ విభాగంలో మళ్లీ చైనా సంస్థలు పెట్టుబడులు పెట్టనున్నాయని రిపోర్టులు వస్తున్నాయి. ఇందుకు ప్రభుత్వ ప్యానెల్ ఆమోదం తెలుపనుందని తెలుస్తోంది. పేటియం పేమెంట్‌లో రూ.50 కోట్లు (6 మిలియన్ డాలర్లు) పెట్టుబడులకు పొరుగు దేశంలోని ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన వారు పేర్కొన్నట్లు రాయిటర్స్ తెలిపింది. దీనికి ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి క్లియరెన్స్ లభించాల్సి ఉందన్నారు. 2020లో ఇరు దేశాల మధ్య జరిగిన సరిహద్దు ఘర్షణ తర్వాత చైనా సంస్థల వ్యాపారాలపై భారత్ ఆంక్షలు విధించింది. మరోవైపు నిబంధనలు అతిక్రమించిన పేటియం పేమెంట్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ చర్యలు తీసుకోవడంతో ఆ సంస్థ ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలోకి జారుకుంది. దీంతో పెట్టుబడుల కోసం మళ్లీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.

'నీట్' కేసులో మరో ఇద్దరి అరెస్టు

న్యూఢిల్లీ : నీట్-యుజి పేపర్ లీక్‌తో సంబంధం ఉందనే ఆరోపణలతో పాట్నాలో మరో ఇద్దరిని సిబిఐ అరెస్టు చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకూ అరెస్టు చేసిన వారి సంఖ్య 11కు చేరుకుందని అధికారులు మంగళవారం వెల్లడించారు. పాట్నాలోని నలందకు చెందిన నీట్-యుజి అభ్యర్థి సన్నీ, గయలోని మరో అభ్యర్థి తండ్రి రంజిత్ కుమార్‌ను సిబిఐ తాజాగా అరెస్టు చేసింది. నీట్ యుజి పేపర్ లీక్ కేసును సిబిఐ విచారిస్తున్న సంగతి తెలిసిందే. బీహార్‌లోనే ఎనిమిది మందిని సిబిఐ అరెస్టు చేసింది. గుజరాత్‌లో ఇద్దర్ని, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఒక్కర్ని సిబిఐ అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో ఇప్పటి వరకూ ఆరు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసింది. ఈ ఏడాది మే 5న దేశవిదేశాల్లోని 571 నగరాల్లోని 4,750 పరీక్షా కేంద్రాల్లో ఈ నీట్-యుజి పరీక్ష నిర్వహించారు. 23 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు.

కేజ్రీవాల్‌పై ఏడో సప్లిమెంటరీ చార్జ్‌షీట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌ను ఢిల్లీ ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. లిక్కర్ కేసులో ఇడి ఏడో సప్లిమెంటరీ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. తాజా చార్జ్‌షీట్‌లో కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీలపై ఇడి అభియోగాలు మోపింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. మరోవైపు తనను సిబిఐ అరెస్టు చేయటం, మూడు రోజుల కస్టడీకి తీసుకోవటంపై అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీంతోపాటు ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈ రెండు పిపటిషన్లపై జులై 17న విచారణ జరగనుంది.

కాల్పుల విరమణ పై చర్చల పునరుద్ధరణ

నేడు దోహాలో, రేపు కైరోలో

కైరో: గాజాలో కాల్పుల విరమణపై చర్చలు బుధవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. అమెరికా గూఢచారి సంస్థ సిఐఎ డైరెక్టర్ విలియమ్ బర్న్స్‌తో సమావేశం అనంతరం ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ అల్ ఫతా శిశి ఒక ప్రకటన చేస్తూ, దోహాలో బుధవారం, కైరలో గురువారం రెండు విడతలుగా ఈ చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈజిప్టు భద్రతా శాఖకు చెందిన ప్రతినిధి బృందం ఖతార్ రాజధాని దోహాకు ముందుగానే చేరుకుంది. హమాస్, ఇజ్రాయిల్ మధ్య ఏకీభావం ఉన్న అంశాలేమిటి, కాల్పుల విరమణ సాధ్యం కావడానికి అనువైన భూమికను తయారు చేసేందుకు ఈ బృందం యత్నిస్తుంది. చాలా అంశాలపై ఏకీభావం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒప్పందం తరువాత కూడా సైనిక చర్య కొనసాగించేందుకు అనుమతించాలన్న ప్రతిపాదనను ఈజిప్టు అధ్యక్షుడు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. గాజా సంఘర్షణ మరిన్ని ప్రాంతాలకు విస్తరించకుండా చూడడం చాలా ముఖ్యమని ఈజిప్టు నేత అన్నారు.

అమెరికాలో భగ్గుమంటున్న గుడ్డు ధర

శాక్రమెంటో : కోళ్లకు బర్డ్‌ఫ్లూ విజృంభణ, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మధ్య అమెరికాలో గుడ్డు ధరలు భగ్గుమంటున్నాయి. గతవారంలో మూడు డాలర్లగా ఉన్న గుడ్డు ధర ప్రస్తుతం నాలుగు డాలర్లకు చేరుకోవడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో గుడ్ల తలసరి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ప్రజలు కొనుగోలు చేసే కిరాణా వస్తువుల్లో గుడ్లు ప్రధానమైనవి. అమెరికా బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ తాజా డేటాను ఉదహరిస్తూ ఫోర్బ్స్ ప్రచురించిన నివేదిక ప్రకారం ఈ ఏడాది ప్రారంభం నుంచి గుడ్లు, పాలకూర ధరల పెరుగుదల్లో గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. వినియోగదారుల ధరల సూచీ డేటా ప్రకారం గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది మే వరకూ గుడ్ల ధరలు 10 శాతం పెరిగాయి. 2023 త్రైమాసికం నుంచి బర్డ్‌ఫ్లూగా పిలిచే హైలీ పాథోజెనిక్ ఏవియస్ ఇన్‌ఫ్లుఎంజా (హెచ్‌పిఎఐ) కారణంగా సుమారు రెండు కోట్ల కోళ్లు మరణించాయి.

భోల్‌బాబా పేరే లేదు!

- నిర్వాహకులు, స్థానిక అధికారులే బాధ్యులు
- హథ్రాస్ తొక్కిసలాటపై సిట్ నివేదిక
- ఆరుగురు అధికారుల సస్పెన్షన్



బోలేబాబా ఆధ్వర్యాన హత్రాస్‌లో నిర్వహించిన సత్సంగ్‌కు హాజరు కావాలని కోరుతూ రహదారులపై వెలిసిన బ్యానర్

లక్నో : హథ్రాస్‌లో జరిగిన తొక్కిసలాటపై విచారణ జరిపిన ఇద్దరు సభ్యుల సిట్ బృందం మంగళవారం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ ఘటనకు సత్సంగ్ నిర్వాహకులు, స్థానిక పోలీసు, ఇతర అధికారులను బాధ్యులుగా తేల్చింది. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు అధికారులు... సికంద్రారావు సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ రవీంద్ర కుమార్, సర్కిల్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, తహసీల్దార్ సుశీల్ కుమార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆశిష్ కుమార్, ఇద్దరు స్థానిక పోలీస్ ఔట్‌పోస్ట్ ఇన్‌ఛార్జ్ అధికారులు కచోరా మన్వీర్ సింగ్, పోరా బ్రిజేష్ పాండేలను సస్పెండ్ చేసింది. 855 పేజీలతో కూడిన సిట్ నివేదికలో సూరజ్ పాల్‌గా పిలవబడే తాంత్రికవేత్త భోలే బాబా (నారాయణ్ సకార్ హరి) పేరు లేకపోవడం గమనార్హం. అసలు సత్సంగ్‌ను ఏర్పాటు చేసింది భోలే బాబాయే. ఆయన పాదధూళితో పుణ్యం వస్తుందంటూ విపరీతంగా ప్రచారం చేసింది ఆయన అనుచరగణం. ఆ మాటలు అమాయకంగా నమ్మడంతో జరిగిన తొక్కిసలాటలోనే 121 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సిట్ అధికారులు ఈ నెల 2, 3, 5 తేదీలలో తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. విచారణ సందర్భంగా ప్రభుత్వ, పోలీసు అధికారులు సహా 125 మంది స్టేట్‌మెంట్లను సిట్ నమోదు చేసింది. వివిధ పత్రికలలో వచ్చిన వార్తలు, కథనాలను, ఘటనా స్థలంలో తీసిన వీడియోలు, ఫొటోలు, వీడియో క్లిప్పింగులను పరిశీలించింది. ఘటన వెనుక కుట్రకోణం ఉండవచ్చునన్న అనుమానాలను సిట్ తోసిపుచ్చలేదు. ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడింది. సత్సంగ్ కార్యక్రమాన్ని అధికారులు తేలికగా తీసుకున్నారని, సీనియర్లకు సమాచారం కూడా ఇవ్వలేదని తెలిపింది. సంఘటనా స్థలాన్ని సందర్శించకుండానే సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ ప్రార్థనా సమావేశానికి అనుమతి ఇచ్చారని పేర్కొంది.

భారీ స్థాయిలో ప్రజలను ఆహ్వానించిన నిర్వాహకులు అందుకనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయలేదని, స్థానిక అధికారులు విధించిన షరతులను కూడా పాటించలేదని సిట్ తేల్చింది. నిర్వాహక కమిటీతో సంబంధమున్న వారు గందరగోళానికి కారకులయ్యారని తెలిపింది. ఎలాంటి భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో ప్రార్థనలు చేసే వారు, ప్రజలు కలిసిపోయారని, భారీ సంఖ్యలో ప్రజలు వచ్చినప్పటికీ ఎలాంటి బారికేడ్లు ఏర్పాటు చేయలేదని వివరించింది. సంఘటన జరిగిన వెంటనే నిర్వాహక కమిటీ సభ్యులు అక్కడి నుంచి పరారయ్యారని సిట్ తన నివేదికలో తెలియజేసింది.


కోల్‌కతా ప్రమోద్‌దాస్ గుప్తా భవన్‌లో రక్తదానం చేస్తున్న దృశ్యం

జ్యోతిబసు జయంతి సందర్భంగా

స్వచ్ఛంద రక్తదాన శిబిరం

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం అగ్రనేత జ్యోతిబసు 111వ జయంతి సందర్భంగా ఆయనకు దేశవ్యాప్తంగా ఘనంగా నివాళులర్పించారు. పశ్చిమ బెంగాల్‌లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కోల్‌కతాలోని ప్రమోద్‌దాస్ గుప్తా భవన్‌లో మంగళవారం పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లెఫ్ట్ ఫ్రంట్ ఛైర్మన్ బిమన్‌బసు, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీం, పొలిట్‌బ్యూరో సభ్యులు రామచంద్రడోమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి లేకుండా చేయడమే మోడీ లక్ష్యం : ఖర్గే

న్యూఢిల్లీ : యువతకు ఉపాధి లేకుండా చేయడమే మోడీ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. నిరుద్యోగంపై వెలువడిన పలు సర్వేలను ఉదహరిస్తూ బిజెపిపై ఆయన మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా కోట్లాది మంది యువకుల కలలను చిన్నాభిన్నం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. దేశంలో ప్రస్తుత నిరుద్యోగ రేటు 9.2 శాతానికి చేరిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) నివేదిక పేర్కొంది. ఐఎల్ఒ నివేదిక ప్రకారం.. దేశంలోని నిరుద్యోగుల్లో 83 శాతం యువత ఉన్నారు. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం.. 2012-2019 మధ్య సుమారు 7 కోట్ల మంది యువత శ్రామిక శక్తిలో చేరారని, ఉపాధిలో సున్నా వృద్ధి -0.01 మాత్రమేనని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని 25 ఏళ్లలోపు గ్రాడ్యుయేట్లలో 42.3 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని ఖర్గే 2023 అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీ నివేదికను ప్రస్తావించారు. భారతదేశంలో ఏడాదికి 1.2 కోట్ల ఉద్యోగాలు అవసరం. 7 శాతం జిడిపి వృద్ధి కూడా యువతకు తగినంతగా ఉద్యోగాలను సృష్టించదని, మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో సగటున 5.8 శాతం జిడిపి వృద్ధి రేటు మాత్రమే సాధించిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేదా ప్రైవేట్ సెక్టార్, స్వయం ఉపాధి లేదా అసంఘటిత రంగం ఏదైనా మోడీ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉపాధి లేకుండా చేయడమేనని ఖర్గే విమర్శించారు.

కావాలనే ఆహారానికి అడ్డంకులు

- దాడుల్లో మరో 29 మంది మృతి
- కాల్పుల విరమణ జరగాల్సిందే
- 56శాతం మంది ఇజ్రాయిలీల మనోగతం



పాలస్తీనాకు అనుకూలంగా టెల్ అవీవ్‌లో ప్రదర్శనలు చేస్తున్న ఇజ్రాయిలీలు

గాజా : ఇజ్రాయిల్ దాడులను ఎదుర్కొంటూ దిక్కుతోచని స్థితిలో పడిన గాజా ప్రజలకు ఆహారం, మానవతా సాయం అందకుండా చేయడం ఘోరమైన నేరమని హమాస్ వ్యాఖ్యానించింది. ఇప్పటికి 64 రోజుల నుండి గాజా తీర ప్రాంతంలోకి ఎలాంటి సాయం అనుమతించలేదని హమాస్ పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. బలవంతంగా ఆకలి చావులకు గురి చేయాలన్నది ఇజ్రాయిల్ యుద్ధ లక్ష్యంగా వుందని విమర్శించింది. కరేమ్ షాలమ్ సరిహద్దు క్రాసింగ్ వద్ద సహాయాన్ని ఇజ్రాయిల్ సెటిలర్లు ధ్వంసం చేసి, దగ్ధం చేశారని, అది పాలస్తీనియన్లకు చేరకుండా అడ్డుకోవాలన్నదే వారి వ్యూహమని హమాస్ ప్రకటన పేర్కొంది. అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ ప్రభుత్వం అనుసరిస్తున్న క్రిమినల్ విధాన ఫలితమే గాజాలో... ముఖ్యంగా ఉత్తర ప్రాంతంలో పెరుగుతున్న ఆహార సంక్షోభమని ఆ ప్రకటన విమర్శించింది.

29మంది మృతి

నుస్రత్ శరణార్థ శిబిరంలో తెల్లవారుజామున జరిగిన దాడిలో 17మంది మరణించారని గాజా మీడియా కార్యాలయం పేర్కొంది. తొలుత ఏడుగురే మరణించారని భావించినా, తర్వాత ఆ సంఖ్యను సవరిస్తూ ప్రకటన చేసింది. మృతుల్లో 14మంది మహిళలు, పిల్లలు వున్నారని తెలిపింది. దీంతో కేవలం కొద్ది గంటల వ్యవధిలో సెంట్రల్ గాజాలో మరణించిన వారి సంఖ్య 29కి చేరింది. బుర్జి శరణార్థ శిబిరంపై జరిగిన మరో దాడిలో ఐదుగురు పిల్లలతో సహా 9మంది మరణించారు. పిల్లలు వీధిలో ఆడుకుంటుండగా జరిగిన బాంబు దాడిలో వారు ప్రాణాలు కోల్పోయారు. సెంట్రల్ గాజాలోని నుస్రత్ శిబిరంలో గల స్కూలు సముదాయంపై తమ యుద్ధ విమానాలు దాడి చేశాయని ఇజ్రాయిల్ మిలటరీ తెలిపింది. ఈ ఊచకోత, హత్యలు ఇలానే కొనసాగితే విపత్కర పర్యవసానాలు వుంటాయని హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియె హెచ్చరించారు. ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడుల్లో 38,243మంది మరణించగా, 88,243మంది గాయపడ్డారు.

కాల్పుల విరమణ జరగాలి

బందీలందరినీ విడుదల చేసి, సమగ్రంగా కాల్పుల విరమణకు ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా యుద్ధానికి స్వస్తి పలకాలని మెజారిటీ ఇజ్రాయిలీలు అంటే 56 శాతంమంది అభిప్రాయపడుతున్నారు. గాజా నుండి ఇజ్రాయిల్ బలగాలు పూర్తిగా వైదొలగాలని కోరుతున్నారు. ఇజ్రాయిల్ డెమొక్రసీ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రస్తుత తరహాలోనే యుద్ధాన్ని కొనసాగించడం సరైదని పది శాతం మంది అభిప్రాయపడ్డారు. మరో పది శాతం మంది ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు.

నేటి నుండి అమెరికాలో

నాటో యుద్ధ సదస్సు


వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆధ్వర్యంలో బుధవారం నుండి మూడు రోజుల పాటు నాటో యుద్ధ సదస్సు వాషింగ్టన్‌లో జరగనున్న నేపథ్యంలో వైట్ హౌస్‌కు నిరసన సెగ గట్టిగానే తగిలింది. ఈ సదస్సులో ప్రత్యేకించి ఉక్రెయిన్‌పై తమ ఆలోచనలను నాటో కూటమి చర్చించనుంది. రష్యాను బలహీనపరిచేంతవరకు యుద్ధం కొనసాగించాలని నాటో భావిస్తోంది. చర్చలకు వెళ్లరాదని నాటో ఇప్పటికే ఉక్రెయిన్‌ను ఆదేశించింది. నాటో యుద్ధాలకు వ్యతిరేకంగా సదస్సుకు రెండు మూడు రోజుల ముందు నుంచే నిరసనల తాకిడి మొదలైంది. వాషింగ్టన్‌లోని వైట్ హౌస్ ఎదుట ప్రదర్శనలు చూస్తుంటే ఉక్రెయిన్ యుద్ధం పట్ల, ఇంకా అనేక ఇతర అంశాల పట్ల ప్రజాభిప్రాయం ఎలా వుందో స్పష్టం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధానికి స్వస్తి చెప్పేందుకు తక్షణమే చర్చలు జరగాలని 68శాతం మంది అమెరికన్లు కోరుకుంటున్నారని ఇటీవలే ఎకనామిస్ట్ పోల్‌లో వెల్లడైంది. నాటో 75వ వార్షికోత్సవం పేరుతో కూటమి సమావేశాలు జరుపుతున్నప్పటికీ వారి అసలు లక్ష్యం ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని కొనసాగించేలా చూడడమే. ఈ పరిస్థితుల్లో ఆదివారం వాషింగ్టన్ డిసిలో రోజంతా నిరసనలు, ఆందోళనలు కొనసాగగా, సోమవారం వైట్‌హౌస్ ఎదుట జరిగాయి. వివిధ గ్రూపులకు చెందినవారు ఈ నిరసనల్లో పాల్గొన్నారు. గురువారం మధ్యాహ్నం ఉక్రెయిన్‌పై సమావేశం వుంటుందని దీనికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా హాజరవుతారని జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బే వైట్‌హౌస్ పత్రికా సమావేశంలో తెలియజేశారు. ఉక్రెయిన్‌కు మద్దతును, సాయాన్ని పెంచడానికి ఈ వారాంతంలో నాటో కూటమి దేశాలు పలు ప్రకటనలు చేస్తాయని కిర్బే తెలిపారు.



వైట్‌హౌస్ ఎదుట నిరసనల సెగ

పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అరికట్టాలి

- ఫరూక్ అబ్దుల్లా



పూంఛ్ (జమ్మూ అండ్ కాశ్మీర్) : పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అరికట్టాలని జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా కోరారు. కాశ్మీర్లోని కథువా జిల్లాలో సోమవారం జరిగిన ఉగ్రవాదుల దాడిలో ఐదుగురు సైనికులు మరణించగా, పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను ఫరూక్ అబ్దుల్లా ఖండించారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఉగ్రవాదం ఎవరికీ సహాయం చేయదు. మన పొరుగు దేశం (పాకిస్తాన్) ఉగ్రవాదులను సరిహద్దు దాటి పంపడం ద్వారా మార్పు తీసుకువస్తుందని భావిస్తే అది ఎప్పటికీ జరగదు. ఈరోజు జరిగిన ఉగ్రదాడిలో ఐదుగురు సైనికులు ప్రాణాలర్పించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇలాంటప్పుడు ఇరుదేశాల మధ్య ఉన్న సరిహద్దు సమస్య ఎలా పరిష్కారమవుతుంది? దయచేసి ఈ ఉగ్రవాదాన్ని ఆపండి. ఉగ్రవాదమనేది ప్రపంచంలో ఎక్కడైనా ఖండించబడుతుంది. నేడు ప్రపంచంలో ఏ దేశం కూడా ఉగ్రవాదాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. మీరు (పాకిస్తాన్) ఉగ్రవాదానికి పాల్పడడం ద్వారా ఏమి సాధిస్తున్నారు? ఉగ్రవాదం వల్ల మరణించిన సైనికుల కుటుంబాలు నేడు శోక సంద్రంలో మునిగాయి.' అని ఆయన అన్నారు. ఉగ్రవాదాన్ని అరికట్టడానికి ఇరు దేశాలు చర్చిస్తాయా అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఫరూక్ 'ఉగ్రవాదం ఆగిపోయినప్పుడే చర్చలు జరుగుతాయి. మేము కూడా చర్చలకు సానుకూలంగా ఉన్నాము. ఇరు దేశాల మధ్య కచ్చితంగా చర్చలు జరగాలి. కాకపోతే అంతకంటే ముందు పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి' అని అన్నారు.

ఆర్ఎస్ఎస్ అడుగుల్లోనే మమత

- సిపిఎం పశ్చిమ బెంగాల్ కార్యదర్శి సలీంపై కేసు

కోల్‌కతా : ఆర్ఎస్ఎస్ ప్లేబుక్‌లోని అధ్యాయాలనే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టిఎంసి అధినేత మమతా బెనర్జీ అనుసరిస్తున్నారని, ఆమె ఆదేశాల మేరకే తనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఆ రాష్ట్ర సిపిఎం కార్యదర్శి మహ్మద్ సలీం విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న 'రాజకీయ గూండాయిజం' సమస్యను లేవనెత్తినందుకే తనపై కేసు నమోదు చేశారని తెలిపారు. 'గుజరాత్ అల్లర్ల కేసులో నరేంద్రమోడీ, అమిత్ షా ఉపయోగించిన పద్ధతినే మమతా బెనర్జీ అమలు చేస్తున్నారు. తీస్తా సెతల్వాద్‌పై కేసు పెట్టాలని బెస్ట్ బేకరీ కేసులోని బాధితులు యాస్మిన్ బానో షేక్, జహీరా షేక్‌ల్ని పోలీసులు బలవంతపెట్టారు' అని సలీం గుర్తు చేశారు. 'ముఖ్యమంత్రి, హోం మంత్రి మమతా బెనర్జీ ఆదేశాల మేరకే పోలీసులు నడుచుకుంటున్నారన్నది స్పష్టమైంది. మమల్ని నిశ్శబ్దంగా ఉంచాలని మమత ఉపయోగించే భయంతో కూడిన వ్యూహాలు విజయం సాధించవు. దౌర్జన్యాలు, బెదిరింపులతో నిజాన్ని అణిచివేయలేరు' అని సలీం పేర్కొన్నారు.

గత నెలలో ఒక మహిళను టిఎంసి నాయకుడు తజిముల్ హక్ దారుణంగా కర్రతో కొడుతున్న వీడియోను సలీం సోషల్ మీడియాలో షేర్ చేసిన సంగతి తెలిసిందే. వ్యభిచార ఆరోపణలతో ఒక మహిళను దారుణంగా కొట్టడం దేశవ్యాప్తంగా ఆగ్రహానికి దారి తీసింది. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి హక్‌ను అరెస్టు చేశారు. వెంటనే అతను బెయిల్‌పై విడుదలయ్యాడు. ఇలా 'వీధి న్యాయం' అమలు చేయడం హక్‌కు సాధారణమైన విషయమని సలీం తన పోస్టులో తెలిపారు. తనకు తెలియకుండానే తన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందని, ఈ వీడియోను మహ్మద్ సలీం వైరల్ చేశారని, చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధిత మహిళ ఆ దాడిలో తాను అనుభవించిన శారీరక హింసను ప్రస్తావించకపోవడం గమనార్హం. టిఎంసి నేతల ఒత్తిడితోనే ఆ ఫిర్యాదు, ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి.

అవయవ మార్పిడి రాకెట్ గుట్టు రట్టు

- మహిళా డాక్టర్‌తో సహా ఏడుగురి అరెస్టు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లో సాగుతున్న అవయవ మార్పిడి రాకెట్ గుట్టును పోలీసులు ఛేదించారు. ఈ రాకెట్‌తో సంబంధమున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు మంగళవారం వెల్లడించారు. అరెస్టు చేసిన వారిలో ఢిల్లీకి చెందిన మహిళా డాక్టర్, ముగ్గురు బంగ్లాదేశీయులు ఉన్నారని తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఈ కేసును గత రెండు నెలలుగా ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ విచారణ చేస్తోంది. దాతలు, గ్రహీతల్లో ఎక్కువ మందిని బంగ్లాదేశ్ నుంచి శస్త్రచికిత్సల కోసం నకిలీ పత్రాలతో భారత్‌కు తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆగ్నేయ ఢిల్లీలోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి సర్జన్‌గా పనిచేస్తున్న మహిళా డాక్టర్ 2021 నుంచి 2023 మధ్యలో బంగ్లాదేశ్‌కు చెందిన కొంతమందికి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు పోలీసులు వెల్లడించారు. ఆమె విజిటింగ్ కన్సల్టెంట్‌గా ఉన్న నోయిడాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ శస్త్రచికిత్సలు జరిగాయని చెప్పారు. మహిళా డాక్టర్, ఆమె సహాయకుడు, ముగ్గురు బంగ్లాదేశీయులు, మరో నలుగుర్ని అరెస్టు చేసినట్లు చెప్పారు.

ఇద్దరు జర్నలిస్టులపై ఎఫ్ఐఆర్

- ఖండించిన మీడియా సంస్థలు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో ఒక ముస్లిం వ్యక్తిపై జరిగిన మూకదాడి గురించి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు ఇద్దరు జర్నలిస్టులతో సహా ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని వివిధ మీడియా సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఈ నెల 5న షామ్లీ జిల్లా జలాలాబాద్ పట్టణంలో దొంగతనం చేశాడనే ఆరోపణలతో ఖురేషి అనే స్క్రాప్ వర్కర్‌పై మూకదాడి జరిగింది. దెబ్బలకు తాళలేక ఖురేషి మరణించాడు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ కూడా నమోదయింది. ఈ మూక దాడి గురించి జర్నలిస్టులు జాకిర్ అలీ త్యాగి, వసీం అక్రమ త్యాగి, మరో ముగ్గురు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మరణించిన ఖురేషి ఫోటోను, ఖురేషి కుటుంబ సభ్యులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను, దాడిలో పాల్గొన్న కొంతమంది వ్యక్తుల పేర్లను పోస్టు చేశారు. దీంతో వీరిపై ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నూతన క్రిమినల్ చట్టాల్లోని సెక్షన్ 196 (వివిధ గ్రూపుల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం), సెక్షన్ 353 (ప్రజల మధ్య విభజనకు కారణమయ్యే ప్రకటనలు చేయడం) కింద పోలీసులు అభియోగాలను మోపారు. దీనిని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఇండియన్ వుమెన్స్ ప్రెస్ కార్ప్స్, డిఐజిపియుబి తీవ్రంగా ఖండించాయి. ఈ ఎఫ్ఐఆర్‌తో క్రిమినల్ చట్టాలను దుర్వినియోగం చేశారని విమర్శించాయి. ఈ మేరకు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశాయి. అందుబాటులో ఉన్న సమాచారాన్ని నివేదించడం, పంచుకోవడం తప్పుకాదని తెలిపాయి. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) కింద ఇలాంటి ఏకపక్ష ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయడం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)ను నేరుగా ఉల్లంఘించడం, జర్నలిస్టులను బెదిరించడంతో సమానమని విమర్శించాయి. ఇద్దరు జర్నలిస్టులపై తక్షణమే ఎఫ్ఐఆర్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి.

ఫాదర్ స్టాన్ స్వామి మృతిపై స్వతంత్ర దర్యాప్తు

- భారత్‌ను కోరుతూ అమెరికన్ కాంగ్రెస్‌లో తీర్మానం

వాషింగ్టన్ : కస్టడీలో వుంటూ 2021 జులై 5న మరణించిన మానవ హక్కుల కార్యకర్త ఫాదర్ స్టాన్ స్వామి అరెస్టు, కారాగారవాసం, మృతిపై స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టాల్సిందిగా భారత్‌ను కోరుతూ ముగ్గురు అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు ప్రతినిధుల సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మానవ హక్కుల కోసం పోరాడే వారిని, రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని తీవ్రవాద వ్యతిరేక చట్టాలను దుర్వినియోగం జరుగుతోందంటూ తీర్మానం ఆందోళన వెలిబుచ్చింది. వలస కాలం నాటి దేశద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని ఇటీవల భారత సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగ్‌ను ప్రశంసించింది. శాశ్వతంగా రద్దు చేయాలని భారత పార్లమెంట్‌కు విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ సభ్యుడు జువాన్ వర్గాస్, జిమ్ మెక్ గవర్న్, ఆండ్రే కార్సన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక మానవ హక్కని తీర్మానం స్పష్టం చేసింది. 1948లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన సార్వజనీన మానవ హక్కుల ప్రకటనలోని 19వ అధికరణలో ఈ విషయం స్పష్టంగా పేర్కొన్నారని తెలిపింది. నోరు లేనివారి తరపున తన గళాన్ని వినిపించడానికే ఫాదర్ స్టాన్ తన జీవితాన్ని అంకితం చేశారని వర్గాస్ వ్యాఖ్యానించారు. ఆదివాసీల హక్కుల కోసం అవిశ్రాంతంగా ఆయన పోరాడారన్నారు. భారతదేశంలోని అనేక కమ్యూనిటీలకు న్యాయం కోసం ఆయన కృషి చేశారన్నారు.

రెండు రోజుల తరువాత అరెస్టు

- ముంబయి బిఎండబ్ల్యూ కేసులో ఎట్ట కేలకు పట్టుబడ్డ శివసేన నేత కుమారుడు


మిహిర్ షా

ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబయిలో బిఎండబ్ల్యూ కారుతో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కేసులో రెండు రోజుల గాలింపు తరువాత నిందితుడు మిహిర్ షాను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ నెల 7న ముంబయిలోని వర్లీ ప్రాంతంలో బిఎండబ్ల్యూ కారుతో మిహిర్ షా ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో కావేరి నఖవా అనే మహిళ మృతి చెందగా, ఆమె భర్త ప్రదీప్ నఖవా తీవ్రంగా గాయపడ్డారు. మహారాష్ట్రంలో అధికారంలో ఉన్న శివసేన (ఏక్‌నాథ్ షిండే) ఉప నాయకుడు రాజేష్ షా కుమారుడైన మిహిర్ షా ఈ ప్రమాదం జరిగిన తరువాత పరారయ్యాడు. అతన్ని మంగళవారం పాల్‌గఢ్ జిల్లాలోని ముంబయి-అహ్మదాబాద్ జాతీయ రహదారిపై విరార్ ఫటా ప్రాంతంలో అరెస్టు చేసి, వర్లీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కేసులో రాజేష్ షాను కూడా పోలీసులు ఆదివారం అరెస్టు చేయగా, సోమవారమే బెయిల్‌పై బయటకు వచ్చారు. శనివారం రాత్రి మిహిర్‌షా, అతన్ని స్నేహితులు మద్యం సేవించిన జూహులోని వైస్ గ్లోబల్ తపస్ బార్‌ను మహారాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంగళవారం సీల్ చేసింది. బార్ యజమాని, సిబ్బందిని విచారించింది. రాష్ట్రంలో మద్యం సేవించడానికి చట్టబద్ధమైన వయసు 25 కాగా, పోలీసు రికార్డుల ప్రకారం షా వయసు 23 ఏళ్లు మాత్రమే.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసును బలహీనపర్చడానికే : ఎన్‌సిపి (ఎస్‌పి)

రెండు రోజుల తరువాత మిహిర్ షాను పోలీసులు అరెస్టు చేయడం అతనిపై నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసును బలహీనపర్చడానికే అని ఎన్‌సిపి (శరద్‌పవార్) నాయకులు, రాష్ట్ర మాజీ హోం మంత్రి అనిల్ దేశ్‌ముఖ్ విమర్శించారు. 'బార్‌లో కూర్చొని ఆల్కహాల్ తాగిన తరువాత కారును నడిపి ద్విచక్ర వాహనాన్ని మిహిర్ షా ఢీకొట్టాడని అందరికి తెలుసు. రెండు రోజుల తరువాత అతన్ని అరెస్టు చేశారు. ఇప్పుడు ఆల్కహాల్ పరీక్ష చేస్తే నెగిటివ్ వస్తుంది' అని దేశ్‌ముఖ్ చెప్పారు.

ఆలోచనలతోనే అద్భుత ఆవిష్కరణలు

- నిట్ రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి జిల్లా)

ఆలోచనలకు పదును పెడితే అద్భుత ఆవిష్కరణలు రూపు దిద్దుకుంటాయని నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఏపి నిట్, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్ మనాక్ మెంటార్ షిప్ - 2024 అనే అంశంపై రెండు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ మంగళవారం సాయంత్రంతో ముగిసింది. ఈ సందర్భంగా దినేష్ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ వైజ్ఞానిక స్పృహతోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలే దేశ [illegible] వెన్నుదన్నుగా నిలుస్తాయని, ప్రతి విద్యార్థి విభిన్న ఆలోచనలు చేయాలని సూచించారు. పాఠశాల స్థాయిలోనే సరికొత్త ఆలోచనలు అంకురించి నవ కల్పనకు బాటలు వేయాలని చెప్పారు. కష్టపడి చదివిన వారికి తగిన గుర్తింపు, ప్రతిఫలం తప్పనిసరిగా లభిస్తుందన్నారు. కొలువుల సాధనకు సాంకేతిక నైపుణ్యాలే కీలకమని, ప్రతి విద్యార్థి బాల్యం నుంచే ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని స్థాయికి ఎదగాలని తెలిపారు. మెదడు ఎల్లప్పుడూ చురుగ్గా పనిచేయాలని కోరుకునే విద్యార్థులు పుస్తకాలతో స్నేహం చేయాలని వివరించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ అసోసియేట్ డాక్టర్ సునీల్ భాస్కర్, సైంటిఫిక్ స్టూడెంట్ సొసైటీ ప్రెసిడెంట్ ఎస్.ఇ.శ్రీనివాస్, ఎస్‌ఇఆర్‌టి స్టేట్ నోడల్ ఆఫీసర్ భాగ్యశ్రీ, డాక్టర్ మేరీ మాట్లాడుతూ విద్యార్థుల భాగస్వామ్యంతోనే దేశ ప్రగతి సాధ్యమని, విద్యార్థుల ఆలోచనల్లో ఎల్లప్పుడూ చైతన్య క్రాంతి ప్రసరించాలని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన 24 మంది విద్యార్థులు ఆగస్టులో ఢిల్లీలో తమ ఆవిష్కరణలను ప్రదర్శించనున్నారని వివరించారు. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

స్టీల్‌ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడవట్లేదు

- కేంద్ర సహకారంతో సమస్యను పరిష్కరిస్తాం
- ఏపిలో దెబ్బతిన్న ఆర్థిక రంగాన్ని నిలబెడతాం
- రైల్వే జోన్‌కు స్థలాన్ని ఇచ్చే ప్రయత్నం చేస్తాం
- విశాఖ ఎంపి శ్రీభరత్ వెల్లడి

ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో

'వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పూర్తి స్థాయి సామర్థ్యంతో నడవడం లేదు. అప్పుల్లో కూరుకుపోయింది. సుమారు రూ.20 వేల కోట్ల మేర అప్పులున్నాయి, రోజు వారీగా నడపాల్సిన డబ్బుల్లేవు. ప్లాంట్ విస్తరణ సమయంలో జరిగిన ఖర్చు ఇబ్బంది వల్ల ప్లాంట్ నడిపిస్తోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపైనే దీని భవిష్యత్ ఆధారపడి ఉంది. కేంద్ర సహకారంతో స్టీల్‌ప్లాంట్ సమస్యను టిడిపి కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుంది. సెయిల్‌లో విలీనం చేయాలన్న అంశాన్ని పరిశీలిస్తున్నాం' - అని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ వెల్లడించారు. విశాఖ టిడిపి కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ, భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్‌లతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రాష్ట్రంలో తమ ప్రభుత్వం అనుసరించే విధానాన్ని మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌పై తాను లిఖిత పూర్వక హామీ గతంలో ఇచ్చానని, అందుకనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేసి ప్లాంట్‌ను కాపాడతామని, అయితే తాను యజమాని కాదని, కూటమిలో భాగంగా ఉన్నామని, కూటమి కేంద్రంలో ఉందని గుర్తుచేశారు.

రైల్వే జోన్‌పై ఏమన్నారంటే...

రైల్వే జోన్ విశాఖలో ఏర్పాటు కోసం గత ప్రభుత్వం సరైన స్థలం ఇవ్వలేదని తాము స్థలాన్ని అందించే ప్రయత్నం చేస్తామని అన్నారు. వైజాగ్ స్టేషన్ అభివృద్ధికి మోడీ గతంలో వర్చువల్‌గా రూ.600 కోట్లతో పనులు ప్రారంభించారని, వీటికి బిడ్డింగ్ కూడా పూర్తయిందని అన్నారు. గత ప్రభుత్వం అన్ని రంగాలను దెబ్బతీసిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని తాము పూడ్చుతామన్నారు. ఇసుకను దోచి 40 లక్షల భవన నిర్మాణ కార్మికులను గత ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందన్నారు. ఐదేళ్లుగా చితికిల బడ్డ అన్ని వ్యవస్థలకు కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో పూర్వ వైభవం రానుందన్నారు. అలాగే రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు మంచి రోజులొచ్చాయన్నారు. గత ప్రభుత్వం 40 వేల టన్నుల ఇసుకను అమ్మేసుకుని రూ.వేల కోట్లు దోచుకుందన్నారు. టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 రోజుల్లోనే మెగా డిఎస్సీ ఇచ్చిందన్నారు. పెంచిన పింఛన్‌తో పాటు రూ.7 వేలను అందించిందని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మొబైల్ రీఛార్జి ధరలు తగ్గించాలని రాస్తారోకో

ప్రజాశక్తి–బొబ్బిలి

పెంచిన మొబైల్ రీఛార్జి ధరలు తగ్గించాలని కోరుతూ విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణంలో ప్రజలు రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా [illegible] మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అండతో కార్పొరేట్ కంపెనీలు [illegible] మొబైల్ రీఛార్జి ధరలను పెంచి ప్రజలపై 20 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపాయన్నారు. [illegible] దోచిపెట్టే ధోరణి.. ఈ ప్రొవైడర్ల దోపిడికి మార్గం [illegible] విమర్శించారు. కుట్రపూరితంగా బిఎస్ఎన్ఎల్‌ను కూలదోసి కార్పొరేట్ కంపెనీలకు రకరకాల రాయితీలతో, అవకాశాలతో విస్తరించే భూమికను ఏర్పరిచిందని ధ్వజమెత్తారు. మొబైల్ రీఛార్జి భారాన్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జనసేన, టిడిపిలు.. బిజెపి, కార్పొరేట్ కంపెనీల వైపు ఉంటాయా? ప్రజల వైపు ఉంటాయా తేల్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.యుగంధర్, జి.గౌరీ, కార్మికులు పాల్గొన్నారు.

నాగావళి రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నగరం మీదుగా ప్రవహిస్తున్న నాగావళి నది (రివర్ ఫ్రంట్) అభివృద్ధి, సుందరీకరణకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు ఇతర అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగావళి నది పరివాహక ప్రాంతాన్ని పర్యాటకంగా వేగంగా అభివృద్ధి చేసేలా ప్రాజెక్టులను గుర్తించాలన్నారు. నిపుణుల, సలహా కమిటీల ఏర్పాటుపై నిర్దిష్ట ఉత్తర్వులతో రావాలని అధికారులను ఆదేశించారు. నగరంలో నాగావళి నది వెంబడి ఉన్న విహార ప్రదేశాల గురించి అడిగి తెలుసుకున్నారు. గూగుల్ మ్యాప్ సహాయంతో నదీ పరివాహక ప్రాంత పరిస్థితులను అధ్యయనం చేశారు.

10కోట్లకు చేరువలో చైనా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం

బీజింగ్ : ఈ ఏడాది చివరి నాటికి చైనా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం 10కోట్లకు చేరువ కానుంది. గతేడాదికి 9.9 కోట్లకు చేరిన సభ్యుల 2024 చివరికల్లా 10కోట్లు పూర్తి చేసుకుంటారని తాజా అధికారిక గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈ ఏడాది 11.4లక్షల మంది సభ్యులు పెరిగారని, అంటే 1.2 శాతం మేర వృద్ధి చెందిందని పార్టీ సెంట్రల్ ఆర్గనైజేషన్ డిపార్ట్‌మెంట్ తెలియజేసింది. 2022లో పార్టీ సభ్యత్వం 1.4శాతం పెరిగి, కొత్తగా 13.2లక్షల మంది సభ్యులు సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సభ్యుల్లో 56.2శాతం మంది డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ చదువుకున్నవారే వున్నారు. మహిళా సభ్యత్వం 88,300 పెరిగి 30.4 శాతానికి చేరుకోగా, జాతిపరమైన మైనారిటీలు 7.7 శాతంగా వున్నారు. సభ్యత్వం గణాంకాలను నిశితంగా పరిశీలించినట్లైతే, 30ఏళ్లలోపు సభ్యుల సంఖ్య 2022తో పోలిస్తే 0.18శాతం తగ్గింది. 2021తో పోలిస్తే యువత సభ్యత్వం 1.5శాతం మేర తగ్గింది. పార్టీ వ్యవస్థాపక ఉత్సవాల నేపథ్యంలో ఈ డేటాను విడుదల చేశారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ
గుడివాడ యు.బి.ఐ. బ్రాంచి (55340): 10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు, తండ్రి : నాగేంద్ర రావు గుప్త, 15-46-సి, పార్క్‌గేటు ఎదురుగా, 15వ వార్డు, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా, ఎపి - 521301. **2) శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్రబాబు,** తండ్రి : నాగేంద్రరావు గుప్త, చంటి అపార్ట్‌మెంట్ ఫేస్-1, ఫ్లాట్ నెం. ఎస్-1, 2వ ఫ్లోర్, డి.నెం. 16/141-1, 16/142, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా, ఎపి-521301. **3) శ్రీ సుద్రేవు కృష్ణ కిషోర్,** తండ్రి : ఎస్. అనంత సుబ్బ రంగయ్య, డి.నెం. 12/116-3, జోగన్నవీధి, వార్డు నెం. 12-14 , గుడివాడ మండలం, కృష్ణా జిల్లా, ఎపి-521301. **4) శ్రీమతి గోపు అరుణ కుమారి, శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్రబాబు (లేటు) గారికి చట్టపరమైన వారసులు,** భర్త : జి. శ్రీ వెంకట శేష రవీంద్రబాబు, కేరాఫ్ : శ్రీనివాస్ ప్రసాద్ బల్లా, డి.నెం. 1-3-25-5/7ఎ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి. -520012. **5) శ్రీమతి గోపు అరుణ కుమారి, మిస్. గోపు పవిత్ర గారికి సహజ సంరక్షకులు, శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్రబాబు (లేటు) గారికి చట్టపరమైన వారసులు,** కేరాఫ్ : శ్రీనివాస్ ప్రసాద్ బల్లా, డి.నెం. 1-3-25-5/7ఎ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి. -520012. **6) శ్రీమతి గోపు అరుణ కుమారి, మిస్. గోపు వైష్ణవి గారికి సహజ సంరక్షకులు, శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్రబాబు (లేటు) గారికి చట్టపరమైన వారసులు,** కేరాఫ్ : శ్రీనివాస్ ప్రసాద్ బల్లా, డి.నెం. 1-3-25-5/7ఎ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి. -520012.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం. ఇకనుండి SARFAESI చట్టం 8(6) హెచ్చరిక ప్రకటనగా పిలువబడును.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-02-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 18-04-2023**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. **రిజర్వు ధర రూ. 13,00,000/- (అక్షరాలా పదమూడు లక్షల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.**

(ఎ) కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-02-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

ఒక వేళ విఫలమైతే, పైన సూచించిన విధంగా బ్యాంక్, ఇ-వేలం ద్వారా ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.

షెడ్యూల్ ఆస్తి

గుడివాడ మున్సిపాలిటీ, సత్యనారాయణపురం, డి.నెం. 16/141-1, 16/142, అసిస్‌మెంట్ నెం. 1526720261 (పాత) కొత్త అసిస్‌మెంట్ నెం. 10680161513, ఆర్.ఎస్.నెం. 134/2 వద్ద మొత్తం 783.1/2 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు 1/28వ వాటా = 28.33 చ॥గ॥ లలో 754 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 161 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో చంటి అపార్ట్‌మెంట్స్ ఫేస్-1 నందు 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్1. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** ఫ్లాట్ నెం. ఎస్2, **పడమర :** నాదెళ్ళ పద్మ ఫ్లాట్ నెం. ఎస్3 మరియు కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 21-06-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుడివాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ
UMFB గుడివాడ బ్రాంచి (01461): డోర్ నెం. 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ, కృష్ణా జిల్లా - 521301

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ కనక దుర్గ అగ్రోస్, డి.నెం. 6/3/661/711/1, ప్లాట్ నెం. 77, సంగీత నగర, సోమాజీగూడ, హైదరాబాద్ - 500082. **2) శ్రీ దుద్దెంపూడి మల్లయ్య,** డి.నెం. 6/ఎఫ్3 & 6/ఎఫ్1, మౌళి టవర్స్, లారీ ఓనర్స్ కళ్యాణ మండపం, చంద్రమౌళిపురం, బెంజిసర్కిల్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. **3) శ్రీ దుద్దెంపూడి శేఖర్,** డి.నెం. 1-35, మెయిన్ రోడ్డు, జి. కొండూరు (వి & మం), ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 521229. **4) మిస్. యెనిగళ్ళ బాల నాగేశ్వరి,** డి.నెం. 40-24-14, గరికపాటి వారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520010. **5) శ్రీ కోనేరు ఆంజనేయ ప్రసాద్,** ఫ్లాట్ నెం. 303, సాయి బాలాజీ ఎస్టేట్స్, సెయింట్ ఆన్స్ కాలేజి ఎదురుగా, ఏలూరు - 534006. **6) శ్రీ వెంకట వినీత్ యలమంచిలి,** డి.నెం. 10-2-413/004, వీధి 2, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్ - 500026. **7) శ్రీమతి యెనిగళ్ళ లత (లేటు శ్రీ యెనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి గారికి చట్టపరమైన వారసులు)** డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520010. **8) శ్రీమతి యెనిగళ్ళ లత (లేటు యెనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి గారికి చట్టపరమైన వారసులు మిస్. మంజు శ్రీ యొక్క సహజ సంరక్షకులు)** డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520010. **9) మిస్ యెనిగళ్ళ బాల నాగేశ్వరి (లేటు యెనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి గారికి చట్టపరమైన వారసులు)** డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520010. **10) శ్రీ యెనిగళ్ళ రఘురామ్,** తండ్రి : లేటు శ్రీ జానకిరామ చౌదరి, డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి -520010. **11) మిస్. యెనిగళ్ళ బాలనాగేశ్వరి (లేటు శ్రీమతి యెనిగళ్ళ దుర్గా భవానీ గారికి చట్టపరమైన వారసులు)** డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520010.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ బ్రాంచి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం. ఇకనుండి SARFAESI చట్టం 8(6) హెచ్చరిక ప్రకటనగా పిలువబడును.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-01-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 18-08-2023**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. **రిజర్వు ధర రూ. 11,53,36,000/- (అక్షరాలా పదకొండు కోట్ల యాభై మూడు లక్షల ముప్ఫై ఆరు వేలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.**

(ఎ) కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-01-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

ఒక వేళ విఫలమైతే, పైన సూచించిన విధంగా బ్యాంక్, ఇ-వేలం ద్వారా ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.

షెడ్యూల్ ఆస్తి

ఐటమ్ నెం.1 : ఎన్‌టిఆర్ జిల్లా, పటమట ఎస్.ఆర్.ఓ. విజయవాడ, యంజి రోడ్డు, ఈనాడు ఆఫీస్ దగ్గర, పటమట, ఆర్.ఎస్.నెం. 75/2, డి.నెం. 65-3-31జి వద్ద ప్లాట్ నెం. బి కి చెందిన ఎకరా 0.10 సెంట్ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము. **హద్దులు : ఉత్తరం :** యెనిగళ్ళ బాల నాగేశ్వరి గారి భూమి, **దక్షిణం :** ప్లాట్ సి, **తూర్పు :** 30 అ॥ వెడల్పు ప్రైవేట్ భూమి, **పడమర :** పటమట లంక రోడ్డు.

ఐటమ్ నెం.2 : ఎన్‌టిఆర్ జిల్లా, పటమట ఎస్.ఆర్.ఓ. విజయవాడ, యంజి రోడ్డు, ఈనాడు ఆఫీస్ దగ్గర, పటమట, ఆర్.ఎస్.నెం. 75/2, డి.నెం. 65-3-31జి వద్ద ప్లాట్ నెం. సి కి చెందిన ఎకరా 0.25 సెంట్ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము. **హద్దులు : ఉత్తరం :** ప్లాట్ బి, **దక్షిణం :** కానూరి బసవపున్నారావు గారికి చెందిన భూమి, **తూర్పు :** 30 అ॥ వెడల్పు ప్రైవేట్ భూమి, **పడమర :** పటమట లంక రోడ్డు.

తేది : 24-06-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుడివాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నత్తనడకన గ్రామీణ రహదారులు

- **సత్యసాయి జిల్లాలో 21 శాతం పనులే పూర్తి**
- **రూ.88.02 కోట్ల బకాయి**



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సత్యసాయి జిల్లాలో గ్రామీణ రహదారుల నిర్మాణపు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. అంతకు మునుపు ఆర్థిక సంవత్సరం పనులు ఎక్కడివక్కడే అన్న చందంగా మారాయి. మొత్తం పనుల్లో 21 శాతం కూడా ఈ ఒకటిన్నర సంవత్సరం కాలంలో జరగలేదు. పనుల పురోగతిపైన ప్రజాప్రతినిధులు జిల్లా పరిషత్ సమావేశంలోనూ ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.

21 శాతమే పనులు పూర్తి

సత్యసాయి జిల్లాలో 2023-24 సంవత్సరంలో 3079 పనులు మంజూరయ్యాయి. వీటి విలువ రూ.727.13 కోట్లు విలువైన పనులు మంజూరైన వాటిల్లోనున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో 314 పనులు మంజూరయ్యాయి. వీటి విలువ రూ.33.81 కోట్లు ఉన్నాయి. 3393 పనులు రూ.751.54 కోట్ల విలువైన పనులు మంజూరైన వాటిల్లోనున్నాయి. ఇందులో ఇప్పటి వరకు పూర్తయిన పనులు 734. వాటి విలువ రూ.254.99 కోట్లు. అయితే ఇందులో మొత్తంగా చూసినపుడు ఇప్పటి వరకు పూర్తయిన పనులు 21 శాతం మాత్రమే. ఇందులో అత్యధికంగా పూర్తయినవి గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, సిసి రహదారులున్నాయి.

రూ.88.02 కోట్లు బకాయిలు

మొత్తం చేసిన పనుల్లోనూ అత్యధికం బిల్లులు బకాయిలుండటం గమనార్హం. 2023-24 సంవత్సరంలో రూ.254.99 కోట్ల పనులు చేయగా, ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.58.06 కోట్లు కలిపి మొత్తం రూ.313.06 కోట్ల పనులున్నాయి. ఇందులో ఇప్పటి వరకు రూ.88.02 కోట్లు బకాయిలున్నాయి. అత్యధిక బకాయి ఉన్న పనుల్లో ఏపిఆర్ఆర్‌పి పనులు చేపట్టిన వాటిల్లో బకాయిలు రూ.22.73 కోట్లు. ఎఎంపి రహదారుల చేసిన పనులు రూ.13.22 కోట్లు, సిసి రహదారులు రూ.19 కోట్లు, బిటి రహదారులు రూ.8.14 కోట్లు ఇలా అన్ని కలిపి రూ.88 కోట్లు బకాయిలున్నాయి.

పాత బకాయి బిల్లులు అయ్యేనా ?

వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన బిల్లులకు ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏ మేరకు బిల్లులు మంజూరు చేస్తుందన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఎన్నికల ఫలితాల తరువాత నుంచి బిల్లులు అప్‌లోడ్ చేసేందుకు కూడా వీల్లేకుండా ఆన్‌లైన్‌లో ఆప్షన్ లేకుండాపోయిందని కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. అనేక శాఖల్లోనూ ఇదే తరహా పరిస్థితి నెలకొంది. అంతకు మునుపు 2019లో వైసిపి ప్రభుత్వం వస్తూనే టిడిపి నాయకులకు సంబంధించి బిల్లులు చెల్లింపులను నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా ఇదే తరహాలో పెండింగ్‌లో పెడితే తమ పరిస్థితి ఏమిటని పనులు చేసిన కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ
గుడివాడ యు.బి.ఐ. బ్రాంచి (55340): 10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) శ్రీ జమ్మలమూడి జింబో, తండ్రి : వెంకటరత్నం, 1-143, కొత్త కాలనీ, గుడ్‌మెన్ పేట, గుడివాడ (మం), కృష్ణా జిల్లా, ఎపి-521301. **2) శ్రీ గుజ్జర్లమూడి శ్రీనివాసరావు,** డి.నెం. 1-11, బిల్లపాడు, చిన్న ఎరుకపాడు (గ్రా), గుడివాడ (మం), కృష్ణా జిల్లా, ఎపి-521301

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం. ఇకనుండి SARFAESI చట్టం 8(6) హెచ్చరిక ప్రకటనగా పిలువబడును.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-02-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 18-04-2023**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. **రిజర్వు ధర రూ. 14,75,000/- (అక్షరాలా పద్నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.**

(ఎ) కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-02-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

ఒక వేళ విఫలమైతే, పైన సూచించిన విధంగా బ్యాంక్, ఇ-వేలం ద్వారా ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.

షెడ్యూల్ ఆస్తి

కృష్ణా జిల్లా, గుడివాడ మున్సిపాలిటీ, 1వ వార్డు, డి.నెం. 1/190-11-10, ఆర్.ఎస్.నెం. 106/6 వద్ద 144 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి బిల్డింగ్. ఎ.పి.బి.ఎ.నెం. 125/2010/జి2, తేది : 15-11-2010. **హద్దులు : తూర్పు :** సి. హెచ్. బెంజిమన్ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** మున్సిపల్ బజారు, **పడమర :** మున్సిపల్ బజారు, **పడమర :** ఎ. సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి.

తేది : 21-06-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుడివాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ
పోరంకి (33000) బ్రాంచి : టివిఆర్ కాలనీ, బందర్ రోడ్డు, పోరంకి, విజయవాడ, ఎపి - 521137

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ ఓం శ్రీ వాసవి లక్ష్మి సాయి గణేష్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్, డి. నెం. 25-31, ఆర్.ఎస్.నెం. 410/2, కబేళా రోడ్డు, ఆర్.ఆర్. నగర్, గొల్లపూడి, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా, ఎపి - 520012. **2) శ్రీ నందిపాటి మణిదీప్,** డి. నెం. 9 67 65, బోరడ వారి వీధి, కొత్తపేట, ఫిష్ మార్కెట్ దగ్గర, కృష్ణవేణి మార్కెట్ ఎదురుగా, విజయవాడ.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోరంకి బ్రాంచి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం. ఇకనుండి SARFAESI చట్టం 8(6) హెచ్చరిక ప్రకటనగా పిలువబడును.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05-05-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 13-07-2023**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. **రిజర్వు ధర రూ. 45,30,000/- (అక్షరాలా నలభై ఐదు లక్షల ముప్ఫై వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.**

(ఎ) కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05-05-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

ఒక వేళ విఫలమైతే, పైన సూచించిన విధంగా బ్యాంక్, ఇ-వేలం ద్వారా ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.

షెడ్యూల్ ఆస్తి

శ్రీ నందిపాటి మణిదీప్ గారి పేరిట విజయవాడ, మాచవరం, మలేరియా ఆఫీస్ వీధి, ఎస్.ఆర్.ఆర్. కాలేజీ దగ్గర, మారుతీ నగర్, టి.ఎస్.నెం. 25, పాత డి.నెం. 31-10-50, కొత్త డి.నెం. 31-10-10, రెవిన్యూ వార్డు నెం. 16 (డాక్యుమెంట్ ప్రకారం), బ్లాక్‌నెం. 14, ఆర్.ఎస్.నెం. 14/2, పాత అసిస్‌మెంట్ నెం. 25170, కొత్త అసిస్‌మెంట్ నెం. 201103, ప్రజెంట్ అసిస్‌మెంట్ నెం. 1073242703 (ప్రాపర్టీ ట్యాక్స్ ప్రకారం) వద్ద 118.77 చ॥గ॥ల విస్తీర్ణంలో గల పాత ఎసిసి షీట్ షెడ్‌కి చెందిన ఇల్లు.

ఐటమ్ నెం. 1 : 108.55 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి : తూర్పు : నందిపాటి వెంకట సుబ్బారావు మరియు వారి కుటుంబ సభ్యుల ఆస్తి, **దక్షిణం :** పి. కనకరత్నం గారికి చెందిన ఆస్తి, **పడమర :** నందిపాటి విఠల్‌కుమార్ మరియు వారి కుటుంబసభ్యుల ఆస్తి, **ఉత్తరం :** ఐటమ్ నెం. 2కి చెందిన జాయింట్ పాసేజ్.

ఐటమ్ నెం. 2 : 36.66 చ॥గ॥లలోని 10.22 చ॥గ॥ల విస్తీర్ణంలోగల జాయింట్ పాసేజ్ : తూర్పు : మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** నందిపాటి సుబ్బారావు మరియు ఐటమ్ నెం. 1కి చెందిన ఆస్తి, **పడమర :** నందిపాటి విఠల్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యుల ఆస్తి, **ఉత్తరం :** బి. శ్రీరాములు మరియు ఇతరులకి చెందిన ఆస్తి.

తేది : 21-06-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : పోరంకి — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జాతీయ స్థాయిలో 'పురం' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఫార్మసీ విద్యార్థిని ఎస్. ఫాతిమా జోహ్రాకు డిప్లమో ఇన్ ఫార్మసీ విభాగంలో దేశ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కేకే ఆచార్జీ అవార్డుల ప్రదానంలో ద్వితీయ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతియేటా దేశస్థాయిలో డిప్లమో ఇన్ ఫార్మసీ విభాగంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కేకే ఆచార్జీ అవార్డు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఇందులో 2023 విద్యా సంవత్సరానికి గాను 2019/2100 (96.14శాతం) మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిన ఫాతిమా జోహ్రాకు హైదరాబాదులో ఈ నెల 5 నుండి 7 వరకు జరిగిన 73వ ఐపిసి-2024 కాన్ఫరెన్స్‌లో అవార్డు కింద రూ.5 వేల నగదు, జ్ఞాపికను అందజేశారు.

కోస్టల్ రైడర్స్ విజయం

ప్రజాశక్తి -పిఎం పాలెం (విశాఖ)

విశాఖలోని పిఎం.పాలెం క్రికెట్ స్టేడియం వేదికగా ప్రారంభమైన ఐపిఎల్ లీగ్ మ్యాచ్‌లో కోస్టల్ రైడర్స్, గోదావరి టైటాన్స్ టీమ్‌లు మంగళవారం తలపడ్డాయి. 6 వికెట్ల ఆధిక్యంతో కోస్టల్ రైడర్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచిన కోస్టల్ రైడర్స్ బౌలింగ్ ఎంచుకొని బరిలోకి దిగింది. బ్యాటింగ్‌కు దిగిన గోదావరి టైటాన్స్ 17.1 ఓవర్లలో 138 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కోస్టల్ రైడర్స్ 141 పరుగులు చేసి విజయం సాధించింది.

అపోలో ఆసుపత్రి వద్ద మృతుని కుటుంబీకుల ఆందోళన

ప్రజాశక్తి - ఆరిలోవ

ఆరిలోవ హెల్త్‌సిటీలోని అపోలో ఆసుపత్రి వద్ద మంగళవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. చికిత్స కోసం చేరిన బాలుడు మృతి చెందాడు. పెండింగ్ బిల్లు చెల్లించి మృతదేహం తీసుకెళ్లాలని ఆసుపత్రి యాజమాన్యం చెప్పడంతో మృతుని కుటుంబ సభ్యులు, స్థానికులు ఆందోళనకు దిగారు. కుమారుని పోగొట్టుకున్న బాధలో తాము ఉన్నామని, ఎటువంటి చెల్లింపులు చేయలేమని కుటుంబ సభ్యులు భీష్మించుకొని కూర్చున్నారు. దీంతో ఆసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వచ్చి ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడారు.

ఆరిలోవ బాలాజీనగర్‌కు చెందిన నిఖిల్ వెంకటసాయి కొన్ని రోజుల క్రితం జ్వరంతో ఫిట్స్ వచ్చి అపోలో ఆసుపత్రిలో చేరాడు. ప్రారంభంలో దఫదఫాలుగా రూ.3.65 లక్షలు అడ్వాన్సుగా చెల్లించారు. దీంతో పాటు బాలునికి ఉన్న ఇన్స్యూరెన్స్ రూ.7 లక్షలను ఆసుపత్రి యాజమాన్యం క్లైమ్ చేసుకుంది. బాలుడు మృతి చెందడంతో మొత్తం బిల్లు రూ.22 లక్షలు అయిందని, మిగతా 12 లక్షలు చెల్లించి మృతదేహాన్ని తీసుకెళ్లాలని ఆసుపత్రి యాజమాన్యం చెప్పింది. కుమారుని పోగొట్టుకున్న బాధలో ఉన్నామని, వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు ఇచ్చినవి, తమ దగ్గర ఉన్నవి అన్నీ ఇప్పటికే పెద్ద మొత్తంలో చెల్లించామని, తమ దగ్గర ఇంకా ఏమీ లేవని వేడుకున్నారు. అయినా ఆసుపత్రి యాజమాన్యం అంగీకరించకపోవడంతో మృతుని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. స్థానిక మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరు గోవిందరావు, పోలారావు, గాడి సత్యం, ముగడ రాజారావు, మజ్జి రమణి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన చేపట్టారు. దీంతో ఆసుపత్రి యాజమాన్యం ఏమీచేయలేక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులకు ఆన్‌లైన్‌లో మెరిట్ కార్డులు

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

జాతీయ ఉపకారవేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)లో ఎంపికైన విద్యార్థుల మెరిట్ కార్డులు విద్యార్థులకు అందుబాటులో జాప్యం జరుగుతున్న కారణంగా ఈ ఏడాది వెబ్ మెరిట్ కార్డులను ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ www.bse.ap.gov.inలో అందుబాటులో ఉంచామని సదర ఫలితాలను వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని డిఇఒ జి.పగడాలమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వెంటనే వెబ్సైట్ నుంచి వారి మెరిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకుని వారి పేరు, పుట్టిన తేదీ, తండ్రి లేదా తల్లి పేరు మొదలగు వివరాలు వారి ఆధార్ కార్డ్‌పైన ఉన్న విధంగానే (ఒక్క అక్షరం కూడా తేడా లేకుండా) ఉన్నవో లేదో తనిఖీ చేసుకుని విద్యా మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వారి స్కాలర్షిప్ పోర్టల్ www.scholarships.gov.inలో ఈ సంవత్సరం ఆగస్టు 31 లోపు దరఖాస్తు సమర్పించి, సంబంధిత పాఠశాల నోడల్ ఆఫీసర్, జిల్లా నోడల్ ఆఫీసర్ లాగిన్‌ల ద్వారా అప్రూవ్ చేయించుకోవాలని సూచించారు.

ముద్రించిన మెరిట్ కార్డ్‌లను త్వరలో డిఇఒ కార్యాలయానికి పంపుతున్నట్టు తెలిపారు. విద్యార్థి, తండ్రి పేర్లు, పుట్టిన తేదీ మెరిట్ కార్డులో ముద్రించబడిన విధంగా మాత్రమే ఆధార్ కార్డ్‌లో ఉండాలన్నారు. వివరాలు సరిపోలని విద్యార్థులు వెంటనే ఆధార్ మిస్‌మేచ్ వివరాలు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా డిఇఒకు అందజేయాలన్నారు. తప్పని సరిగా విద్యార్థి ఆధార్ విద్యార్థి బ్యాంక్ ఖాతాకు సీడ్ కాబడి, డిబిటి ద్వారా నగదు జమ అయ్యేలా ఏర్పాటు చేసుకోవాల్సిందిగా డిఇఒ తెలిపారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ
గుడివాడ యు.బి.ఐ. బ్రాంచి : 10-137, గ్రౌండ్ ఫ్లోర్, ఏలూరు రోడ్డు, గుడివాడ - 521301

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) శ్రీ సుంకర శ్రీనివాసరావు, తండ్రి : సత్యనారాయణ, ఫ్లాట్ నెం. 414ఎ, వేద అపార్ట్‌మెంట్స్, వలివర్తిపాడు రోడ్డు, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి, పిన్‌కోడ్ - 521301. **2) శ్రీ సుంకర సత్యనారాయణ,** తండ్రి : సూర్యనారాయణ, డి.నెం. 2/119, ఇలపర్రు గ్రామం, నందివాడ మండలం, కృష్ణా జిల్లా, ఎపి, పిన్‌కోడ్ - 521301

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం. ఇకనుండి SARFAESI చట్టం 8(6) హెచ్చరిక ప్రకటనగా పిలువబడును.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 22-02-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 19-07-2023**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. **రిజర్వు ధర రూ. 40,50,000/- (అక్షరాలా నలభై లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.**

(ఎ) కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 22-02-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

ఒక వేళ విఫలమైతే, పైన సూచించిన విధంగా బ్యాంక్, ఇ-వేలం ద్వారా ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.

షెడ్యూల్ ఆస్తి

శ్రీ సుంకర సత్యనారాయణ గారి పేరిట ఎ.పి. కృష్ణా జిల్లా, గుడివాడ, నాగవరప్పాడు, సమీప డి.నెం. 10-450-బి, ఆర్.ఎస్.నెం. 73/1బి వద్ద 353 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 2కి చెందిన స్థలము, **దక్షిణం :** రవికుమార్ గారి స్థలము, **పడమర :** గుడివాడ నుండి నూజివీడు వెళ్ళు రోడ్డు, **ఉత్తరం :** 9 అ॥ వెడల్పు దారి

తేది : 21-06-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుడివాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ
గుడివాడ యు.బి.ఐ. బ్రాంచి (55340): 10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) శ్రీ బొడ్డు శ్రీ నాగ రాజశేఖరరావు, తండ్రి : కృష్ణారావు, డి.నెం. 5-77, చిన్న తాడినాడ, విభరాంపురం, కలిదిండి, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 521 333. **2) శ్రీ బొడ్డు శ్రీ నాగ రాజశేఖరరావు,** తండ్రి : కృష్ణారావు, డి.నెం. 7-28, సాయి బాబా గుడి ఎదురుగా, టెలిఫోన్ నగర్, జనార్ధనపురం, నందివాడ మండలం, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 521 301. **3) శ్రీ బొడ్డు శ్రీ నాగ రాజశేఖరరావు,** తండ్రి : కృష్ణారావు, అమ్మా అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 411, శ్రీ నిధి ఎంప్లైర్, పెదపారుపూడి మండలం, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 521 263. **4) శ్రీమతి బొడ్డు బాల భారతి,** భర్త : బొడ్డు శ్రీ నాగ రాజశేఖరరావు, డి.నెం. 5-77, చిన్న తాడినాడ, విభరాంపురం, కలిదిండి, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 521 333. **5) శ్రీమతి బొడ్డు బాల భారతి,** భర్త : బొడ్డు శ్రీ నాగ రాజశేఖరరావు, డి.నెం. 7-28, సాయి బాబా గుడి ఎదురుగా, టెలిఫోన్ నగర్, జనార్ధనపురం, నందివాడ మండలం, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 521 301. **6) శ్రీమతి బొడ్డు బాల భారతి,** భర్త : బొడ్డు శ్రీ నాగ రాజశేఖరరావు, అమ్మా అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 411, శ్రీ నిధి ఎంప్లైర్, పెదపారుపూడి మండలం, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 521 263.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం. ఇకనుండి SARFAESI చట్టం 8(6) హెచ్చరిక ప్రకటనగా పిలువబడును.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-07-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 26-10-2023**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. **రిజర్వు ధర రూ. 53,55,000/- (అక్షరాలా యాభై మూడు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.**

(ఎ) కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-07-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

ఒక వేళ విఫలమైతే, పైన సూచించిన విధంగా బ్యాంక్, ఇ-వేలం ద్వారా ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.

షెడ్యూల్ ఆస్తి

ఐటమ్ నెం. 1 : ఐటమ్ నెం. 1 (ఎ) : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సి.నెం. 295/2012, రిఫరెన్స్ నెం. నిల్, డి. 10-05-2013 పియస్ మాదేపల్లి గ్రామ పంచాయితీ కన్ఫమ్డ్ టియల్‌పి నెం. 06/2013/ఇ ద్వారా జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ వారిచే అనుమతి పొందినది. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ జిల్లా, ఏలూరు మండలం, మాదేపల్లి గ్రామ పంచాయితీ, మాదేపల్లి గ్రామము, ఆర్.యస్.నెం. 125 మరియు ఆర్.ఎస్.నెం. 126 నందు 290.69 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 16 రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 17-57.00 అ॥, **దక్షిణం :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం 33 అ॥ వెడల్పు గల రోడ్డు - 50.00 అ॥, **పడమర :** ఏలూరు నుండి కైకలూరు రోడ్డు - 58.00 అ॥, **ఉత్తరం :** ఆదూరి రాజేశ్వరరావు గారి స్థలము - 41.00 అ॥. పై హద్దుల మధ్యలోని 290.69 చ॥గ॥లకు సమానమైన 243.05 చ॥మీ॥ల విస్తీర్ణంగల ఖాళీ స్థలము.

ఐటమ్ నెం. 1 (బి) : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సి.నెం. 295/2012, రిఫరెన్స్ నెం. నిల్, డి. 10-05-2013 పియస్ మాదేపల్లి గ్రామ పంచాయితీ కన్ఫమ్డ్ టియల్‌పి నెం. 06/2013/ఇ ద్వారా జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ వారిచే అనుమతి పొందినది. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ జిల్లా, ఏలూరు మండలం, మాదేపల్లి గ్రామ పంచాయితీ, మాదేపల్లి గ్రామము, ఆర్.యస్.నెం. 125 మరియు ఆర్.ఎస్.నెం. 126 నందు 209.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 17 రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 18-57.00 అ॥, **దక్షిణం :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం 33 అ॥ వెడల్పు గల రోడ్డు - 33.00 అ॥, **పడమర :** ఫ్లాట్ నెం. 16-57.00 అ॥, **ఉత్తరం :** ఆదూరి రాజేశ్వరరావు గారి స్థలము - 33.00 అ॥. పై హద్దుల మధ్యలోని 209.00 చ॥గ॥లకు సమానమైన 174.75 చ॥మీ॥ల విస్తీర్ణంగల ఖాళీ స్థలము.

ఐటమ్ నెం. 1 (సి) : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సి.నెం. 295/2012, రిఫరెన్స్ నెం. నిల్, డి. 10-05-2013 పియస్ మాదేపల్లి గ్రామ పంచాయితీ కన్ఫమ్డ్ టియల్‌పి నెం. 06/2013/ఇ ద్వారా జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ వారిచే అనుమతి పొందినది. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ జిల్లా, ఏలూరు మండలం, మాదేపల్లి గ్రామ పంచాయితీ, మాదేపల్లి గ్రామము, ఆర్.యస్.నెం. 125 మరియు ఆర్.ఎస్.నెం. 126 నందు 209.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 18 రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 19-57.00 అ॥, **దక్షిణం :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం 33 అ॥ వెడల్పు గల రోడ్డు - 33.00 అ॥, **పడమర :** ఫ్లాట్ నెం. 17-57.00 అ॥, **ఉత్తరం :** ఆదూరి రాజేశ్వరరావు గారి స్థలము - 33.00 అ॥. పై హద్దుల మధ్యలోని 209.00 చ॥గ॥లకు సమానమైన 174.75 చ॥మీ॥ల విస్తీర్ణంగల ఖాళీ స్థలము.

ఐటమ్ నెం. 2 : ఏలూరు యస్.ఆర్.ఓ. నందు రిజిస్టర్ కాబడిన 17-05-2018 తేదీగల రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 5018/2018 ప్రకారం శ్రీమతి బొడ్డు బాల భారతి, భర్త : శ్రీ నాగ రాజశేఖరరావు పేరునగల ఆస్తి)

ఐటమ్ నెం. 2 (ఎ) : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సి.నెం. 295/2012, రిఫరెన్స్ నెం. నిల్, డి. 10-05-2013 పియస్ మాదేపల్లి గ్రామ పంచాయితీ కన్ఫమ్డ్ టియల్‌పి నెం. 06/2013/ఇ ద్వారా జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ వారిచే అనుమతి పొందినది. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ జిల్లా, ఏలూరు మండలం, మాదేపల్లి గ్రామ పంచాయితీ, మాదేపల్లి గ్రామము, ఆర్.యస్.నెం. 125 మరియు ఆర్.ఎస్.నెం. 126 నందు 209.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 19 రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 20-57.00 అ॥, **దక్షిణం :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం 33 అ॥ వెడల్పు గల రోడ్డు - 33.00 అ॥, **పడమర :** ఫ్లాట్ నెం. 18 -57.00 అ॥, **ఉత్తరం :** ఆదూరి రాజేశ్వరరావు గారి స్థలము - 33.00 అ॥. పై హద్దుల మధ్యలోని 209.00 చ॥గ॥లకు సమానమైన 174.75 చ॥మీ॥ల విస్తీర్ణంగల ఖాళీ స్థలము.

ఐటమ్ నెం. 2 (బి) : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సి.నెం. 295/2012, రిఫరెన్స్ నెం. నిల్, డి. 10-05-2013 పియస్ మాదేపల్లి గ్రామ పంచాయితీ కన్ఫమ్డ్ టియల్‌పి నెం. 06/2013/ఇ ద్వారా జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ వారిచే అనుమతి పొందినది. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ జిల్లా, ఏలూరు మండలం, మాదేపల్లి గ్రామ పంచాయితీ, మాదేపల్లి గ్రామము, ఆర్.యస్.నెం. 125 మరియు ఆర్.ఎస్.నెం. 126 నందు 209.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 20 రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 21-57.00 అ॥, **దక్షిణం :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం 33 అ॥ వెడల్పు గల రోడ్డు - 33.00 అ॥, **పడమర :** ఫ్లాట్ నెం. 19 -57.00 అ॥, **ఉత్తరం :** ఆదూరి రాజేశ్వరరావు గారి స్థలము - 33.00 అ॥. పై హద్దుల మధ్యలోని 209.00 చ॥గ॥లకు సమానమైన 174.75 చ॥మీ॥ల విస్తీర్ణంగల ఖాళీ స్థలము.

ఐటమ్ నెం. 2 (సి) : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సి.నెం. 295/2012, రిఫరెన్స్ నెం. నిల్, డి. 10-05-2013 పియస్ మాదేపల్లి గ్రామ పంచాయితీ కన్ఫమ్డ్ టియల్‌పి నెం. 06/2013/ఇ ద్వారా జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ వారిచే అనుమతి పొందినది. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ జిల్లా, ఏలూరు మండలం, మాదేపల్లి గ్రామ పంచాయితీ, మాదేపల్లి గ్రామము, ఆర్.యస్.నెం. 125 మరియు ఆర్.ఎస్.నెం. 126 నందు ఫ్లాట్ నెం. 21లో 209.00 చ॥గ॥లలో పడమరవైపున పార్ట్ 158.3 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 21లో మిగిలిన పార్ట్-57.00 అ॥, **దక్షిణం :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం 33 అ॥ వెడల్పు గల రోడ్డు - 33.00 అ॥, **పడమర :** ఫ్లాట్ నెం. 20 -57.00 అ॥, **ఉత్తరం :** ఆదూరి రాజేశ్వరరావు గారి స్థలము - 25.00 అ॥. పై హద్దుల మధ్యలోని 158.30 చ॥గ॥లకు సమానమైన 132.33 చ॥మీ॥ల విస్తీర్ణంగల ఖాళీ స్థలము.

తేది : 21-06-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుడివాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మోడీ 3.0 రిపోర్ట్‌కార్డు

- ప్రశ్నాపత్రాల లీకేజీ, వంతెనలు కూలటం, రైలు ప్రమాదాలు
- మొదటి నెలలో మోడీ ప్రభుత్వ పనితీరు



న్యూఢిల్లీ : 1952లో జరిగిన మొదటి పార్లమెంటరీ ఎన్నికల నాటి నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఇంతగా తన రేటింగ్‌ను దిగజార్చుకోలేదు. అలాంటిది వరుసగా మూడో సారి తక్కువ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన.. మోడీ రేటింగ్ మాత్రం దిగజారిందనే చెప్పాలి. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అది నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (అండర్ గ్రాడ్యుయేట్) (నీట్..యూజీ) పేపర్ లీక్ కావచ్చు. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) రద్దు కావచ్చు. ఇలాంటి మరెన్నో మచ్చుతునకలు ఉండొచ్చు. ఏదేమైనా ఆ తర్వాత నీట్–పీజీ పరీక్ష వాయిదా పడింది. ఢిల్లీ విమానాశ్రయంలో పందిరి కూలింది. ప్రాణనష్టమేమీ జరగకపోవటంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇలాంటి ప్రమాదాలే గుజరాత్‌లోనూ జరిగాయి. మధ్యప్రదేశ్, బీహార్‌లలో పదిహేను రోజుల వ్యవధిలోనే డజనుకుపైగా వంతెనలు కూలిపోయాయి. జూన్ 4 లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజు నుంచి దాదాపు ప్రతిరోజూ ఇలాంటి వార్తలే ప్రముఖ శీర్షికలుగా నిలిచాయి.

రామమందిరంలోనూ..

అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరంలో నీరు చేరడం, దాని కాంప్లెక్స్‌లో నీరు నిండిపోవడం కూడా చూశాం. ఇది వర్షాకాలంలో అక్కడి డ్రెయినేజీ వ్యవస్థను సైతం బహిర్గతం చేసింది. ఈ విషయంపై ఆలయ ట్రస్ట్ నిరాకరించినప్పటికీ, రామమందిరం ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్, రుతుపవనాల సీజన్‌లో కురిసిన వర్షం నీరు పైకప్పు నుంచి ఆలయంలోకి వచ్చిందని వెల్లడించారు.

సస్పెన్షన్ డ్రామా

రామమందిర కట్టడంలో ఉన్న లోపాలను ఎత్తిచూపడం యోగి సర్కార్‌కు ఆగ్రహం తెప్పించింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీ నీటి ఎద్దడి, రోడ్లపై గుంతల కారణంగా ఆరుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు వేసింది. అది చాలదన్నట్టు ఇటీవల హత్రాస్‌లో తొక్కిసలాటలో భోలే బాబా 121 మందిని పొట్టనపెట్టుకుంటే.. ఆయన పేరేలేకుండా సిట్ నివేదిక ఇచ్చి చేతులు దులుపుకున్నదని ఉత్తర ప్రదేశ్ జనం మండిపడుతున్నారు.

ఈ పరిణామాలన్నీ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) పాలిత రాష్ట్రాల్లోనే చోటు చేసుకోవడంతో కేంద్రంలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ ప్రతిష్ట దిగజారింది.

బీహార్, ఉత్తరప్రదేశ్ లేదా మరెక్కడైనా సరే, ఇంజినీర్లను, నిర్మాణ పనులలో నిమగ్నమైన సంస్థలను నిందించడం ద్వారా ప్రభుత్వాలు సరిపెట్టుకున్నాయి. ఆదిత్యనాథ్ ప్రభుత్వ చర్యను నితీశ్ కుమార్ నేతృత్వంలోని సర్కార్ కూడా ఫాలో అయ్యింది. ఏకంగా 16 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేసింది. వంతెనలు కూలిపోవడానికి వారినే బాధ్యులను చేసింది. నిర్మాణ పనులు చేపట్టిన ప్రముఖ సంస్థల జోలికెళ్లకపోవటం విశేషం.

ఈ ఘటనలన్నీ కేవలం ఒక నెలలోనే జరిగాయి. అది కూడా చాలా ఏళ్లుగా డబుల్ ఇంజిన్ సర్కార్‌లు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే జరుగుతున్న తీరు పలు అనుమానాలు, సందేహాలకు దారితీస్తోంది. కిక్‌బ్యాక్‌లు, కమీషన్లు గత పాలనలో కూడా చాలా ఆచరణలో ఉన్నాయి.

ఇదేం తీరు..

ప్రతి దానికీ ఇంజినీర్లనే తప్పుపట్టడం సరైంది కాదన్న వాదన వినిపిస్తోంది. పొలిటీషియన్– బ్యూరోక్రాట్– ఇంజినీర్ అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకుని, నేరంలో ముగ్గురి పాత్రను నిగ్గుతేల్చాలి.

కఠిన వాస్తవాలేమిటంటే..

ఇటీవల నిర్మించిన చాలా నిర్మాణాలు నిర్ణీత కాలవ్యవధి ప్రకారం జరగలేదని స్పష్టమవుతోంది. అందువల్లే చిన్నపాటి వర్షానికి నేలకూలుతున్నాయి .లీకేజీలు జరుగుతున్నాయి. నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లే కాదు.. నిర్మాణంలో పాల్గొన్న కార్మికులందరిపై ఒత్తిడి పెరుగుతోంది. హడావుడిగా ప్రారంభోత్సవాల కోసం.. తక్కువ గడువులోపు పని చేయాల్సివస్తోంది. సార్వత్రిక ఎన్నికలలోపు పూర్తి చేయాలని రాజకీయ నాయకులు కోరుతుండడంతో అవి తక్కువ రోజుల్లోనే కూలిపోతున్నాయి.

రైలు ప్రమాదాలు

మూడోసారి మోడీ అధికారంలోకి వచ్చాక.. తన క్యాబినెట్‌లో మరోసారి రైల్వేమంత్రిగా అశ్విని వైష్ణవ్‌ను ఎంపిక చేశారు. అయినా రైలు ప్రమాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. చరిత్రను తిరగేస్తే.. గూడ్స్ రైలు పట్టాలు తప్పితేనే నాటి కేంద్ర రైల్వేమంత్రి రాజీనామా చేశారు. ఇప్పుడు లెక్కలేనన్ని రైలు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవటం లేదు. ఎక్స్‌గ్రేషియాలు ఇచ్చేసి...తమ పని అయిపోయింది అనుకుంటున్నారు. మరో రైలు ప్రమాదం జరిగినప్పుడు చూసుకుందామనే ధోరణి మోడీ సర్కార్‌లో కనిపిస్తోంది. వాస్తవానికి రైలు ప్రమాదాలు అరికట్టడానికి నిపుణులిచ్చే సలహాలను ఈ ప్రభుత్వం తేలిగ్గా తీసుకుంటోంది. నెలరోజుల రిపోర్టు కార్డు చూస్తే.. మోడీ చెప్పిన అభివృద్ధి జనం కండ్లకు కనిపించటంలేదు. అధికారంలోకి వచ్చినప్పటినుంచి పార్ల మెంట్ ఆవరణలో ఉన్న గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను తొల గించటం వరకే పరిమితమైంది. మండుతున్న మణిపూర్‌కు వెళ్లి పరామర్శించటం కానీ, జలదిగ్బంధంలో ఉన్న అసోం సహా పలు రాష్ట్రాలకు వెళ్లి.. బాధితులను పట్టించుకోవటం లేదు దేశ సమస్యల్ని ప్రధాని గాలికొదిలేసి, విదేశీ చక్కర్లు కొడుతున్నారని ప్రతిపక్షాలు, జనం చర్చించుకుంటున్నారు.

వ్యవ'సాయం' ఏదీ..?

- 30 శాతానికే నాట్లు పరిమితం
- కూటమి హామీ అమలుకు ఎదురుచూపు
- పిఎం కిసాన్ నిధులుకే కేంద్రం పరిమితం

ప్రజాశక్తి– రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లాలో రైతన్నలు పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు ఏటా రూ.20,000 ఇస్తామని ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన విషయం విదితమే. కొత్త ప్రభుత్వం కొలువుదీరి నెల రోజులు గడుస్తున్నప్పటికీ పెట్టుబడి సాయంపై ఎటువంటి ప్రకటనా చేయకపోవటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాలో 1.94 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరుగతుందని అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో జూన్ 1వ తేదీ నుంచి గోదావరి ఆయకట్టుకు నీరు విడుదల చేయడంతో పాటు మెట్ట సాగుకు ఊతమందించేలా పుష్కర ఎత్తిపోతల పథకం నుంచి కూడా సాగు నీటిని విడుదల చేశారు. వాతావరణ పరస్థితులు అనుకూలంగా ఉండటంతో జిల్లా వ్యాప్తంగా సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని 18 మండలాల్లో (రాజమండ్రి సిటీ మినహా) సుమారు 58 వేల ఎకరాల్లో వరి నాట్లు వేశాయి. సాగు విస్తీర్ణంలో కేవలం 30 శాతం మాత్రమే నాట్లు పడినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. చాగల్లు మండలంలో అత్యధికంగా 75 శాతం నాట్లు పడగా, గోకవరం మండలంలో అత్యల్పంగా 1 శాతం మాత్రమే నాట్లు పడ్డాయి. బిక్కవోలు, కోరుకొండ, సీతానగరం, దేవరపల్లి, గోపాలపురం, పెరవలి, తాళ్లపూడి, నల్లజర్ల మండలాల్లో 20 శాతం కూడా మించలేదు. అత్యధిక మండలాల్లో నార్లు సిద్ధంగా ఉంచుకున్నారు. మరో రెండు వారాల్లో 100 శాతం నాట్లు పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. పెట్టుబడి సాయం లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన విషయం విదితమే. ఉమ్మడి మేనిఫెస్టో అంటూ టిడిపి అధినేత సైతం ప్రకటించారు. ఆచరణలో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధి నుంచి తొలి విడత సాయాన్ని గత నెల 18న రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ చేసి చేతులు దులుపుకుంది. ఆ మొత్తం ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఉపయోగ పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎడాదికి రూ.20,000 ఇస్తామంటూ మేనిఫెస్టోలో ప్రకటించింది. గత నెలాఖరులో మంత్రులతో తొలి క్యాబినెట్ భేటీ కూడా ముగిసింది. అయినా రైతుల పెట్టుబడి సాయంపై చిలాంటి ప్రకటన చేయలేదు. కొన్నేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగుపనులు ప్రారంభంలో రైతు భరోసా పేరుతో రూ.13500 చొప్పున రైతుల ఖాతాలలో జమ చేశాయి. భూమి లేని కౌలు రైతులకు సిసి కార్డులు అందజేసి సకాలంలో రుణాలు అందించారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా సాగు పనులు ముమ్మరంగా ఉన్నాయి. దుక్కులు దున్నడం, విత్తనాల కొనుగోలు, నారుమళ్ల తయారీ, నాట్లు వేసేందుకు. చెరువులకు పెట్టుబడి సాయం అవసరం ఉంది. ఈ నేపథ్యంలో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజలపై పెరుగుతున్న వైద్య భారం

హెల్త్ బడ్జెట్ రెట్టింపు చేయాలి : కె.సుజాతరావు

న్యూఢిల్లీ : ప్రజలపై వైద్య భారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. జిడిపిలో 2.5 శాతం మేజిక్ ఫిగర్‌కి అనుగుణంగా ప్రజారోగ్య వ్యయాన్ని పెంచడం వెనుక బిజెపి ప్రభుత్వం లక్ష్యం ఉద్దేశపూర్వకంగా ప్రజలపై భారాలను మోపడమే. ప్రస్తుతం మొత్తం ఆరోగ్య వ్యయం దాదాపు 3.5 శాతం. ఇందులో ప్రజారోగ్య వ్యయం సుమారు 1.35 శాతం మాత్రమే. అంటే తక్కువ ప్రజావ్యయంతో వైద్య ఖర్చుల కోసం ప్రజల జేబులకు చిల్లు పడేలా చేస్తోంది. దీంతో హెల్త్ బడ్జెట్‌ను రెట్టింపు చేయాలని, అందుకు ఇదే సరైన సమయమని భారత మాజీ వైద్య కార్యదర్శి కె.సుజాత రావు సూచించారు.

వేతనాల్లో పెరుగుదల లేకపోవడం, అధిక ధరలు, రుణాల ఊబిలో కూరుకుపోయిన లక్షలాది కుటుంబాలపై పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి, కరోనా మహమ్మారి తీవ్ర ప్రభావం చూపాయి. ఈ సమయంలో ఆరోగ్య సంరక్షణ అందుబాటులో లేకపోవడంతో వైద్య ఖర్చులు వారి స్తోమతను మించిపోయాయి. గ్రామాల్లో సుమారు 13.4 శాతం కుటుంబాలు, పట్టణాల్లో 8.5 శాతం కుటుంబాలు వైద్య ఖర్చులు చెల్లించేందుకు అప్పులు చేస్తున్నారు. మిగిలిన కుటుంబాలు ఉచిత వైద్య సంరక్షణ కోసం యత్నించడం లేదా ఆరోగ్య సంరక్షణను పట్టించుకోవడం లేదు. లేదా వారికి అందుబాటులో ఉండే నాసిరకం సంరక్షణా చర్యలను (ఆర్ఎంపిలు) ఆశ్రయిస్తున్నారు. దాదాపు 60–80 మిలియన్ల కుటుంబాలు వైద్య సంరక్షణలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు అంచనా.

దీర్ఘకాలిక, సీజనల్ వ్యాధుల తట్టుకునే సామర్థ్యం పెంపు

దీర్ఘకాలిక, సీజనల్ వ్యాధుల భారాలను తట్టుకునే సామర్థ్యాన్ని అన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలో మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. అంటువ్యాధులను సులభంగా ఎదుర్కొనే అవకాశం ఉన్నప్పటికీ .. నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు తీవ్రంగా మారతాయి. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు స్థిరమైన, సంరక్షణ వ్యవస్థ అత్యవసరం. వీటికోసం స్థిరమైన, సమగ్రమైన ఆరోగ్య వ్యవస్థలో భాగంగా అత్యాధునిక సాంకేతికత, మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ చేపట్టాల్సి వుంటుంది. వీటి కోసం అధిక నగదు అవసరమౌతుంది.

తాత్కాలిక చర్యలతో సరిపెడుతున్న భారత్

పలు దేశాలు సంస్కరణలను ప్రవేశపెట్టి రోగులకు అందుబాటులో ఉండేలా ఆరోగ్య వ్యవస్థలను పునరుద్ధరిస్తుండగా, భారతదేశం సమయాన్ని వృథా చేస్తోంది. బడ్జెట్‌లో వైద్య కోసం కేటాయింపులను తగ్గించడం, ఆరోగ్య సంక్షోభం తలెత్తినపుడు తాత్కాలిక చర్యలను ఆశ్రయిస్తోంది. కేవలం సామాజిక ఆరోగ్య బీమా సబ్సిడీ కింద హామీ ఇచ్చిన మొత్తాన్ని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలు, రూ.15 లక్షలు పెంచడం వంటివి చేపడుతూ చేతులు దులుపుకుంటోంది. హామీ మొత్తాన్ని పెంచడం అర్థరహితం. లోపభూయిష్టమైన ఆరోగ్యవ్యవస్థను సరిదిద్దకుండా ఉదాసీనంగా వ్యవహరించడంతో సమానం.

వైద్యరంగం కేటాయింపులపై అంచనాలు


మరికొన్ని రోజుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టనుండటతో వైద్య రంగం కేటాయింపులపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 2010 నుండి ప్రభుత్వ వ్యయం జిడిపి నిష్పత్తిలో 1.12 శాతం నుండి 1.35 శాతం వరకు ఉంది. స్థూలంగా కేంద్ర బడ్జెట్ కేటాయింపులు 2012–13లో రూ.25,133 కోట్ల నుండి 2023–24 నాటికి రూ.86,175 కోట్లకు పెరిగినప్పటికీ.. కేంద్ర ఆరోగ్య బడ్జెట్‌లో జిడిపి నిష్పత్తి దాదాపు 0.27 శాతంగా ఉంది. రాష్ట్రాలు తమ రెవెన్యూ బడ్జెట్‌లో 8 శాతం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ.. కేవలం సగటున 5 శాతం ఖర్చు చేస్తున్నాయి. బీహార్ వంటి పేద రాష్ట్రాల్లో ప్రజారోగ్య వ్యయం అత్యంత తక్కువగా ఉంది.

ఈ అసమానతలను కేంద్రం బడ్జెట్‌ల కేటాయింపుతో తొలగించాలి. ఆయుష్మాన్ భారత్ (పిఎంజెఎవై) కేటాయింపులు తక్కువగా ఉండేలా చూడాలి. దీనిలో ఔట్ పేషెంట్ కేర్‌కి బీమా కల్పించదు. బీహార్, రాజస్థాన్, యుపి, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్; జార్ఖండ్, అస్సాం, ఒడిస్సా వంటి రాష్ట్రాల్లో ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. ఆయా రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా పెరగాలి. ముఖ్యంగా ఎన్‌హెచ్‌ఎం కోసం అదనంగా 4 శాతం ఆరోగ్య సెస్ కింద సేకరించిన మొత్తాన్ని వైద్య బడ్జెట్‌కు కేటాయించాలి. ఇప్పటివరకు సేకరించిన మొత్తం రూ.69,063 కోట్లలో 25 శాతం మాత్రమే ఆరోగ్య మంత్రిత్వ శాఖకు బదిలీ అయ్యింది.

ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడంతో పాటు షుగర్, హెపటైటిస్‌కు గురయ్యే వారి కోసం ఆరోగ్య బీమా ప్రీమియంలపై 18 శాతం జిఎస్‌టి, ఇన్సులిన్, హెపటైటిస్ నిర్ధారణ ఉత్పత్తులపై జిఎస్‌టి విధింపులను క్రమబద్ధీకరించాల్సి వుంది.

పన్ను చెల్లించే ప్రజల హక్కులు, ప్రతిపాదించిన అభివృద్ధి నమూనాలో రాష్ట్రాలు ప్రముఖ పాత్ర పోషించాలనేది ఆరోగ్య రంగం లక్ష్యం. ఆరోగ్యం ప్రజా ప్రయోజనమా, మానవ అభివృద్ధికి ఆరోగ్యకరమైన శ్రేయస్సు పునాది అవసరం, పౌరులు పన్నులు చెల్లించేటప్పుడు రాష్ట్రంతో చేసుకున్న సామాజిక ఒప్పందంలో ఆరోగ్యం ఒక భాగమా, అనారోగ్యంతో ఉన్నవారికి సాయం అందించాల్సిన సామాజిక బాధ్యత ఉందా? ఈ ప్రశ్నలకు సానుకూల సమాధానం కావాలంటే.. పనిచేయని వైద్య వ్యవస్థలను సరిదిద్దడాన్ని ప్రారంభించడంతో పాటు వైద్య బడ్జెట్ కేటాయింపులను రెట్టింపు చేయాల్సి వుంది. రాజకీయ ఏకాభిప్రాయంతో సాధించాల్సి వుంది. ఇతర దేశాలు ఈ మార్గంలో అభివృద్ధిని సాధించి చూపాయి. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలనే ఆకాంక్షకు విశ్వసనీయతను కలిగించేందుకు భారత్ ఇప్పుడు ఆయా దేశాల మార్గాన్ని అనుసరించాల్సి వుంది.

సెప్టెంబర్ 7న 'లక్కీ భాస్కర్' విడుదల



మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తున్న చిత్రం 'లక్కీ భాస్కర్'. వైవిధ్యమైన పీరియాడికల్ డ్రామాతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లుగా సమాచారం. 1980–90ల కాలంలో అసాధారణ స్థాయికి చేరుకున్న ఒక సాధారణ బ్యాంక్ క్యాషియర్ ప్రయాణాన్ని "లక్కీ భాస్కర్" చిత్రంలో చూపించనున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. సెప్టెంబర్ ఏడోతేదీన ఈ సినిమాను విడుదల చేయనున్నట్లుగా మేకర్లు ప్రకటించారు. 'లక్కీ భాస్కర్" చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్రం కోసం నిర్మాతలు 80ల నాటి ముంబై నగరాన్ని హైదరాబాద్‌లో భారీ సెట్‌లతో పునర్నిర్మించారు. అలాగే ఆ కాలం నాటి బ్యాంకులను పోలి ఉండే భారీ బ్యాంక్ సెట్‌ను కూడా రూపొందించాం' అని పేర్కొన్నారు. ప్రముఖ కళా దర్శకుడు బంగ్లాన్ విస్తృతంగా పరిశోధించి, అద్భుతమైన సెట్‌లను రూపొందించారు. ప్రతి సెట్‌లో సహజత్వం ఉట్టిపడేలా చేసి, 80ల నాటి ముంబై నగరాన్ని అందంగా సృష్టించారు. దర్శకుడు వెంకీ అట్లూరి ఆలోచనకు తగ్గట్టుగా ప్రముఖ ఛాయాగ్రాహకుడు నిమిష్ రవి లక్కీ భాస్కర్ ప్రయాణాన్ని ఆకర్షణీయంగా కెమెరాలో బంధించారు. దుల్కర్ సల్మాన్‌కు జంటగా మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

నేడు 'తంగలాన్' ట్రైలర్ విడుదల



స్టూడియో గ్రీన్ ఫిలింస్ నిర్మాణంలో దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్న, విక్రమ్ నటిస్తున్న 'తంగలాన్' సినిమా ట్రైలర్ బుధవారం విడుదల కానుంది. పీరియాడిక్ యాక్షన్ మూవీగా ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యథార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్' సినిమా త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై తదితరులు నటిస్తున్నారు.

'డార్లింగ్' ట్రైలర్ విడుదల



హీరోగా ప్రియదర్శి, హీరోయిన్‌గా నభా నటేష్ నటించిన తాజా చిత్రం 'డార్లింగ్'. ఈ సినిమా ట్రైలర్‌ను అతిథులుగా హీరో విశ్వక్ సేన్, డైరెక్టర్ అశ్విన్ రామ్ ఆవిష్కరించారు. రెండేళ్ల కిందట ఆమె ప్రమాదానికి గురయ్యారు. దాని నుంచి తేరుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తున్నారు. ఈ సందర్భంగా హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు చాలా మంది కుంగిపోయిన భావనకు గురవుతారు. కానీ నభా ఆ ప్రమాదం నుంచి తేరుకున్న తీరు ఎంతోమందికి స్ఫూర్తినిస్తుంది అని పేర్కొన్నారు. నటిగా ఆమెకున్న పట్టుదల, అంకితభావం చాలా గొప్పవని గుర్తుచేశారు. దర్శకుడు అశ్విన్ రామ్ స్పందిస్తూ డార్లింగ్ స్క్రిప్ట్‌ను కొందరు హీరోయిన్స్‌కు చెప్పినప్పుడు స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ క్యారెక్టర్ చేసేందుకు భయపడ్డారన్నారు. కమల్ హాసన్, విక్రమ్ లాంటి వాళ్లు ఇలాంటి పాత్రలతో మెప్పించారనేది వారి భయమన్నారు. కానీ నభాకు స్టోరీ చెప్పినప్పుడు ఇంతేనా.. చేస్తాను అని చెప్పారన్నారు. నభా నటేష్ మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన తర్వాత ఎలాంటి మూవీ చేయాలని ఆలోచిస్తున్న టైమ్‌లో డార్లింగ్ ఆఫర్ తనకు వచ్చిందన్నారు. ఇలాంటి పాత్రలో నటించాలనేది తన కోరికగా వివరించారు. ప్రియదర్శితో కలిసి నభా నటేష్ లీడ్ రోల్‌లో నటించిన డార్లింగ్ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు.



'మిరాజ్' షూటింగ్ పూర్తి

హీరోగా చరణ్, హీరోయిన్‌గా దీపిక నటించిన చిత్రం 'మిరాజ్'. విష్ణుదేవ్ రచన, దర్శకత్వంలో తామాడ ప్రదీప్ మేనేజర్‌గా తెలుగు, ఒడియాలో ద్విభాషా చిత్రంగా నిర్మాణం జరిగింది. తారాగణంగా దుర్గా కళ్యాణి, లక్ష తామాడ కీర్తన, దీపిక, ఆర్.శృతి, ఎం.శృతి, ఎం.స్వాతి, ఎం.మహాలక్ష్మి నటించారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా శరత్, డిఒపిగా ఎండిబి ఖలీల్, ఫైట్‌మాస్టర్‌గా కరాటే మిషన్, ప్రొడక్షన్ రాజేష్, మేకప్ తారా వ్యవహరించారు. విలన్ పాత్రల్లో క్యారెక్టర్ ఆర్టిస్టులు డాక్టర్ కుమార్ నాయక్, రమేష్ యాదవ్ విలన్ పాత్రలో నటించారు. కెఎంసి ప్రొడక్షన్ బ్యానర్‌పై విష్ణుదేవ్ దర్శకత్వంలో కె.సత్యభాస్కర్ నిర్మించారు. దుర్గా కళ్యాణి, ఎస్.కాళిదాస్, బాలిక లోకనాథం,దుర్గా కళ్యాణి,ఎస్ కాళిదాస్, లోకనాథం శ్రీనివాస బాబ్జీ నటించారు. తుది షెడ్యూల్‌తోపాటుగా, క్లైమాక్స్ సీన్లు పూర్తిచేస్తామని మేకర్లు ప్రకటించారు. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు.


'ఆరి' ఫస్ట్‌లుక్ విడుదల



ఆర్ వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, డాక్టర్ తిమ్మప్ప నాయుడు పురిమెట్ల.పిహెచ్‌డి, శేషు మారంరెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, శ్రీనివాసరెడ్డి, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల కానుంది. మంగళవారంనాడు 'అరి' సినిమా నుంచి చతుర్, వితుర్‌గా శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర క్యారెక్టర్స్ ఫస్ట్ లుక్‌ను రివీల్ చేశారు. వీరిద్దరు పండితుల వేషధారణలో సంభాషిస్తున్న స్టిల్‌ను పోస్టర్‌గా విడుదల చేశారు. చతుర్, వితుర్ అనే పేర్లలోనే నవ్వు ధ్వనిస్తోంది. శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర ఈ పాత్రల్లో వినోదాన్ని అందించబోతున్నారు. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర, శుభలేఖ సుధాకర్ తదితరులు నటించారు.

టాప్‌సీడ్ సిన్నర్‌కు షాక్

- సెమీస్‌కు అల్కరాజ్
- క్వార్టర్స్‌లో మెద్వదెవ్ చేతిలో ఓటమి
- వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ





లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో పెను సంచలనం నమోదైంది. టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ అనూహ్యంగా క్వార్టర్‌ఫైనల్లోనే ఇంటిదారి పట్టాడు. మంగళవారం జరిగిన తొలి క్వార్టర్‌ఫైనల్లో సిన్నర్ 7–6(9–7), 4–6, 6–7(4–7), 6–2, 3–6తో 5వ సీడ్, రష్యాకు చెందిన మెద్వదెవ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. మూడో సెట్ ట్రైబ్రేక్‌లో సిన్నర్ ఓటమి మ్యాచ్ ఫలితంపై ప్రభావం చూపింది. ఇక 3వ సీడ్, టైటిల్ ఫేవరెట్, స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ సెమీస్‌కు చేరాడు. క్వార్టర్స్‌లో అల్కరాజ్ 5–7, 6–4, 6–2, 6–2తో 12వ సీడ్ టఫీ(అమెరికా)పై విజయం సాధించాడు. శుక్రవారం జరిగే సెమీస్‌లో అల్కరాజ్ 5వ సీడ్ మెద్వదెవ్‌తో తలపడనున్నాడు. నేడు జరిగే ఇతర క్వార్టర్స్‌లో 25వ సీడ్ మసెట్టితో ఫ్రిట్జ్, 9వ సీడ్ డి–మినార్(ఆస్ట్రేలియా)తో 2వ సీడ్ నొవాక్ జకోవిచ్(సెర్బియా) తలపడనున్నారు. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో నొవాక్ జకోవిచ్ 6–3, 6–4, 6–2తో 15వ సీడ్ రూనే(డెన్మార్క్)ను ఓడించి క్వార్టర్స్‌కు చేరాడు.

సెమీస్‌కు వేకిక్, పోలిని

మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి క్రొయేషియాకు చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారిణి డొన్నా వేకిక్, 7వ సీడ్, ఇటలీకి చెందిన పోలిని ప్రవేశించారు. మంగళవారం జరిగిన తొలి క్వార్టర్‌ఫైనల్లో వేకిక్ 5–7, 6–4, 6–1తో ఆస్ట్రేలియాకు చెందిన అన్‌సీడెడ్ రడౌసిక్‌పై చెమటోడ్చి నెగ్గింది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో వేకిక్ తొలి సెట్‌ను చేజార్చుకున్నా.. ఆ తర్వాత రెండు సెట్ల చేజిక్కించుకొనే సెమీస్‌కు చేరడం విశేషం. మరో క్వార్టర్స్‌లో పోలిని 6–2, 6–1తో 19వ సీడ్ నవ్వారో(అమెరికా)ను వరుససెట్లలో చిత్తుచేసి సెమీస్‌కు చేరింది. గురువారం జరిగే సెమీస్‌లో వేకిక్‌తో పోలిని తలపడనుంది. నేడు జరిగే ఇతర క్వార్టర్స్ పోటీల్లో 4వ సీడ్ రైబకినా(కజకిస్తాన్)తో స్విటోలినా(ఉక్రెయిన్), 13వ సీడ్ ఒస్టాపెంకోతో, 31వ సీడ్ క్రేజికోవా తలపడనున్నారు. సోమవారం రాత్రి జరిగిన ప్రి క్వార్టర్స్‌లో క్రేజికోవా 7–5, 6–3తో 11వ సీడ్ కొలిన్స్(అమెరికా)ను వరుససెట్లలో ఓడించగా.. మరో ప్రి క్వార్టర్స్‌లో ఒస్టాపెంకో 6–2, 6–3తో పుటెన్సివా(కజకిస్తాన్)ను ఓడించి క్వార్టర్స్‌కు చేరారు.



బుమ్రా, మంధానకు ఐసిసి అవార్డులు

దుబాయ్: టీమిండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా, మహిళా క్రికెటర్ స్మృతి మంధానాలకు ఐసిసి అవార్డులు వరించాయి. ఐసిసి అవార్డులు రెండు విభాగాల్లోనూ భారత ప్లేయర్స్‌కే వరించడం చరిత్రలో ఇదే తొలిసారి. గత కొంతకాలంగా అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రతినెల అత్యుత్తమ ఆటగాళ్లకు అవార్డును ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జూన్ నెలకుగాను పురుషుల విభాగంలో పేసర్ బుమ్రాకు, మహిళల విభాగంలో స్మృతి మంధాన ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ఐసిసి టి20 ప్రపంచకప్ ఫైనల్లో అత్యుత్తమ బౌలింగ్‌తో మెరిసినందుకు బుమ్రాకు, దక్షిణాఫ్రికా మహిళలతో జరిగిన వన్డే సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలతో పాటు రాణించిన మంధానాకు ఈ అవార్డులు దక్కాయి. భారత పేసర్‌కు ఐసిసి అవార్డు దక్కడం ఇది రెండోసారి. గతంలో భువనేశ్వర్ కుమార్‌కు తొలిసారి ఐసిసి అవార్డు వరించింది. ఇక మహిళల విభాగంలో హర్మన్ ప్రీత్, దీప్తి శర్మతోపాటు ఈ అవార్డుకు ఎంపికైన మూడో ప్లేయర్ మంధాన మాత్రమే.

శ్రీలంక సిరీస్‌కు రోహిత్ దూరం

ముంబయి: టీమిండియా ఈనెలలో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనల మూడు వన్డేలు, మూడు టి20 సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌కు కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి, ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాలకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. టి20లకు రోహిత్, కోహ్లి గుడ్‌బై చెప్పడంతో కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా వ్యవహరించనున్నాడు. మరోవైపు కేఎల్ రాహుల్ కూడా కెప్టెన్ రేసులో ఉన్నాడు. ఈ క్రమంలో ఎవరో ఒకరికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే సూచనలున్నాయి. సీనియర్లు విశ్రాంతి కోరడంతో బిసిసిఐ అంగీకరించినట్లు సమాచారం. వాస్తవానికి రోహిత్ శర్మ గత ఆరునెలలుగా విశ్రాంతి లేకుండానే ఆడుతూ వస్తున్నాడు. డిసెంబర్–జనవరిలో జరిగిన దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్, ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 ఇంటర్నేషనల్, ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్, ఐపిఎల్, టి20 ప్రపంచకప్ వరకు బిజీబిజీగా గడిపాడు. శ్రీలంక పర్యటనలో భారత జట్టు మూడు టీ20లు ఆడనున్నది. తొలి టి20 ఈ నెల 27న, రెండో టి20 ఈ నెల 28న, మూడో టి20 ఈ నెల 30న జరుగనుంది. ఇక వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆగస్టు 2, మూడో వన్డే 7న జరుగనున్నది. రోహిత్, విరాట్ ఇద్దరు లంక టూర్‌కు దూరం కానుండగా.. మళ్లీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో తలపడనున్నది. అలాగే, టీమిండియా సెప్టెంబర్–జనవరి మధ్య పది టెస్టులు ఆడనున్నది. ఈ సిరీస్‌లకు సీనియర్లు అందుబాటులో ఉండనున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. బంగ్లాదేశ్‌తో భారత్ రెండు టెస్టులు, ఆ తర్వాత న్యూజిలాండ్‌తో మూడు టెస్టు మ్యాచ్‌లతో పాటు ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ ఆడనుంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి నుంచి మార్చి మధ్య జరుగనున్నది.




మీకోసం

ప్రతిరోజూ నారింజ పండ్ల రసం తీసుకుంటే కిడ్నీలో రాళ్ల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

జీవన సౌరభం

మనిషి వ్యక్తిత్వం మంచిదైతే పనిగట్టుకుని పొగడాల్సిన అవసరం లేదు. గుర్తింపు దానంతట అదే వస్తుంది.

ముందు చూపు



పూర్వం లక్ష్మీపురంలో ఉంటున్న విశ్వనాథం ఇక అక్కడ వ్యవసాయం చేయలేక పట్నం వెళ్ళి ఏదన్నా వ్యాపారం చేయాలని అనుకున్నాడు. భార్య సత్యవతిని తీసుకుని పొలం, ఇల్లు అమ్మిన డబ్బుతో పట్నానికి చేరుకున్నాడు. అక్కడే ఓ పాత రైస్ మిల్లు తీసుకుని బియ్యం వ్యాపారం ప్రారంభించాడు. ముందు నుంచి ఆ మిల్లులో పనిచేస్తున్న వారిచేతే పనులు చేయిస్తూ "చూడండి నేను కావాలంటే కొత్త వారిని పనిలో పెట్టుకోగలను. కానీ, ఇన్నాళ్ల నుంచి ఈ మిల్లు లోనే పనిచేస్తున్న మిమ్మల్ని వెళ్లి పొమ్మనలేక పని ఇచ్చాను. నాకు పని ముఖ్యం. పనిలో అలసత్వం మాత్రం చూపించొద్దు' అన్నాడు. 'లేదు బాబు మేమంతా శ్రద్ధగా పని చేస్తాం' అన్నారంతా. అనటమే కాదు, అలాగే పనిచేయడంతో అంతా వరకు నష్టంలో వున్న మిల్లు లాభాల బాట పట్టింది.

ఒకరోజు బావమరిది శంకరయ్య తన కొడుకుని వెంట బెట్టుకుని విశ్వనాథం ఇంటికి వచ్చాడు. అదే సమయంలో రైస్ మిల్లు డ్రైవరు రాజయ్య కూడా తన కొడుకుని తీసుకుని వచ్చాడు. 'నమస్కారం బావా..... వీడు నా కొడుకు భాస్కర్. పది వరకు చదివాడు. ఇక చదవబోనని మొండికేస్తున్నాడు. నువ్వే వీడికి నీ మిల్లులో ఏదన్నా పనిస్తే చేసుకుంటాడు' అన్నాడు శంకరయ్య. 'అదేమిటి శంకరయ్య.. నీ కొడుకు ఇంకా చిన్నవాడు, వాడు చదవనంటే మాత్రం వదిలేస్తావా, వాడి చదువుకి కావాల్సిన డబ్బు నేను సర్దుతాను. వాడిని ఇంకా చదివించు. అయినా ఇప్పుడు మిల్లులో కూడా ఉద్యోగాలు ఖాళీ లేవు కూడా' అన్నాడు. చేసేది లేక కొడుకుని తీసుకుని వెను తిరిగాడు శంకరయ్య. ఆ మాటలు విన్న రాజయ్య కూడా తన కొడుకుని తీసుకుని వెళ్ళబోయాడు. 'ఏం రాజయ్య.. ఏదో అడుగుదామని వచ్చావు. ఆడగకుండానే వెళ్ళి పోతున్నావు' అన్నాడు. 'ఏమి లేదయ్యా ..నా కొడుకు పది చదివాడు. ఇక చదినవించే ఓపిక నాకు లేదు. అయినా నేను పెద్ద వాడినవుతున్నా. నా తరవాత మిల్లు నడపడానికి నా కొడుకుకి ఆ పని నేర్పాలని అనుకున్నా. కానీ మీరు, మీ బావ మరిది గారి కొడుకుకే ఉద్యోగం లేదు అన్నారు. అందుకే ఏమి అడగ లేక వెళ్ళి పోతున్నా' అన్నాడు రాజయ్య. నీ కొడుకు పేరు అడిగాడు విశ్వనాథం. 'రాంబాబండి' చెప్పాడు రాజయ్య కొడుకు. 'నీకు మిల్లు పని నేర్చుకోవడం ఇష్టమేనా.లేక ఇంకా చదువుకుంటావా' అడిగారు విశ్వనాథం. 'మిల్లు పని నేర్చు కుంటాను సార్. నా తమ్ముడిని బాగా చదివిస్తా' అన్నాడు రాంబాబు. 'అలా అయితే రేపటి నుండే పనిలోకి రా' అన్నారు విశ్వనాథం. సంతోషంగా కొడుకుని తీసుకుని వెళ్ళాడు రాజయ్య. 'అయిన వాళ్లకు పనిస్తే సరిగా చేయరు, అదే అవసరం ఉన్న బయట వాళ్లకు ఇస్తే శ్రద్ధగా చేస్తారు' అంటూ భార్య సత్యవతికి వివరించారు. భర్త 'ముందుచూపు'కి ఆశ్చర్యపోయింది సత్యవతి.

-కూచిమంచి నాగేంద్ర,
91821 27880

పిల్లల్లో ఆరోగ్యానికి చిరుధాన్యాలు



చిరు ధాన్యాలు పిల్లల ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయి. ఎన్నో వ్యాధులకు ఇవి ఔషధంగా పనిచేస్తాయి. చిరు ధాన్యాల్లో ప్రొటీన్, ఫైబర్, కాల్షియం, ఐరన్, విటమిన్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవే కాకుండా యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో ఆమ్లాలు, పీచు పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి ఆహారంగా తీసుకుంటే శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ లభిస్తాయి. మన దేశంలో ప్రధానంగా జొన్నలు, సజ్జలు, రాగులు, బజ్రా, బుక్వీట్ తదితర ధాన్యాలు మిల్లెట్స్ కిందకు వస్తాయి. ముఖ్యంగా ఎదిగే వయస్సున్న పిల్లలకు చిరు ధాన్యాలను అందించటం వల్ల పోషకాహార లోపం తొలగించొచ్చు. శారీరక ఎదుగుదల వేగంగా ఉండే అవకాశాలు ఉంటాయి. ఇటీవల కాలంలో చాలామంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అలాంటి పిల్లలకు బియ్యంతో వండిన అన్నాన్ని తగ్గించి కొంతమేర చిరు ధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను అందించటం వల్ల పోషకాహార లోపాన్ని తగ్గించొచ్చు.

ఉపయోగాలు ఏమిటంటే...

తృణ ధాన్యాలను ఆహారంగా తీసుకుంటే మధుమేహ వ్యాధి నియంత్రణలో ఉంటుంది. క్రమంగా ఆరోగ్యం మెరుగుపడుతుంది. వీటిల్లో కాల్షియం అధికంగా ఉంటుంది. దీనివల్ల దంతాలు, ఎముకలు గట్టిపడతాయి. వీటిలో ఉండే పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల వాటిని తింటే కిడ్నీలో, పిత్తాశయంలో రాళ్ళ రావటం వంటి సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొవ్వులు తగ్గుతాయి. అసిడిటీ ఉన్న వారు వీటిని తినటం వల్ల చాలా మేలు జరుగుతుంది.

అవగాహన అవసరం

కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు, సజ్జలు, రాగులు, వరిగలు, జొన్నలు వంటి ధాన్యాలు అన్ని ప్రాంతాల్లో నేడు అందుబాటులో ఉంటున్నాయి. చాలామందికి సరైన అవగాహన లేకపోవటం వల్ల తినేందుకు పెద్దగా ఆసక్తి చూపటం లేదు. వీటిలో ఎలర్జీ కలిగించే గుణం ఉండదు. అందువల్ల చిన్న పిల్లలు కూడా తినొచ్చు. ఊబకాయం, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులున్న వారు వీటిని రోజూ తింటే మంచిది. తక్కువ తినగానే పొట్ట నిండుగా అనిపించటం వల్ల ఊబకాయం కూడా తగ్గుతుంది. క్యాన్సర్ బారిన పడకుండా మనల్ని కాపాడతాయి.

పిల్లలకు పోషకాహారం ఇస్తున్నామా?

బిడ్డ పుట్టిన తరువాత మొదటి ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు ఇది దోహదం చేస్తుంది. తల్లిపాలు సులభంగా జీర్ణమౌతాయి కూడా. ఎన్నో పోషక విలువలను కలిగి ఉంటాయి. ఆరు నెలల తరువాత తల్లిపాలకు సెమి సాలిడ్ ఫుడ్స్‌ను జతచేసి తాగిస్తే ఎదుగుదల ఉంటుంది. చిరుధాన్యాలను అందుకు ఉపయోగించవొచ్చు. అలాగే, అరటి పండును పిల్లలకు విధిగా తినిపించాలి. ఉడికించిన కేరళ అరటిపండ్లను పిల్లలకు తినిపించటం ద్వారా దానిలో ఉండే పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బి6, కార్బోహైడ్రేడ్లు పుష్కలంగా లభిస్తాయి. ఇది శిశువు బరువు పెరగటంలో కీలకంగా పనిచేస్తుంది. మంచి ఫలితం ఉంటుంది.

సులభంగా జీర్ణం

పిల్లల నుంచి పెద్దల వరకూ ఏ వయస్సు వారికైనా పోషకాహారం ఎంతో ఉత్తమమైనది. పోషకాహారం శరీరానికి అందించకపోతే ఎదుగుదలలో లోపం ఏర్పడుతుంది. తద్వారా పిల్లలు చురుగ్గా ఉండలేరు. అందుకే పిల్లలకు సులభంగా జీర్ణమయ్యే పోషకాహారాన్ని అందించాలి. చిరుధాన్యాలతో చేసిన ఆహారం పిల్లలకు పెడితే అది సులభంగా జీర్ణమవుతుంది. చిరు ధాన్యాలను పిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకూ ఏ వయస్సు వారైనా తినొచ్చు. చిన్న పిల్లలకు వీటిని ఇచ్చేటప్పుడు పీచు ఎక్కువగా లేకుండా చూసుకోవాలి. పీచు ఎక్కువగా ఉంటే మాంసకృత్తులు, పిండి పదార్థాలు అంతగా అందవు. చిరు ధాన్యాలతో ఆ లోటును భర్తీ చేయవచ్చు. చిరుధాన్యాలను ఆరేడు గంటలసేపు నానబెట్టి రాత్రంతా బట్టలో మూటగడితే తెల్లారేసరికల్లా మొలకలు వస్తాయి. వీటిని నీడలో ఆరబెట్టి దోరగా వేయించి పొడి చేసుకోవాలి. ఈ పొడిని పాలలో కలిపి పిల్లలకు ఇస్తే తేలికగా జీర్ణం అవుతుంది. ఇందులో పప్పుల పొడి కలిపితే ఇంకా మంచిది. నాలుగు వంతుల మాల్ట్‌కు ఒక వంతు వేయించిన పెసరపప్పు లేదా శరగపప్పు పొడిని కలపాలి. దీనికి గరిటెడు వేయించి పొడిచేసిన పల్లీలు గానీ లేదా నువ్వులు కానీ జోడించాలి. ఇందులోనే తగినంత బెల్లం లేదా చక్కెర కలిపితే అనుబంధ ఆహారంగా ఉపయోగపడుతుంది. దీన్ని ఎప్పుడంటే అప్పుడు వేడి నీళ్లలోగానీ, పాలల్లో గానీ కలిపి పిల్లలకు ఇవ్వొచ్చు. తియ్యగానే ఉంటుంది కనుక పిల్లలు ఇష్టంగానే తాగుతారు.

క్యాల్షియం, ఐరన్, మాంసకృత్తులు వంటివన్నీ లభించటం వల్ల జబ్బుల నుంచి కోలుకుంటున్న వారికి, ఘనాహారం తీసుకోలేని వారికీ ఈ మిశ్రమం మేలు చేస్తుంది. బడికి వెళ్లే పిల్లలకు చిరుధాన్యాలతో దోశలు, చపాతీలు, అటుకుల ఉప్మా వంటివి చేసి లంచ్‌బాక్స్‌లో పెట్టి ఇవ్వొచ్చు. బిర్యానీలు, చిత్రాన్నాలు చేసి పెట్టొచ్చు. పెద్దవారిలోనే కాదు. ఇప్పుడు చిన్న పిల్లల్లోనూ ఊబకాయం ఎక్కువగా కనిపిస్తోంది. అందువల్ల పిల్లలకు చిన్నప్పటి నుంచే చిరుధాన్యాలను అలవాటు చేస్తే పెద్దయ్యాకా తినటం అలవడుతుంది.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

నేను గీసిన బొమ్మ

మలిశెట్టి సాయి ప్రణవి
4వ తరగతి,
కుమార్ సిబిఎస్ఇ స్కూల్,
నూజివీడు,
ఏలూరు జిల్లా.





చివరి టి20లో ఘన విజయం

- **బౌలింగ్‌లో రాణించిన పూజ వస్త్రాకర్, రాధా యాదవ్**
- **10వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా మహిళలపై గెలుపు**
- **సిరీస్ 1-1తో సమం**




చెన్నై: టి20 సిరీస్ చేజార్చుకోకుండా ఉండాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన సమిష్టిగా రాణించింది. తొలుత పూజ వస్త్రాకర్(4/13), రాధా యాదవ్(3/6) రాణించడంతో దక్షిణాఫ్రికా జట్టు 84పరుగులకే ఆలౌట్ చేసింది. ఆ తర్వాత టీమిండియా ఓపెనర్లు స్మృతి మంధాన(54), షెఫాలీ వర్మ(27) వికెట్ కోల్పో కుండా 10.5 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు. చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన మూడో, చివరి టి20లో భారత బౌలర్లు సమిష్టిగా చెలరేగారు. తొలి టి20లో భారీ స్కోర్లతో విరుచుకుపడుతున్న సఫారీ బ్యాటర్లను తొలినుంచే కట్టడి చేశారు. పవర్ ప్లేలోనే శ్రేయాంక, పూజ వస్త్రాకర్‌లు బ్రేక్ ఇవ్వగా.. సీనియర్ స్పిన్నర్ డేంజరస్ తంజిమ్ బ్రిట్స్(20)ను వెనక్కి పంపి మరింత జోష్ నింపింది. స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు కోల్పోయిన పర్యాటక జట్టు కష్టాలు పెరిగాయి. తొలి టి20 స్టార్ ఎలెనె బ్రిట్స్(20), కాప్(10), బోట్స్(17) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. ఆ తర్వాత ఫామ్‌లో ఉన్న కెప్టెన్ లారా వొల్వార్ట్(9)ను ఔట్ చేసిన శ్రేయాంక పాటిల్ ఇండియాకు బ్రేకిచ్చింది. ఆ తర్వాత డేంజరస్ మరిజానే కాప్(10)ను పూజా వస్త్రాకర్ బౌన్సర్‌తో బోల్తా కొట్టించింది. దాంతో, 30 పరుగులకే పర్యాటక జట్టు రెండు కీలక వికెట్లు కోల్పోయింది. అనంతరం తంజిమ్ బ్రిట్స్(20), ఎలెనె బొస్చ్(0)తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. కానీ, దీప్తి శర్మ తన తొలి ఓవర్లోనే తంజిమ్ వికెట్ తీసి సఫారీలను మరింత ఒత్తిడిలోకి నెట్టేసింది. దీంతో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 17.1ఓవర్లలో 84పరుగులకే పరిమితమైంది. స్వల్ప లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన టీమిండియా 10.5ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించింది. ఓపెనర్ స్మృతి మంధాన అర్ధసెంచరీతో మెరిసింది. దీంతో మూడు టి20ల సిరీస్ 1-1తో సమం అయ్యింది. దీంతో భారత పర్యటనకు వచ్చిన దక్షిణాఫ్రికా మహిళలజట్టు రిక్త హస్తాలతోనే వెనుదిరగాల్సి వచ్చింది. వన్డే సిరీస్‌ను 3-0తో, ఏకైక టెస్ట్‌ను 10వికెట్ల తేడాతో నెగ్గిన టీమిండియా మహిళలు.. టి20 సిరీస్‌ను సమం చేసింది. తొలి టి20లో దక్షిణాఫ్రికా మహిళలు 12పరుగులతో విజయం సాధించగా.. రెండో టి20 వర్షం కారణంగా రద్దు అయ్యింది. నేడు జరిగిన నిర్ణయాత్మక మూడో, చివరి టి20లో భారత మహిళలజట్టు ఏకంగా 10 పరుగుల తేడాతో నెగ్గి సిరీస్‌ను సమం చేసింది.

స్కోర్‌బోర్డు...

దక్షిణాఫ్రికా మహిళల ఇన్నింగ్స్: వోల్వోడార్ట్ (సి)అరుంధతి రెడ్డి (బి)శ్రేయాంక 9, బ్రిట్స్ (సి)హర్మన్‌ప్రీత్ (బి)దీప్తి 20, కాప్ (సి)షెఫాలీ వర్మ (బి)పూజ వస్త్రాకర్ 10, బోట్స్ (ఎల్‌బి)పూజ వస్త్రాకర్ 17, ఛోలే ట్రియాన్ (సి)రాధా (బి)అరుంధతి రెడ్డి 9, క్లార్క్ (బి)పూజ వస్త్రాకర్ 0, డెర్క్‌సన్ (ఎల్‌బి) రాధ యాదవ్ 2, సినోలో జెఫ్టా (సి)అరుంధతి రెడ్డి (బి)రాధా యాదవ్ 8, మార్క్స్ (సి)ఉమా ఛెత్రీ (బి)పూజ వస్త్రాకర్ 7, మాబా (సి)సంజన (బి)రాధా యాదవ్ 0, ఖాకా (నాటౌట్) 0, అదనం 2. (17.1 ఓవర్లలో ఆలౌట్) 84పరుగులు. **వికెట్ల పతనం:** 1/19, 2/2/30, 3/45, 4/61, 5/61, 6/65, 7/75, 8/84, 9/84, 10/84 **బౌలింగ్ :** పూజ 3.1-0-13-4, సంజన 1-0-11-0, అరుంధతి రెడ్డి 3-0-14-1, శ్రేయాంక పాటిల్ 3-0-19-1, రాధా యాదవ్ 3-1-6-3, దీప్తి శర్మ 4-0-21-1.

భారత మహిళల ఇన్నింగ్స్: స్మృతి మంధాన (నాటౌట్) 54, షెఫాలీ వర్మ (నాటౌట్) 27, అదనం 7. (10.5ఓవర్లలో) 88పరుగులు. బౌలింగ్: ఖాకా 2-0-20-0, కాప్ 2-0-3-0, ట్రెయాన్ 2-0-8-0, మార్క్స్ 1-0-11-0, మాబా 2-0-20-0, డి-క్లార్క్ 1.5-0-22-0

సిరాజ్‌కు తెలంగాణ ప్రభుత్వం నజరానా



హైదరాబాద్: టీమిండియా క్రికెటర్, హైదరాబాద్‌కు మహ్మద్ సిరాజ్‌కు తెలంగాణ ప్రభుత్వం నజరానా ప్రకటించింది. ఇంటి స్థలంతోపాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అంతర్జాతీయ క్రికెట్ భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సిఎం అభినందించారు. టి20 ప్రపంచకప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ మంగళవారం ఉదయం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిరాజ్‌ను సిఎం ఘనంగా సన్మానించారు. సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడిగా పేరు సంపాధించాడని ప్రశంసించారు. సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉద్యోగం, ఇంటి స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. బిసిసిఐ నుంచి సిరాజ్ సహా 15మంది ఆటగాళ్లలో ఒక్కొక్కరికి రూ.5 కోట్లు పారితోషకం అందనుంది.

పారిస్ ఒలింపిక్స్ భారత బృందానికి
చీఫ్-డి-మిషన్‌గా నారంగ్
ఫ్లాగ్ బేరర్లుగా సింధు, శరత్ కమల్?

PARIS 2024

న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌కు భారత బృందానికి చీఫ్-డి-మిషన్ గా గగన్ నారంగ్ ఎంపిక దాదాపు ఖాయమైంది. అలాగే ప్రారంభోత్సవ వేడుకల్లో భారత ఫ్లాగ్ బేరర్లుగా పివి సింధు, శరత్ కమల్ వ్యవహరించ నున్నారు. భారత ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఏ) అధ్యక్షు రాలు మేరీ కోమ్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. 41ఏళ్ల గగన్ నారంగ్ లండన్ ఒలింపిక్స్ షూటింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. ఇక భారత బృందానికి ప్రారంభోత్సవ వేడుకల్లో ఫ్లాగ్ బేరర్లుగా టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత పివి సింధుతోపాటు టేబుల్ టెన్నిస్ సీనియర్ ఆటగాడు శరత్ కమల్ వ్యవహరించ నున్నారు. వ్యక్తిగత విభాగంలో ఒలింపిక్స్‌లో రెండు పతకా లు సాధించిన ఏకైక మహిళా ప్లేయర్ సింధు మాత్రమే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68